


మార్గదర్శకులు
రూ॥ 120/-
పేజీలు: 130
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★


**లోపలి పేజీల్లో**

ఆపరేషన్ స్పైడర్ వెబ్ విఫలం : పర్యవసానం

అమెరికా – చైనా వాణిజ్య ఒప్పందం దిశగా..

ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా.. లక్షన్నర మంది డచ్ ప్రజల నిరసన ప్రదర్శన


సంపుటి 08, సంచిక: 197 | మంగళవారం | 17 -06-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00





2027 మార్చి 1 నాటికి

## జనగణన పూర్తి

- అదే సమయానికి కులగణన కూడా
- మంచు ప్రభావిత ప్రాంతాల్లో 2026సెప్టెంబర్ ఆఖరి నాటికే
- నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం
- స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జనగణన ఇది
- జనాభా సంబంధిత డేటా సేకరణకు రూ.13వేల కోట్లు ఖర్చు

**న్యూఢిల్లీ :** ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏళ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను సోమవారం హోంశాఖ విడుదల చేసింది. ఈ జనగణన ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జనగణన. మొత్తం రెండు దశల్లో జరగనున్న జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తి అవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. జనగణనతో పాటు కుల గణననూ కూడా అదే సమయానికి పూర్తి చేయనుంది. ఇందుకోసం 2027 మార్చి 1ని రెఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. అంటే ముందు రోజైన ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 12 గంటల కల్లా జన గణన పూర్తి కానుంది. మంచు ప్రభావిత ప్రాంతాలైన లడాఖ్, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 సెప్టెంబరు ఆఖరు నాటికే జన గణన పూర్తి కానుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబరు 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించింది. ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. దేశవ్యాప్తంగా జనాభా సంబంధిత డేటాను అందించడానికి ప్రభుత్వానికి రూ. 13,000 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే తరువాయి 2లో



18 నెలల్లో...

# రూ.1.01 లక్షల కోట్లు

## రాష్ట్రంలో రైతుల కోసం ఖర్చు చేశాం

- దీనిపై ఎక్కడైనా చర్చ పెడదాం
- రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించాం
- చావుల పునాదులపై అధికారంలోకి రావాలని ప్రతిపక్షం యత్నిస్తోంది
- గత బిఆర్ఎస్ పదేళ్లలో చేసిన విధ్వంసం వందేళ్లు అయినా కోలుకోలేని స్థితి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం
- 1034 రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్/రంగారెడ్డి

'రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 18 నెలల్లోనే రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు పెట్టింది. ఏగ్రామంలోనైనా సవాల్ విసురుదాం. గ్రామ సభలు పెడదాం. గ్రామాల్లో చర్చ పెడదాం. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించాం. చావుల పునాదులపై అధికారంలోకి రావాలని దురాలోచనతో ప్రతిపక్షం ప్రయత్నిస్తుంది. కొంత కాలమైనా సమయం ఇవ్వరా ? సరిదిద్దుకోనివ్వరా?' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరని,ఎంఎల్ఎగా గెలవాలన్నా, పార్లమెంట్‌కు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతులు అండగా ఉంటేనే సాధ్యమౌతుందన్నా రు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం 1034 రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలోఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, సి.దామోదర రాజనరసింహా, వాకిటి శ్రీహరి, జి.వివేక్, రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి పాల్గొన్నారు. అనంతరం రైతు నేస్తం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 ఎకరాల వరకు 'రైతు భరోసా' నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పరిపాలనలో తెలంగాణ ప్రజల నెత్తిమీద అప్పు, చేతిలో చిప్ప పెట్టారని, వారు పదేళ్లలో చేసిన విధ్వంసం వందేళ్లయినా కోలుకోలేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రాన్ని బొందల గడ్డగా మార్చిన వారు సిగ్గులేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దిగజారిన ఆర్థిక వ్యవస్థగా మార్చి అప్పగించారని, అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించారని, చివరకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణ మాఫీ చేయలేని పరిస్థితికి తీసుకొచ్చారని తరువాయి 2లో

*"గతంలో పదవులు అనుభవించిన వాళ్లు, పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయనివారు ఇప్పుడు వీధివీధినా నాటకాలకు బయలుదేరారు. ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. ఆనాటి ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరే అని చెప్పింది. వరి వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత తమదని నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చెబుతుంది.*
*– సిఎం రేవంత్‌రెడ్డి*



## రైతు భరోసా షురూ...

*సోమవారం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలంలో జరిగిన రైతు నేస్తం వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మీట నెక్కి వానాకాలం 2025 రైతు భరోసా నిధులను విడుదల చేశారు. మొదటి విడుతగా 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు గాను రూ.2349.83 కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ జమ అయ్యాయి. ఇందులో ఒక ఎకరం వరకు ఉన్న రైతులు 24,22,678 మంది ఉండగా వారికి సంబంధించిన 13,54,387,27 ఎకరాలకు రూ.8,12,63,26,111లను, రైతుల ఖాతాల్లో వేశారు .అదేవిధంగా రెండు ఎకరాలు ఉన్న రైతులు 17,02,611 మంది ఉండగా వారికి సంబంధించిన 25,62,002,04 ఎకరాలకు రూ.15,37,20,12,657లు రైతుల ఖాతాల్లో జమా అయ్యాయి.*

## రైతు నేస్తం ఉపయోగకరం

'రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగ పడుతోంది. ఇందులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనుబంధ శాస్త్రవేత్తలు ఎంతో వ్యవసాయ విజ్ఞానం అందిస్తున్నారు. ముందు నియోజకవర్గం ఆ తర్వాత మండలానికి ఒక్కటి ఇప్పుడు మండలానికి మూడు రైతు నేస్తం ఏర్పాటు చేయడం మరింత ఉపయోగడుతుంది'' అని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి రైతు రామకృష్ణ చెప్పారు. రైతు రామకృష్ణ మాట్లాడిన అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ''రామకృష్ణ మీ ఖమ్మం జిల్లా వాళ్లు హుషారయ్యా .. వ్యవసాయ శాఖ మీరే తీసుకుపోయారు. ఆర్థిక శాఖ మీదే. రెవెన్యూ శాఖ మీదే... మొత్తం మీ ఖమ్మం జిల్లాకే ఇచ్చాం. పంటలు కూడా బాగా పండించండి. రైతులందరినీ మంచిగా చూసుకోండి'' అన్నారు. కాగా 'మూడు ఎకరాల పొలం ఉంది. ఇందులో భూమిల్లో కూరగాయాలను పండిస్తున్నాం. ఇందులో ఒక ఎక రంలో మూడు, నాలుగు రకాల కూరగాయాలు పండిస్తున్నాం. అయితే ఇబ్రహీంపట్నం పూర్తిగా కరువు ప్రాంతం. ఇక్కడ మైలారం చెరువు నిండితేనే నీరు. అందుకే డ్రిప్‌ను అందజేయాలని కోరుతున్నాం. గ్రామం నుంచి 6 డిసిఎంల కూరగాయాలు హైదరాబా ద్‌కు వస్తున్నాయి. రైతులకు కూలీల సమస్య ఉంది. దీనిని పరిష్కరించడానికి యంత్రాలు అందజేయాలి' యాచారం మండలం చౌదరిపల్లి రైతు వెంకటరామయ్య దంపతులు కోరారు.



# 8 గంటలు కెటిఆర్‌పై ప్రశ్నల వర్షం

- ఫార్ములా ఇ-కార్ రేస్ కేసులో విచారించిన ఎసిబి
- అవసరమైతే మరోసారి పిలుస్తామని వెల్లడి
- 'పార్ములా ' కేసు ఒక డైలీ సీరియల్ : కెటిఆర్



ప్రజాపక్షం/హైదరాబాద్

ఫార్ముల ఇ–కార్ రేస్ కేసులో ఎ1గా ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావును ఎసిబి అధికారులు సోమవారం విచారించా రు. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయంలో దర్యాప్తు అధికారి ఎసిబి డిఎస్‌పి మాజిద్ ఖాన్‌తో పాటు జాయింట్ డైరెక్టర్ రితురాజ్, అదనపు ఎస్‌పి శర్మల బృందం ఉదయం 10.10 గంటలకు ప్రారంభమైన విచారణ ఎనిమిది గంట ల పాటు కెటిఆర్‌ను విచారించింది. అవసరమైతే మరోసారి పిలుస్తామని కెటిఆర్‌కు దర్యాప్తు అధికారులు తెలిపారు. ఈ కేసులో లండన్‌కు చెందిన ఫా ర్ముెలా ఇ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఇఒ) ప్రతినిధులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ సారి కెటిఆర్‌ను ఎసిబి అధికారులు తరువాయి 2లో

వైద్య కళాశాలలో క్షేత్రస్థాయి పరిశీలనకు

## అధికారులతో కమిటీ

- ప్రతి కళాశాలను సందర్శించి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించాలి
- రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలి
- అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే రూపొందించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం




ప్రజాపక్షం/హైదరాబాద్

వైద్య కళాశాలలో క్షేత్రస్థాయి పరిశీలన నిమ్మిత్తం అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి,ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి ప్రభుత్వానికి సమగ నివేదికను సమర్పించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే రూపొందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపైన సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లని ఐసిసిసిలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి ప్రస్తావించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య కళాశాల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన అధికారులతో కూడిన కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి, అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి?, ఎంత మేరకు నిధులు కావాలి?, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు?, ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా తరువాయి 2లో



అటవీశాఖ అధికారులపై

## గిరిజనుల దాడి

- కళ్లల్లో కారంపొడి చల్లుతూ కర్రలతో వీరంగం
- జెసిబి వాహనాల అద్దాలు ధ్వంసం
- ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్‌లో వేసిన గుడిసెలను ఖాళీ చేయించే క్రమంలో ఘర్షణ

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి

ఏటూరునాగారం నార్త్ రేంజ్ అటవీ శాఖ అధికారులపై ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలోని రిజర్వ్ ఫారెస్ట్‌లో గుడిసెలు వేసిన గిరిజనులు సోమవారం దాడులకు దిగారు. గత సంవత్సర కాలంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం నార్త్ రేంజ్ అటవీ వాఖ పరిధిలోని రొయ్యూర్ బీట్, రొయ్యూర్ సెక్షన్‌లోని రిజర్వ్ ఫారెస్టులోని అటవీ ప్రాంతంలో కొంత మంది గిరిజనులు అక్రమంగా గుడిసెలు వేసుకొని ఉంటున్నారు. అయితే ఇటీవల తరువాయి 2లో



ఫార్ములా వన్ ఇ –కార్ రేసు కేసులో **అరవింద్ కుమార్ మిస్సింగ్ : చామల** 03



**వారంలో స్థానిక నోటిఫికేషన్ వస్తుందని నేను అనలే : సీతక్క** 03



**కీలకమైన అంశాలను మంత్రివర్గంలో చర్చించకుండా మాట్లాడటం సరైనది కాదు** 03

పోలవరం టిఒఆర్ మార్పులు


## తిరస్కరించండి

కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ పర్యావరణ, చట్టాలను పూర్తిగా ఉల్లంఘిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించి టిఒఆర్ మార్పుల ప్రతిపాదనలను తిరస్కరించాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం కేంద్ర మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లేఖ రాశారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ అనుమతులతో పాటు ట్రిబ్యునల్ తరువాయి 12లో

## ఇది యుద్ధ శకం కాదు



- సైప్రస్– భారత్ ఏకాభిప్రాయం
- అధ్యక్షుడితో చర్చల అనంతరం మోదీ వెల్లడి
- భారత ప్రధానికి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం


**నికోసియా :** ఇది యుద్ధ శకం కాదని భారత్–సైప్రస్ దేశాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. అదేవిధంగా ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానకి సైప్రస్ దేశం మద్దతు ప్రకటించింది. పూర్తి సంఘీభావాన్ని ప్రకటించింది. మూడుదేశాల పర్యటన సందర్భంగా సోమవారం నాడు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడ్స్‌తో సంభాషణలు జరిపారు. రెండు దేశాలమధ్య రక్షణ, భద్రత, వాణిజ్యం, టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, పునర్వినియోగ ఇంధనం, వాతావరణ న్యాయం వంటి అనేక అంశాలలో సహకారంపై కూడా విస్తారంగా చర్చించారు. మధ్య ప్రాచ్యం, యూరప్‌లలో యుద్ధ పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పరిణామాలు, రెండుదేశాల ద్వైపాక్షిక అనుబంధంపై చర్చలు జరిగాయి. ఇది యుద్ధశకం కాదని, శాంతి సాధనకు చర్చలద్వారా పరిష్కారాలు సాధించాలని తరువాయి 12లో

డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై


## విరుచుకుపడిన ఇరాన్

**8 మంది మృతి మరో 300 మంది గాయలు**

- ఐదు ప్రాంతాలలో 370 క్షిపణులతో దాడులు
- పేలుళ్ళతో దద్దరిల్లిన ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్



**టెహ్రాన్ :** ఇజ్రాయెల్–ఇరాన్ దేశాలు నాలుగోరోజు సోమవారం కూడా పరస్పర దాడులు కొనసాగించాయి. యుద్ధం కొనసాగింది. జనావాసాల పై దాడులు జరిగాయి. తెల్లవారుజామున ఇరాన్ ఐదు ప్రాంతాలలో 370 క్షిపణులతో దాడులు చే సింది. వందలాది డ్రోన్లను ప్రయోగించింది. ఇరా న్ క్షిపణులు, డ్రోన్లు ప్రవాహంలా ఇజ్రాయెల్ అం తటా వెళ్ళిపడ్డాయి. దీంతో ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్ పేలుళ్ళతో దద్దరిల్లింది. శక్తిమంతమైన పేలుళ్ళు దేశంలో పలుచోట సంభవించాయి. చేసి న క్షిపణి దాడుల్లో ఎనిమిదిమంది మరణించారు. మరో 300 మంది గాయపడ్డారు. సెంట్రల్ ఇజ్రాయెల్, హైఫా ప్రాంతాలలో ఇరాన్ దాడులు చేసిం ది. ఎఫ్–35 ఫైటర్‌జెట్‌లను కూల్చివేసింది. పెతాహ్ తిక్వా, హైఫా, బ్నై బ్రాక్ తదితర ప్రాంతాల్లో ఇరాన్ క్షిపణులు దాడులు చేశాయి. ఇజ్రాయెల్ ఆరోగ్యశాఖ సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా జరిగిన ఇరాన్ దాడుల్లో 287 మంది ఆసుపత్రిపాలయ్యారు. రాజధాని టెల్ అవీవ్‌పై ఇరాన్ రెండు క్షిపణులను ప్రయోగించింది. టెల్‌అవీవ్‌లో చాలా జనసమ్మర్థంగా ఉండే ప్రాంతాలపైన, మెట్రో ప్రాంతాలపైన ఇరాన్ దాడులు చేసింది. ఇరాన్ కూడా ఒక ప్రకటన చేస్తూ, ఇజ్రాయెల్‌పై 100 క్షిపణులు ప్రయోగించామని, ఆ దేశాన్ని తుడిచిపెడతామని, అణువ్యవస్థలపై ప్రతీకార దాడులు చేస్తామని తెలిపింది.గడచిన శుక్రవారం నుండీ ఇప్పటివరకూ నాలుగు రోజులుగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో 224 మంది మరణించారని, 800 మంది గాయపడ్డారని ఇరాన్ ప్రకటించింది. మరోవైపు ఇజ్రాయెల్ ఒక ప్రకటన తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## బ్రిటన్ గూఢచారి సంస్థ ఎస్ఐఎస్ ప్రధానాధిపతి పదవిలో తొలి మహిళ



**లండన్ :** బ్రిటన్ గూఢచారిసంస్థ ప్రధానాధిపతిగా మొదటిసారి ఒక మహిళ నియమితులయ్యారు. 116 ఏళ్ళ చరిత్రలో ఒక మహిళను విదేశీ సమాచారాన్ని సేకరించేందుకు గూఢచారిసంస్థ అధిపతిగా నియమించడం ఇదే ప్రథమం. ఇప్పటివరకూ గూఢచారి అధిపతిగా ఉన్న సర్ రిచర్డ్ మూర్ నుండి బ్లైస్ మెట్రెవెలి ఎస్ఐఎస్ 18వ అధిపతిగా ఈ ఏడాది చివరిలోపు బాధ్యతలు స్వీకరిస్తారు. మెట్రెవెలి 1999లో సీక్రెట్ ఇంటిలిజెన్స్ సర్వీసెస్ (ఎస్ఐఎస్)లో చేరారు. ప్రస్తుతం ఆమె టెక్నాలజీ–ఇన్నొవేషన్ విభాగాలకు అధిపతిగా ఉన్నారు. ఎస్ఐఎస్ ప్రధానాధిపతిగా బాధ్యతలు స్వీకరించడం తనకెంతో గర్వకారణమని ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా జాతీయ భద్రతను పటిష్టం చేసేందుకు ఎస్ఐఎస్ విదేశీ సమాచారాన్ని రహస్యంగా సేకరిస్తుంది.

# అణ్వాయుధాల పోటీ అంచున ప్రపంచం

## 'సిప్రి' ఇయర్ బుక్ నివేదిక



**స్టాక్‌హోం :** ప్రపంచం ఈనాడు అణ్వాయుధాల పోటీ అంచున నిలబడి ఉందని ''సిప్రి'' (స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) నివేదిక వెల్లడించింది. ప్రపంచంలో అణ్వాయుధ సామర్థ్యంగల తొమ్మిదిదేశాలు చాలా శక్తిసామర్థ్యాలున్న అణుబాంబులను తయారు చేస్తున్నాయనీ, వేలకిలోమీటర్లు ప్రయాణం చేయగల ఖండాతర క్షిపణులకు అణుశీర్షాలు అమర్చే సామర్థ్యం సమకూర్చుకున్నాయని నివేదిక పేర్కొంది. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలకులు ప్రవర్తిస్తున్నారని సిపి ఆందోళన వ్యక్తం చేసింది. 'సిప్రి' ఇయర్ బుక్‌లో సోమవారంనాడు ఈ నివేదిక వెలువడింది. తొమ్మిది అణ్వాయుధ దేశాలమధ్య సరికొత్త ఆయుధపోటీ ప్రారంభమైందని నివేదిక వెల్లడించింది. అమెరికా,రష్యా దేశాల వద్ద 90 శాతం అణ్వాయుధాలు ఉండగా మిగిలిన ఏడు దేశాలవద్దా 10 శాతం అణుసామర్థ్యం, అణ్వాయుధాలున్నాయని తెలిపింది. అమెరికా, రష్యాల వద్ద 1700 వంతున అణుశీర్షాలు ఉండగా, వాటివద్ద 4,521 నిల్వలున్నాయని తెలిపింది. ప్రచ్ఛన్నయుద్ధం ముగిసిన తర్వాత అమెరికా ఆధునీకరించిన 200 అణుశీర్షాలను గత ఏడాదిలో సిద్ధం చేసుకుందని పేర్కొంది. రష్యా కూడా తన గగనతల, సముద్రతల అణుపాటవాన్ని ఆధునీకరించుకుందని సిప్రి పేర్కొంది. ఉక్రేన్‌తో జరిగిన యుద్ధంలో రష్యా సంప్రదాయ అయుధాలనే ఉపయోగించిందని, తన కొత్త సిద్ధాంతం ప్రకారం అణ్వాయుధాల వినియోగాన్ని తగ్గించుకుందని అర్థం చేసుకోవచ్చునని భాష్యం చెప్పుకోవచ్చునని పేర్కొంది.

అమెరికా, రష్యాదేశాలు కాలం చెల్లిన దాదాపు 1000 అణుశీర్షాలను క్రమంగా కనుమరుగు చేసినప్పటికీ ఎప్పటికప్పుడు ప్రపంచంలో కొత్త అణుశీర్షాల నిల్వలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అణు శీర్షాల నిల్వలను తగ్గించేందుకు, పరిమితం చేసేందుకు లేకుండా చేసేందుకు కొత్త ఒప్పందాలు జరగాల్సి ఉందని పేర్కొంది. ఈ కొత్త శకంలో అనేక కొత్త మార్పులు, అణుశీర్షాల వినియోగంలో మెరుగుదల చర్యలు కూడా వచ్చాయని పేర్కొంది. 1990వ దశకంలో ఉత్తర కొరియా, భారత్,పాకిస్థాన్ దేశాలు అణుసామర్థ్యాలను సమకూర్చుకున్నాయని తెలిపింది. చైనా దేశం తన ఉత్తరప్రాంతంలో ఉన్న ఎడారులలో, పర్వతశ్రేణులలో భూగర్భంలో 350 చోట్ల నిల్వలు చేసిందని సిప్రి నివేదిక పేర్కొంది. గడచిన ఏడాదికాలంలో కొత్తగా 100 వార్ హెడ్స్‌ను సిద్ధంచేసి నిల్వచేసిందని, దీంతో వీటిసంఖ్య 600కు చేరిందని పేర్కొంది. ఈ విస్తరణ కొనసాగుతున్నప్పటికీ, తాము ముందుగా అణ్వాయుధాలు ప్రయోగించకూడదన్న స్థిరమైన విధానాన్ని ఆ దేశం రూపొందించుకుందని కూడా సిప్రి నివేదిక పేర్కొంది. శాంతియుత పరిస్థితులు నెలకున్న ఈ కాలంలో చైనా–భారత్ రెండు దేశాలు అణ్వాయుధ శీర్షాలను మోహరించి నిల్వచేస్తున్నాయని తెలిపింది. భారతదేశం తన సంప్రదాయబద్ధమైన పాకిస్థాన్,చైనా శత్రుదేశాలకు వ్యతిరేకంగా ఖండాంతర, దీర్ఘశ్రేణి అణు క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేస్తూ ఉండవచ్చునని పేర్కొంది. ఉత్తర కొరియావద్ద ఇప్పటికే యాభై బాంబులు ఉన్నాయని, మరో 40 బాంబులు తయారు చేయడానికి సరిపడినంత సామాగ్రి, ముడి పదార్థాలు ఆ దేశం వద్ద పోగుపడి ఉన్నాయని తెలిపింది. బ్రిటన్ దేశం కూడా తన వార్‌హెడ్స్ నిల్వలను 225 నుండి 265కు పెంచుకుందని నివేదిక పేర్కొంది. బ్రిటన్, ఫ్రాన్స్ రెండు దేశాలవద్దా కొత్త తరం అణు జలాంతర్గాములున్నాయని తెలిపింది. ఈ అన్ని దేశాల వద్ద 10 శాతం మేరకు అణ్వాయుధాలున్నాయని సిప్రి నివేదిక స్పష్టం చేసింది.

# 24 లోపు మా ముందుకు రండి

## హసీనాకు బంగ్లాదేశ్ ఐసిటి పబ్లిక్ నోటీస్



**ఢాకా :** పదవీచ్యుతురాలైన బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా, ఆమె మంత్రివర్గంలో హోంశాఖాధిపతి అసదుజ్జామన్ ఖాన్‌లకు రెండు పత్రికలలో బహిరంగ నోటీసులు జారీ కానున్నాయి. ఈ ఇద్దరు నాయకులు జూన్ 24వ తేదీ లోపు బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ (ఐసిటి) ఎదుట హాజరుకావాలని కోరుతూ రెండు పత్రికలలో నోటీసులు ప్రచురించాలని సంబంధిత దర్యాప్తు అధికారులకు ఐసిటి సోమవారంనాడు ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది జులైనెలలో మానవత్వాన్ని ఉల్లంఘించి నేరాలకు పాల్పడినందుకుగాను వారిపై అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. అరెస్టు చేసేందుకు యత్నించామని, ఎక్కడ వెతికినా వారు కనిపించలేదని దర్యాప్తు అధికారులు ఐసిటికి తెలియజేశారు. దీంతో పత్రికల్లో బహిరంగ నోటీసు జారీ చేయాలని ఐసిటి ఆదేశించింది.

## ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా..

# లక్షన్నరమంది డచ్ ప్రజల నిరసన ప్రదర్శన



**ద హేగ్ :** ఇజ్రాయెల్ యుద్ధోన్మాద చర్యలకు వ్యతిరేకంగా డచ్ ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారు. దాదాపు 1,50,000 మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారని మీడియా అంచనావేసింది. నెదర్లాండ్స్ దేశ చరిత్రలో ఇటీవలి చరిత్రలో ఎన్నడూలేని రీతిలో భారీస్థాయిలో ఈ నిరసన ప్రదర్శన జరిగింది. ద హేగ్‌లో ఎర్రటి దుస్తులు ధరించి భారీ ప్రదర్శన జరిపారు. ఇజ్రాయెల్ విషయంలో, గాజా ప్రజలపట్ల డచ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. గడచిన మే నెలలో కూడా ఒక భారీ ప్రదర్శన జరిగింది. ఐదుకిలోమీటర్ల దూరం ప్రదర్శకులు ప్రదర్శన చేశారు. గాజాలో దాడులను ఆపడంలో నెదర్లాండ్స్ ప్రభుత్వం తగినవిధంగా క్రియాత్మక చర్యలు తీసుకోలేకపోయిందని వారు నిరసన తెలియజేశారు. మానవ హక్కుల సంఘాలు, సహాయ ఏజన్సీలు, అమ్నెస్టీ ఇంటర్నేషనల్, సేవ్ ద చిల్డ్రన్ అండ్ డాక్టర్స్ విథౌట్ బోర్డర్స్ వంటి అనేక సంస్థలు సంయుక్తంగా ఈ భారీ ప్రదర్శన నిర్వహించాయి.

**ప్రపంచ నాయకులకు ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి ...**

ఇదిలా ఉండగా గాజాలో సహాయ కేంద్రాలవద్ద కాల్పుల్లో మరో 20 మంది మరణించారు. ఆహారంకోసం వెంపర్లాడే ప్రజలపై నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి చంపడాన్ని యావత్ ప్రపంచం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రపంచదేశాల నాయకులకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమీషనర్ వోల్కర్ టర్క్ సోమవారంనాడు ఒక విజ్ఞప్తి చేస్తూ, ఇజ్రాయెల్‌పై తీవ్ర ఒత్తిడి తీసుకురావాలని, ఈ అమానుషాలను ఆపాలని కోరారు. దాదాపు ప్రతిరోజూ ఇజ్రాయెల్ చేస్తున్న దురాగతాలపై వోల్కర్ టర్క్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రకటనలు విడుదల చేస్తూనే ఉన్నారు. ఇజ్రాయెల్ అనుసరిస్తున్న యుద్ధరీతులు చాలా అమానుషంగా ఉన్నాయని ఆయన తప్పుపట్టారు. దీనివల్ల గాజాలో ప్రజలు ఊహించనిరీతిలో ఘోరమైన కష్టాలు అనుభవిస్తున్నారని చెప్పారు.

# ఎన్‌పిటి నుండి వైదొలగేందుకు బిల్లు సిద్ధం చేస్తున్న ఇరాన్ పార్లమెంటు



**టెహ్రాన్ :** ఎన్‌పిటి (అణ్వస్త్రవ్యాప్తి ఒప్పందం) నుండి వైదొలగేందుకు వీలుగా ఇరాన్ పార్లమెంటులో ఒక తీర్మానం చేసేందుకు ఖమేనీ ప్రభుత్వం ఒక బిల్లును సిద్ధం చేస్తున్నది. ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ సోమవారంనాడు ఈ మేరకు ఒక ప్రకటన చేసింది. అదేసమయంలో అణ్వాయుధాల అభివృద్ధిని వ్యతిరేకించే తమ దేశ వైఖరిని పునరుద్ఘాటించింది. ''ఇటీవల జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో తమ ప్రభుత్వం ఈ దిశగా తగిన నిర్ణయం తీసుకుంటుంది, ఒక బిల్లును పార్లమెంటు తయారు చేస్తోంది, దీనిపై తర్వాతి దశలో సమన్వయపూర్వక చర్యలు తీసుకుంటాం'' అని ఇరాన్ విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఎస్మాయిల్ బఘైలా సోమవారం మీడియాతో చెప్పారు. ఎన్‌పిటి నుండి ఇరాన్ వైదొలగే అవకాశం ఉందని అన్నారు. 1970వ దశకంలోనే ఇరాన్ ఎన్‌పిటిని ఆమోదించింది.ఈ ఒప్పందంపై సంతకంచేస్తే అంతర్జాతీయ అణుశక్తి నిఘా సంస్థ (ఐఎఇఎ) పరిధిలోకి దేశాలు వస్తాయి. దీనికి ప్రతిగా పౌరుల ప్రయోజనాలకోసం, శాంతియుత అవసరాలు తీర్చడానికి అణుశక్తిని పొందడానికి తద్వారా ఐఎఇఎ తనిఖీలను సమ్మతించడానికి ఒప్పందంలో నిబంధనలు ఉంటాయి. కానీ ఇరాన్‌దేశం ఎన్‌పిటిని ఉల్లంఘించి అణ్వాయుధాల తయారీకి వీలుగా యురేనియంను శుద్ధిచేస్తోందని ఆరోపించింది. తనిఖీలకు సహకరించలేదని పేర్కొంది. అణ్వాయుధాలను నిరోధించడానికి తన బాధ్యతలు నిర్వర్తించలేదని ఐఎఇఎ గవర్నింగ్ విభాగం ఈనెల 11,12 తేదీలలో ఒక తీర్మానం చేసింది. ఇజ్రాయెల్ కూడా తమదేశం ఇరాన్ అణ్వాయుధాలకు బలికాదల్చుకోలేదని పలుసార్లు ప్రకటించింది. అమెరికాతో మస్కట్‌లో ఆరోవిడత చర్యలకు సిద్ధపడినట్లు ఇరాన్ ప్రకటించిన మరునాడే ఇజ్రాయెల్ జూన్ 13వ తేదీన ఇరాన్‌పై మెరుపుదాడులు చేసింది. ఈ దాడులవెనుక సూత్రధారి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపేనని గట్టిగా విశ్వసిస్తున్న ఇరాన్ ప్రభుత్వం ఇక అణుఒప్పంద చర్యలు రద్దైనట్లు ప్రకటించింది. నాలుగు రోజులుగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్ధృత దాడులు జరుగుతున్న తరుణంలో ఎన్‌పిటిపై ఇరాన్ నుండి ఈ ప్రకటన వెలువడింది.

భూగోళంపై అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టేందుకు వీలుగా ఈ ఎన్‌పిటి ఒప్పందం అమలులోకి తెచ్చారు.

## జనగణన పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జనకులగణనను చేపట్టనున్నట్టు వివరించింది.

### 16 ఏళ్ల తర్వాత..

దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతో పాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, రిజిస్ట్రార్ జనరల్, భారత జనాభా గణన కమిషనర్ మృతుంజయ్ కుమార్ నారాయణ్, ఇతర సీనియర్ అధికారులతో జనాభా గణనకు సన్నాహాలను సమీక్షించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం, జనాభా గణన అనేది ఏడవ షెడ్యూల్‌లోని కేంద్ర జాబితాలో 69వ అంశంగా జాబితా చేయబడింది. జనాభా గణన అనేది సమాజంలోని ప్రతి వర్గం నుండి డేటా సేకరణకు, దశాబ్ద కార్యకలాపాలకు ప్రాథమిక మూలం. రానున్న జనాభా గణనలో, కుల గణన కూడా జరుగుతుంది, స్వాతంత్ర్యం తర్వాత చేపట్టే తొలి ప్రక్రియ ఇది. చివరి సమగ్ర కుల ఆధారిత గణనను బ్రిటిష్ వారు 1881–1931 మధ్య నిర్వహించారు. స్వాతంత్ర్యం తర్వాత నిర్వహించిన అన్ని జనాభా గణన కార్యకలాపాల నుండి కులాన్ని మినహాయించారు. ఏప్రిల్ 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. 'ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, మన సామాజిక నిర్మాణం రాజకీయ ఒత్తిడికి గురికాకుండా చూసుకోవడానికి, కుల గణనను ప్రత్యేక సర్వేగా నిర్వహించడానికి బదులుగా ప్రధాన జనాభా లెక్కింపులో చేర్చాలని నిర్ణయించారు' అని ఒక అధికారిక ప్రకటన పేర్కొంది. 2010లో, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ లోక్‌సభకు కుల గణన అంశాన్ని మంత్రివర్గంలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశంపై చర్చించడానికి మంత్రుల బృందం ఏర్పడింది, మెజారిటీ రాజకీయ పార్టీలు కులగణన నిర్వహించాలని సిఫార్సు చేశాయి. అయితే, గత కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం సామాజిక, ఆర్థిక కుల గణన (ఎస్ఇసిసి) అని పిలువబడే కుల గణనకు బదులుగా సర్వేను ఎంచుకుంది. 2011లో యుపిఎ ప్రభుత్వంలో నిర్వహించిన ఎస్ఇసిసి కుల డేటాను సేకరించింది కానీ దానిని పూర్తిగా ప్రచురించలేదు, ఉపయోగించుకోలేదు. గతంలో బిహార్, ఇటీవల తెలంగాణ రాష్ట్రాలు కుల సర్వేలను నిర్వహించాయి. కొన్ని రాష్ట్రాలు కులాలను లెక్కించడానికి సర్వేలు నిర్వహించినప్పటికీ, ఈ సర్వేలు పారదర్శకత, ఉద్దేశ్యంలో వైవిధ్యంగా ఉన్నాయి. రెండు దశల జనాభా గణన గృహజాబితా ఆపరేషన్ (హెచ్‌ఎల్‌ఒ) మొదటి దశతో ప్రారంభమవుతుంది. అందులో ప్రతి ఇంటి గృహ పరిస్థితులు, ఆస్తులు, సౌకర్యాలు సేకరిస్తారు. దీని తరువాత రెండవ దశ జనాభా గణన జరుగుతుంది. అందులో ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తి, జనాభా, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, ఇతర వివరాలను సేకరిస్తారు. సేకరణ, ప్రసారం, నిల్వ సమయంలో డేటా భద్రతను నిర్ధారించడానికి చాలా కఠినమైన డేటా భద్రతా చర్యలు అమలులో ఉండనున్నాయి.

2011జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 1,210.19 మిలియన్లుగా ఉంది. అందులో 623.72 మిలియన్లు (51.54 శాతం) పురుషులు, 586.46 మిలియన్లు (48.46 శాతం) మహిళలు ఉన్నారు. 2021 సంవత్సరానికి జనాభా లెక్కింపు కోసం సన్నాహాలు జరిగాయి. కొన్ని రాష్ట్రాలు, యుటిలలో ఫీల్డ్ వర్క్ ఏప్రిల్ 1, 2020 నుండి ప్రారంభించాలని నిర్ణయించారు. దేశవ్యాప్తంగా కొవిడ్ మహమ్మారి వ్యాప్తి కారణంగా జనాభా లెక్కింపు పని వాయిదా పడింది.

2021 జనాభా లెక్కింపు జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్)ను కూడా నవీకరించాలని ప్రణాళిక వేసింది. కానీ 2027 ప్రక్రియ కోసం జారీ చేసిన నోటిఫికేషన్ అది జరుగుతుందో లేదో స్పష్టం చేయలేదు.

## గిరిజనుల దాడి

(మొదటి పేజీ తరువాయి)

పలుమార్లు అక్రమంగా అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు చేసి గుడిసెలను తొలగించిన తిరిగి గుడిసెలు నిర్మిస్తూ అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలోనే అక్రమంగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి గుడిసెలను తొలగించే ప్రయత్నంలో సోమవారం ఉదయం అటవీ శాఖ అధికారులపై గుడిసెలు వేసిన గిరిజనులు తిరగబడగా తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే గుడిసెలు వేసిన గిరిజనులు అటవీ శాఖ అధికారులపై కారం పొడి చల్లుతూ కర్రలతో దాడులకు దిగారు. ప్రాణభయంతో అటవీ శాఖ అధికారులు పరుగులు తీయగా ఇదే క్రమం లో గుడిసెలు కూల్చి వేయడానికి జెసిబి వాహనం పై దాడి చేయగా అద్దాలు పగిలిపోయాయి. డ్రైవర్‌పై కత్తితో దాడి చేయగా డ్రైవర్‌కు గాయాలు అయినట్లు సమాచారం. పరిస్థితి విషమించడంతో వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, తా డ్వాయి, కన్నాయిగూడెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఘర్షణను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే జరిగిన ఘటనపై అటవీశాఖ అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే అటవీ శాఖ పరిధిలో అక్రమంగా రిజర్వ్ ఫారెస్టులో గుడిసెలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు. జరిగిన ఘటనపై నార్త్ రేంజ్ డిప్యూటీ రేంజ్ అధికారి ఏండి అప్సర్ ఉన్నిసాను వివరణగా కోరగా అక్రమంగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి గుడిసెలు తొలగించే ప్రయత్నం చేశామని, ఈ క్రమంలోనే గుడిసెలు వేసిన గిరిజనులు మాపై కర్రలు, కారం పొడితో దాడికి దిగారని, పరిస్థితి చేయి దాటి పోయింది. జెసిబి డ్రైవర్ అల్లం రమేష్‌కు గాయాలయ్యాయి. పోలీసుల సాయంతో అక్కడి నుండి ప్రాణాలతో బయట పడ్డామని తెలిపారు.

## అధికారులతో కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీసమగ్రమైన అంశాలను కూడా పొందుపర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సిఎం అన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలు ఉంటే వెంటనే తెలియజేయాలని, ఆ అంశాలను కేంద్రమంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి, వాటిని పరిష్కరిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాష నేర్పించాలి

నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షన్‌లాగ నేర్పించాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. జపాన్‌లో తెలంగాణ నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉన్నదని, భాష విషయంలో విషయంలో తెలంగాణ రాష్ట్రానికి మద్దతు ఇవ్వడానికి జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోడ్ చొంగ్తూ, వైద్యారోగ్య శాఖ డైరెక్టరేట్ డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.01 లక్షల కోట్లు



(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పదవులు అనుభవించినవాళ్లు, పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయనివారు ఇప్పుడు వీధివీధినా నాటకాలకు బయలుదేరారని ఆయన వ్యాఖ్యానించారు. ఎవరు ఎన్నిధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని సిఎం ప్రకటించారు. పదేళ్లలో రూ.8.20 లక్షల కోట్ల అప్పు నెత్తిపై మోపి నడుం వంగిపోయే పరిస్థితి తెచ్చారన్నారు. అప్పులు మననెత్తిపై పెట్టి నేడు మనపైనే విమర్శలు చేస్తున్నారన్నారు. ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నామని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు 9రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసా అందిస్తామన్నారు. ఆనాటి ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరే అని చెప్పిందని, వరి వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత తమదని నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చెబుతుందన్నారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహించామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించి రాష్ట్రంలో 60శాతం సన్నవడ్లు పండించేలా చర్య లు తీసుకున్నామన్నారు. రైతులు సన్న వడ్లు పం డించడం వల్లనే నేడు పేదలకు ప్రభుత్వం సన్నంబియ్యం అందించగలుగుతున్నదన్నారు. వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని, రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని, తెలంగాణ ముఖ్యమంత్రిగా తన కు ఇంతకంటే ఇంకేం కావాలన్నారు. ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. రైతుల భవిష్యత్ బా గుంటేనే ప్రభుత్వానికి ఆనందమని, ఆదిశగా రైతులను తీర్చిదిద్దడమే తమ కర్తవ్యమన్నారు. రైతులకు సోలార్ పంపుసెట్లతో ప్రయోజనం, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై కలెక్టర్లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిఎస్‌ను సిఎం ఆదేశించారు. రైతులు పంట మార్పిడి చేయాలన్నారు. భూమి రైతుకు ఆత్మగౌరవమని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

### 9 రోజుల్లోనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రానున్న తొమ్మిది రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్లకు పైగా ఎకరాలకు ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయన్నారు. ఎన్ని ఎకరాలు సాగు చేస్తే ఆ మొత్తం ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేయనున్నామని, ఎలాంటి పరిమితి లేదని ప్రకటించారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కూలీలుగా ఉంటూ రైతుల పక్షాన నిలబడుతున్న పేదల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12 వేల చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూపాయి, రూపాయి పోగుచేసి రైతులు, ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రైతుల కోసం ప్రజా ప్రభుత్వం ప్రతి ఏటా రూ.70 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.3.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని డిప్యూటీ సిఎం ప్రకటించారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్రంలోని 29 లక్షల పంపుసెట్లకు ఉచితంగా 24 గంటల కరెంటు సరఫరాకు రూ.16,691 కోట్లను రైతుల తరపున ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు చెల్లిస్తున్నదని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు.

### రైతును రాజును చేయాలన్నదే ప్రభుత్వం సకల్పం : మంత్రి తుమ్మల

రైతును రాజును చేయాలని సకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలో రైతుల కోసం రూ.70 వేల కోట్లు ఖర్చుచేసిన ఘన చరిత్ర ఈ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఉన్నా రైతులను అదుకోవాలని సకల్పంతో ప్రభుత్వం ఒకే పంట కాలంలో 25 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వం ఎగవేసిన రైతుబంధు రూ.7625 కోట్లను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు చెల్లించి ఆదుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండతో భారతదేశం చరిత్రలో ధాన్యం పట్టించడంలో రికార్డు సాధించిందన్నారు. ఈ ఏడాది పంట సాగు మొదలైన నేపథ్యంలో పెట్టుబడి కోసం రైతులు ఏలాంటి ఇబ్బందులు పడకూడదని, రైతు భరోసాను విడుదల చేస్తున్నామని తెలిపారు.

## ప్రశ్నల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నల వర్షం కురిపించారు. సాయంత్రం ఆరు గంటలకు విచారణ పూర్తి కావడంతో కెటిఆర్ ఆయన ఇద్దరు న్యాయవాదులు ఎసిబి కార్యాలయం నుంచి వెళ్లిపోయా రు. అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని ఎసిబి అధికారులు తెలిపారు. కాగా విశ్వసనీయ సమాచారం ప్రకారం మంత్రి హోదాలో కేవ లం రేసు ఆగకూడదు అనే ఉద్దేశంతో డబ్బు బదిలీ చేయమని హెచ్ఎండిఎను ఆదేశించానని కెటిఆర్ చెప్పినట్లు సమాచారం. అంతే తప్ప విదేశీ కరెన్సీ లో పంపాలా లేక ఇండియన్ కరెన్సీలో పంపాలా అనే టెక్నికల్ అంశాలను అధికారులు చూసుకుంటారని అన్నట్లు తెలిసింది. నగదు బదిలీలో టెక్నికల్‌గా ఏవో చిన్న పొరపాట్లు జరిగాయని ఆర్‌బిఐ సూచిస్తే దానికి సంబంధించిన ఫైన్ కుడా ప్రభుత్వం కట్టిందన్నారు

**'ఫార్ములా ' కేసు ఒక డైలీ సీరియల్ : కెటిఆర్**

ఫార్ములా ఇ–కార్ రేసు ఒక డైలీ సీరియల్ తరహా మారిందని, ఒక రోజు పిలుచుడు, తొమ్మిది గంటలు కూర్చొబెట్టి, ఛాయ్ తాగించి, ఏం చేయాలో తెలియక వారు (అధికారులు ) అడిగిందే అడుగుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. ఫార్ములా ఇ–కార్ రేసు కేసులో సోమవారం ఎసిబి విచారణ ముగిసిన తర్వాత కెటిఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ 'ఫార్ములా ఇ–కార్ రేసు'రెండవ సంవత్సరం కూడా ఇక్కడే (హైదరాబాద్) ఉండాలనే ఉద్దేశంతోనే గతంలో తాము ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని, ఇందులో కొంత డబ్బులు చెల్లించామని, ఇందులో ఒక్క పైసా అవినీతి జరగలేదని, ఇడికెళ్లి పైసా అక్కడికి పోయిందని, ఇందులో అవినీతి ఎక్కడున్నదని తాను అవినీతి అధికారులను అడిగితే సమాధానం లేదని,' మెమ్మెమే..బెబ్బెబ్బే' అని, ఏమంటే ఫైల్ ఇటు పోయిందా? అటు పోయిందా?, ఏడమ చేతి నుంచా? కూడి చేతి నుంచి డబ్బులు ఇచ్చావా?, అనే పనికి మాలిన ప్రశ్నలు తప్ప, చిట్టి నాయుడు రాసి ఇచ్చిన పనికి మాలిన ప్రశ్నలు తప్ప, ఏమీ విషయం లేదని కెటిఆర్ వివరించారు. ఈ నోటీసులన్నీ పాత చింతకాయ పచ్చడి అని, దీనిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని, దీనిపైన ఆందోళన పడాల్సిన అవసరం లేదనిఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఒక వేళ పెడితే ఒక 15 రోజులు జైలులో పెట్టి, పైశాచిక ఆనందం పొందుడు తప్ప మరోటి లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను ఫుడ్‌బాలు ఆడి, ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తు చిత్తుగా ఓడించాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 21న కాళేశ్వరం ప్రారంభించి ఆరేళ్లు అవుతున్న సందర్భంగా కాళేశ్వరం గొప్పతనం ప్రజలకు వివరించాలని తెలిపారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

ఫార్ములా వన్ ఇ కార్ రేసు కేసులో

## అరవింద్ కుమార్ మిస్సింగ్ : చామల



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఫార్ములా వన్ ఈ కార్ రేస్ కేసులో నిందితుడైన ఐఎఎస్ అధికారి అరవింద్‌కుమార్ కనపడడం లేదని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫార్ములా వన్ రేసు కేసులో అరవింద్ కుమార్ కీలకమైన వ్యక్తి అని, ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికి తెలియని పరిస్థితి ఉందన్నారు. కేసులో నిందితుడైన అసలు వ్యక్తి అరవింద్ కుమార్ లేనందున తనకు ఏమీ కాదని మాజీ మంత్రి కెటిఆర్ అనుకుంటున్నారన్నారు. గతంలో కెటిఆర్ మిత్రుడు కేదార్ విదేశాల్లో చనిపోయారని, కెటిఆర్ ప్లాన్‌తోనే ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితునిగా ఉన్న ప్రభాకర్‌రావు అమెరికా వెళ్లి దాక్కున్నాడన్నారు. జైలుకు వెళ్తే సిఎం అవుతారనే ట్రెండ్‌ను కెటిఆర్ బలంగా నమ్ముతున్నారని కెటిఆర్ తన సన్నిహితుల దగ్గర చెబుతున్నాడని పేర్కొన్నారు.

ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు

# అసంపూర్తి 'డబుల్ బెడ్ రూమ్' కేటాయింపు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న 'డబుల్ బెడ్ రూమ్' ఇండ్లను కేటాయిస్తున్నామని గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయడానికి, కాంట్రాక్టర్ ముందుకు రాకపోతే, లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. ప్రస్తుత కంట్రాక్టర్ మోడ్ నుంచి లబ్ధిదారులు నేతృత్వంలోని నిర్మాణం (బిఎల్‌సి) మోడ్‌లో పనులను పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు.

హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం 'ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, మౌళిక వసతుల' అంశంపైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని, కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్ని విస్మరించారని ఆరోపించారు. రాష్ట్రంలో అవసరమైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చేసిన వాగ్దానాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో 60 వేల ఇండ్లను మాత్రమే అరకొరగా పూర్తి చేశారని, తాగునీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి కనీస సదుపాయాలను కూడా విస్మరించారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులను కల్పించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న 1.61 లక్షల ఇండ్లను రూ.640 కోట్లతో పూర్తిచేసి 98 వేల మంది లబ్ధిదారులకు కేటాయించామని వివరించారు.

మరో 69 వేల ఇండ్లు అసంపూర్తిగా వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, వీటిని బి ఎల్ సి మోడ్‌లో పూర్తిచేస్తామన్నారు. ఇందుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తిం చి, వారికి కేటాయించాలని, ఈ ప్రక్రియను వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

**2.65 లక్షల ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి సంబంధించి ఇప్పటి వరకు 2.65లక్షల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటివరకు 71వేల ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, దాదాపు మూడువేల ఇండ్లకు గోడలు, స్లాబుల వరకు పూర్తయ్యాయని వివరించారు.

# న్యాయ పోరాటానికి ప్రతీక సిపిఐ

అప్పుడు పెట్టి చాకిరీకి వ్యతిరేకంగా.. ఇప్పుడు కార్మికుల పక్షాన...

రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ నాలుగవ మహాసభలో కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్ రెడ్డి



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: త్యాగం, న్యాయ పోరాటం అంటే గుర్తొచ్చేది కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ మహాసభలను సోమవారం నిర్వహించారు. ఈ మహాసభలకు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి లహరి గ్రాండ్ వరకు ర్యాలీతో తరలి వచ్చి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, చాడ వెంకట్ రెడ్డి, కూనంనేని సాంబశివరావు చేతులమీదుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం కె.వి అనసూయ మంద అనిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాసభలను ఉద్దేశించి కూనంనేని, చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణులు మాట్లాడారు. అప్పుడు పెట్టి చాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని, ఇప్పుడు కార్మికుల పక్షాన వేతనాలు పెంచాలని పోరాటం చేస్తుంది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. సంపద అనేది సమంగా పంపిణీ కావడం లేదని పదిమంది చేతుల్లో 60 శాతం సంపద ఉంటే, 140 కోట్ల జనాల్లో ఉన్నది 10 శాతం సంపదనే అన్నా రు. ఆ రోజుల్లో భూస్వాముల చేతుల సంపద కనబడేదని ఈ రోజుల్లో అదాని, అంబానీ లాంటి నయా కార్పొరేట్ సంస్థలలో సంపద వెళుతోందని మండిపడ్డా రు. ఈనాడు కూడా ఆ వెట్టి చాకిరి గ్రామ పంచాయతీ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, మధ్యాహ్నం భోజన కార్మికులు, ఆయాలు, ఆశా వర్కర్లు రూపంలో చట్టబద్ధంగా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేపించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లాలో ఉద్యమాల గడ్డ బివై నగర్ లాంటి ఉద్యమాలు అనేక మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటానికి ఉందన్నారు. గాలిపెల్లి గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ బద్దం ఎల్లారెడ్డి సాయుధ పోరాటాన్ని నడిపాడనీ, సింగిరెడ్డి భూపతిరెడ్డి లాంటి కరుడుగట్టిన కమ్యూనిస్టు యోధులు మాందాపూర్ గుట్టలో ఆనాటి నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడి అమరులయ్యారని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ సాంప్రదాయం ప్రకారంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ, మండల జిల్లా రాష్ట్ర మహాసభలు జరుపుకుంటామని తెలిపారు. తెలంగాణ గడ్డపై బిజెపి లాంటి కరుడుగట్టిన పార్టీలను అడుగుపెట్టనీయకుండా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైన మేరకు జడ్పిటిసి ఎంపిటిసికి పోటీ చేయాలని దానికి ఇప్పటినుంచే బలంగా ఉన్న ప్రాంతాలను సెలెక్ట్ చేయాలని ప్రజాతంత్ర వామపక్ష లౌకికవాదులతో సైతం కలిసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్రి వెంకటస్వామి, స్వామి, కడారి రాములు, పంతం రవి, మీసం లక్ష్మణ్, అనసూయ పంతం రవి, బొంపల్లి భూమిరెడ్డి, మంద పవన్, బుస వేణు, రాజశేఖర్, మంద సుదర్శన్, లక్ష్మణ్ అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఇందిరా పార్క్ వద్ద

# నేడు మహా ధర్నా

ప్రజాపక్షం/హైదరాబాద్:ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలుజరపాలని డిమాండ్ చేస్తూ శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాను నిర్వహించనున్నారు.శాంతి చర్చల కమిటీ నాయకులు జస్టిస్ చంద్రకుమార్,ప్రొఫెసర్ జి.హరగోపాల్,కందిమల్ల ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ మహాధర్నాలో ప్రజాస్వామిక వాదులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహా ధర్నాలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, సిపిఐ శాసనసభాపక్ష నాయకులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, టిపిసిసి అధ్యక్షులు,ఎంఎల్‌సి బి.మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు,ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరాం,మాజీ మంత్రి, టి.హరీష్ రావు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులుతమ్మినేని వీరభద్రం, న్యూడెమోక్రసీ (మాస్ లైన్) రాష్ట్ర నాయకులు కె.జి రామచందర్, ఎం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శిఎం.రమేష్ రాజా,ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అన్న, ఎస్‌యుసిఐ (సి) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురారి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి, విసికె నాయకులు జిలకర శ్రీనివాస్ తో పాటు ఆప్ నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారు.అదేవిధంగా ప్రముఖ పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్, కె.రామచంద్ర మూర్తి, భారత్ బచావో, ప్రముఖ సినీ నటులు ఆర్.నారాయణ మూర్తి, ఆల్ ఇండియా నాయకులు డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్, సిఎల్‌సి అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు అరుణోదయ నాయకులు విమలక్క, టివివి రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, టిఎస్‌డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ వినాయక రెడ్డి, ఐ ఎన్ ఎఎం అధ్యక్షులు డాక్టర్ కృష్ణ ప్రసాద్, ప్రొఫెసర్ పద్మజా షా,మాజీ ఎంఎల్‌ఎ గుమ్మడి నరసయ్య,కె.విశ్వనాథ్ తదితరులు పాల్గొననున్నారు.

## క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/హైదరాబాద్: పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉదయం సచివాలయానికి చేరుకున్న మంత్రి వాకిటి శ్రీహరికి వేదమంత్రోచ్చారణలతో పండితులు స్వాగతం పలికారు. అనంతరం తన ఛాంబర్ లో వాకిటి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం మంత్రిగా బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంత్రి వాకిటి శ్రీహరికికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య అభివృద్ధి సమాఖ్య ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ మంత్రి కుటుంబ సభ్యులు, అనుచరలు పాల్గొన్నారు.

అక్రమాలు బయటపడితే

## వందసార్లయినా జైలుకు వెళ్లాల్సిందే



ప్రజాపక్షం/హైదరాబాద్: ఈ ఫార్ములా రేస్ వ్యవహారంలో కెటిఆర్ అవినీతి, అక్రమాలు దర్యాప్తులో బయటపడితే ఒక్కసారే కాదు వందసార్లు అయినా జైలుకు వెళ్లాల్సి వస్తుందని, అందుకు కెటిఆర్ సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ ఎంఎల్‌సి బల్మూర్ వెంకట్ అన్నారు. అరెస్టులకు భయపడనని డాంభికాలు పలుకుతున్న కెటిఆర్ కోరిక నెరవేరాలని తాము కూడా కోరుకుంటున్నామన్నారు. గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం విచారణకు పిలిస్తేనే పైశాచిక ఆనందమని తెగ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, అక్రమ కేసుల్లో ఇరికించి రేవంత్ రెడ్డిని, తమను రోజుల తరబడి జైల్లో పెట్టడాన్ని ఏమంటారని, దానిని పైశాచిక ఆనందమంటారా లేక శాడిజమా అని ప్రశ్నించారు. ఈ ఫార్ములా రేస్ అస్తవ్యస్థంగా నిర్వహించి దొరికిపోయింది, మంత్రివర్గం అనుమతి లేకుండా ఇష్టానుసారంగా విదేశీ కంపెనీకి రూ.55 కోట్లు చెల్లించింది కెటిఆరేనని ఆయన ఆరోపించారు. అధికారులకు అవసరమైతే మూడుసార్లు కాదు 300 సార్లైనా పిలుస్తారని, విచారణకు వెళ్లాల్సిందేనని, కెటిఆర్‌కు చిత్త శుద్ధి ఉంటే విచారణలో నిజాయితీగా సమాధానాలు చెప్పాలని అన్నారు. కేసులు బనాయించాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం లేదన్నారు. నిబంధనలు పాటించకుండా, ఆర్‌బిఐకి చెప్పకుండా డబ్బులు పంపించమన్నది కెటిఆర్ అని ఆయన విమర్శించారు.

# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరికలు



ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పలువేల్పుల గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు 40కుటుంబాలు సిపిఐలో చేరారు.

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించా రు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సిపిఐ ఉద్యమిస్తున్నదని, ముఖ్యంగా నిరుపేదలైన గుడిసెవాసులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలకోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఎర్రజెండా పోరాటాలతో పేదలకు భూములు దక్కుతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయనిఅన్నా రు.


ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ఎ స్టాలిన్, జిల్లా నాయకులు ఎదునూరి వెంకట్రాజం, మునిగాల భిక్షపతి, కొట్టేపాక రవి, ఎషబోయిన శ్రీనివాస్, మాలిత్ శంకర్ నాయక్, దామెర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐలో చేరిన వారిలో అలువాల రాజు, జూకంటి పద్మ, దేవరకొండ రమేష్, గడ్డం దేవేందర్, పల్లె బాబు, సింగరవేణి కిష్టయ్య, దేవరకొండ కేతమ్మ, చెర్లంచ శంకర్, నక్క రవి వారితో పాటు 40 కుటుంబాలు ఉన్నాయి.



## వి.హనుమంతరావుకు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో హనుమంతరావు మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమంతరావు జన్మదినం సందర్భంగా హైదరాబాద్ అంబర్‌పేటలోని ఆయన నివాసంలో చేసిన కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్‌ను, హనుమంతరావును కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాగల ఐదు రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామన్నారు. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్నారు. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు. గురువారం ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు పడుతాయని చెప్పారు. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు.




## అక్రమ కేసులు ఎత్తివేత..నల్ల చట్టాలు రద్దు

### చేయకపోతే ఆందోళన : వామపక్ష నేతల డిమాండ్

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధిః అక్రమ కేసులపై పోరాటం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నాడు నల్ల చట్టాలు రద్దుచేయాలని చేసిన పోరాటంలో భాగంగా పెట్టిన అక్రమ కేసులో వామపక్ష నేతలు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న ప్రధాని మోదీ రాజీనామా చేయాలని, నల్ల చట్టాలు రద్దు చేయకపోతే ఆందోళన తప్పదని అన్నారు. అక్రమ కేసులు ఎత్తివేయకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కార్మిక చట్టాలను హరిస్తున్నాడని, చంద్రబాబు, నితీష్ కుమార్ లేకపోతే ఈ ప్రభుత్వానికి మద్దతు లేదన్నారు. వారు వెంటనే మద్దతు ఉపసంహరించుకోవాలని బిజెపిని బర్తరఫ్ చేయాల న్నారు.

**నేడు 'చలో హైద్రాబాద్' జయప్రదం చేయండి**

ఆపరేషన్ కగార్‌కు మద్దతుగా ఈ నెల 17 మంగళవారం జరిగే చలో హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర చలో హైద్రాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, అమిత్‌షా ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలు, గిరిజనులను చంపుతున్నారని, ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు వారు జరపాలని డిమాండ్ చేశారు.

ఇందిరాపార్కు వద్ద జరిగే వామపక్షాల భారీ ధర్నాకు వేలాదిమంది వామపక్ష నేతలు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, ఆకుల రాజు, రేషపల్లి నవీన్, గునిగంటి రాజన్న, హాలావత్ లింగ్య నాయక్, గుజ్జు దేవేందర్, సమ్మెట రాజమౌళి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వారంలో స్థానిక నోటిఫికేషన్ వస్తుందని నేను అనలే : సీతక్క

ప్రజాపక్షం/హైదరాబాద్:స్థానిక సంస్థల ఎన్నికలకు వారం రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తాను చెప్పలేదని, వారంలోగా స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పానని మంత్రి సీతక్క తెలిపారు. కేబినెట్‌లో నిర్ణయం తీసుకోకుండా ఎలా చెబుతానని అన్నారు. సోమవారం ఆమె మీడియా తో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నాను.



బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నాయి. బీసీలకు రిజర్వేషన్ల అంశంపై ఎలా ముందుకు వెళ్లాలో ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నా. జైలుకు వెళ్లాలని కెటిఆర్‌కు కుతూహలంగా ఉన్నట్లుంది. కవిత జైలుకు వెళ్లి రాగానే లిక్కర్ కేసుపై దృష్టి మళ్లించేందుకు బిసిలు, మహిళలు, దళితులపై ప్రేమ ఒలకబోస్తున్నారు. సానుభూతి కోసమో, లేదంటే ప్రజలను రెచ్చ గొట్టేందుకో జైలుకు వెళ్లాలని ఆయన భావిస్తున్నట్లున్నారు. ప్రభుత్వం చట్టప్రకారమే నడుస్తుంది. ఎలాంటి కక్షలు లేవు.

ప్రభుత్వం కక్ష సాధింపులకే పాల్పడితే.. ప్రభుత్వం రాగానే వాళ్లను జైల్లో వేసే వాళ్లం కదా. కక్షలు, కార్పణ్యాలు భారాస వాళ్లకే ఉంటాయి. సిఎం రేవంత్ రెడ్డి పౌరుషంతో మాట్లాడితే.. కెటిఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు అని సీతక్క విమర్శించారు.

స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై పొంగులేటి వ్యాఖ్యలపై

## టిపిసిసి చీఫ్ తీవ్ర అభ్యంతరం



ప్రజాపక్షం/హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టిపిసిసి అధ్యక్షుడు బి.మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రి పొంగులేటి చేసి న ప్రకటన పట్ల ఆయన అభ్యంతరం తెలిపారు. కీలకమైన అంశాలను మంత్రివర్గంలో చర్చించకుండా నేరుగా మీడియాతో మాట్లాడటం సరైన పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం ప్రకారం పార్టీలో కూడా చర్చించకుండా మంత్రులు విధానపరమైన ప్రకటనలు చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఒక మంత్రి శాఖకు సంబంధించిన అంశంపై మరో మంత్రి మాట్లాడటాన్ని మహేశ్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఇది సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. మంత్రులు తమ శాఖల పరిధిలోని అంశాలపైనే దృష్టి సారించాలని, అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హితవు పలికారు. ముఖ్యంగా న్యాయస్థానాల పరిధిలో ఉన్న సున్నితమైన అంశాలపై మంత్రులు మాట్లాడేటప్పుడు అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు. ముందుగా పార్టీలో గానీ, మంత్రివర్గంలో గానీ చర్చించకుండా బహిరంగ ప్రకటనలు చేయడం వల్ల అనవసరమైన వివాదాలు తలెత్తే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో మంత్రులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని కోరారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి.
NIT No. 15/SE(M)/SBZ/GHMC/2025-26 టెండర్ ప్రకటన తేది: 16.06.2025
పని యొక్క పరిధి: ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ప్రత్యేక ఏజెన్సీల ద్వారా జిహెచ్ఎంసి లోని పర్యాటక ప్రదేశాల పారిశుద్ధ్య ప్రమాణాలను సాధించడం మరియు నిర్వహణ. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం: వెబ్‌సైట్ నుండి ఆర్ఎఫ్‌పి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు (తేది & సమయం): 17.06.2025న మ.1.00గం.లకు, బిడ్ దాఖలుకు ఆఖరి తేది: 20.06.2025న మ.1.00గం.ల వరకు, అధికారి పేరు & చిరునామా: సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి. సెల్ నం. 9963550657. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 3631-PP/CL/ADVT/1/2025-26, Date: 16-06-2025

ప్రజాపక్షం
మంగళవారం, 17 జూన్

# విదేశాంగ విధానం దిగజారుడు

నరేంద్ర మోదీ ప్రభుత్వం కాలంలో దేశ విదేశాంగ విధానం అంగీకృత విలువల నుంచి దిగజారుతున్నది, తిరోగమనంలో ఉంది. రెండుగా విభజించబడిన ప్రపంచంలో జాతీయ విముక్తి ఉద్యమాలకు, స్వావలంభనకు అండగా, దురాక్రమణ యుద్ధాలకు వ్యతిరేకంగా అలీన ఉద్యమ వ్యవస్థాపకుల్లో ఒకటిగా ప్రశస్తమైన పాత్ర పోషించిన భారతదేశం ఈనాడు అమెరికన్ సామ్రాజ్యవాదులకు, వారి తొత్తులకు వంత పాడే దిశగా దిగజారుతున్నది. 1990వ దశకం ఆరంభంలో సోవియట్ యూనియన్ పతనమై ప్రచ్ఛన్న యుద్ధం ముగిసాక అమెరికాతో, దాని మిత్రరాజ్యాలతో సంబంధాలు మెరుగుపరుచుకునే గడసాము ప్రారంభమైంది. 2014 వరకు ఏర్పడిన ప్రభుత్వాలన్నీ అమెరికాతో రక్షణ బంధం పటిష్టం చేసుకున్నాయి. యూపీఏ మొదటి ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో 2008లో అమెరికాతో కుదుర్చుకున్న అణుశక్తి ఒప్పందం దీనికి పరాకాష్ట. అయితే అణు విద్యుత్ కేంద్రాల్లో ప్రమాదాలకు పరిహారం చెల్లించే బాధ్యతను తీసుకునేందుకు అమెరికా నిరాకరి స్తున్నందున ఇది ఇంతవరకు అమలులోకి రాకపోవడం గుర్తు చేసుకోదగింది. అమెరికా వైపు మొగ్గు పట్ల విమర్శల నుంచి కాపు కాచుకునే ప్రయత్నంలో అన్ని ప్రధాన దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యం అనే థియరీని ముందుకు తెచ్చారు. ఇది ఆచరణలో భారతదేశం తన సామ్రాజ్యవాద వ్యతిరేకతను విడనాడేందుకు, అలీనవిధానాన్ని దిగజార్చేందుకు ముసుగుగా ఉపకరించింది. సాంప్రదాయకంగా భారతదేశ రక్షణ వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడిన సోవియట్ యూనియన్ నుంచి (దాని వారసురాలైన రష్యా నుంచి) ఆయుధాల కొనుగోలును తగ్గించడానికి బాట వేసింది. ఈ దశలో 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ మితవాద ప్రభుత్వానికి అనువైన తిరోగమన విదేశాంగ విధానానికి భూమిక సిద్ధంగా ఉంది. అంతకుముందు మాట మాత్రంగా నైనా వినిపిస్తూ ఉండిన అలీనోద్యమాన్ని కట్టగట్టి అటకెక్కించారు.

పాలస్తీనియన్ల స్వరాజ్య ఆకాంక్షను ఆది నుంచి బలపరుస్తూ అలీన రాజ్యాలను కూడగట్టిన చరిత్ర భారతదేశానిది. పశ్చిమాసియా గుండెల్లో బాకులా యూదులను అక్కడ దించి వారికి అండగా నిలిచి, అరబ్ దేశాలను అణిచివేసేందుకు ఇజ్రాయెల్‌ను పావుగా ఉపయోగించుకుంటున్న అమెరికన్ సామ్రాజ్యవాద కుట్రలు కుయుక్తులను ఐక్యరాజ్యసమితిలో సోషలిస్టు శిబిరంతోపాటు అలీనోద్యమ దేశాలు నిలకడగా నిరోధిస్తూ వచ్చాయి. కానీ మోదీ గారి ప్రభుత్వం ఇజ్రాయెల్‌తో దోస్తీ పెంచుకుంది. ఇజ్రాయెల్ రాజ్యహింసను, దాన్ని ఎదుర్కొనే తిరుగుబాటు గ్రూపులు హమాస్, హిజ్బుల్లా దాడులను ఒకే గాటన కడుతూ చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని హితబోధలు చేస్తున్నది. గాజాలో ఇప్పటికే 50 వేల మందికి పైగా పాలస్తీనియన్‌లను హతమార్చిన, నిత్యం మారణకాండ కొనసాగిస్తున్న ఇజ్రాయెల్‌ను ఖండించే ధైర్యం కోల్పోయింది. ఉక్రేన్–రష్యా యుద్ధంలో 'విశ్వగురు'ది తటస్థ వైఖరే. అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రబలమైన శక్తిగా ఎదిగి, భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం పరితపిస్తున్న మోదీ ప్రభుత్వం ఈ అస్పష్టమైన, తటపటాయింపులతో గమ్యాన్ని చేరుకోలేదు. వాణిజ్యం ఎరవేసి భారత్– పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణ సాధించానని ట్రంప్ ఇప్పటికే డజనుసార్లు చెప్పినా దాన్ని నిరాకరించే ధైర్యం మోదీకి లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేసేందుకై ఇజ్రాయెల్ బాంబుదాడులను ప్రోత్సహించిన ట్రంప్, భారత్–పాకిస్తాన్‌లను ఆదర్శంగా తీసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలని ఇజ్రాయెల్, ఇరాన్‌లకు సలహా ఇస్తున్నాడు.

పాలస్తీనా న్యాయమైన సమస్యపై దిగజారుడు కారణంగా మోదీ ప్రభుత్వం ''గాజాలో తక్షణం, బేషరతుగా కాల్పుల విరమణ పాటించాలని'' కోరిన ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానంపై ఓటింగ్‌లో పాల్గొనకుండా నవ్వులపాలైంది. జూన్ 12న జరిగిన ఓటింగ్‌లో 193 సభ్య దేశాల్లో 149 దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయగా, 12 వ్యతిరేకించాయి. భారత్ సహా 19 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. గాజాలో ఇజ్రాయెల్ ఆకలిగొన్న ప్రజలను, రోగులను, ఆహారం, మందుల కేంద్రాలకు వెళుతున్న వారిని చంపుతున్న తరుణంలో భారత్ తీసుకున్న ఈ వైఖరి దానిని బ్రిక్స్ దేశాల నుంచి , దక్షిణగోళ దేశాల నుంచి ఏకాకిని చేసింది. దేశ ఆర్థిక విధానాల కొనసాగింపుగానే విదేశాంగ విధానం ఉంటుందని మరువరాదు. విదేశాంగ విధానం మార్పు చెందాలంటే మోదీ ఆర్థిక విధానాలపై దేశంలో పోరాటాలు ముమ్మరం చేయాలి.

# ఆపరేషన్ స్పైడర్ వెబ్ విఫలం : పర్యవసానం

ఎంకె.భద్ర కుమార్
(మాజీ దౌత్యవేత్త)



జూన్ 1న రష్యా లోపలి ప్రాంతాలకు చేరుకున్న ఉక్రేన్ డ్రోన్లు రష్యా అణ్వస్త్ర వసతులపై దాడి చేశాయి. దాని పేరే ఆపరేషన్ స్పైడర్ వెబ్. అందులో నాటో జాడలను రష్యా కనుగొన్నది. ఆ దాడి ఉక్రేన్ యుద్ధానికి ఆజ్యం పోసే చర్య. దీనిలో శాంతి చర్చలను భగ్నం చేసే, అధ్యక్షుడు వ్లాదీమిర్ పుతిన్‌తో అధ్యక్షుడు ట్రంప్ సంభాషణలను నిలుపు చేసే, అమెరికా–రష్యా సంబంధాల సాధారణీకరణ ప్రయత్నాలకు విఘాతం కలిగించే లక్ష్యాలున్నాయి. అయితే ఆ తదుపరి రోజుల్లో అటువంటిదేమి జరగలేదు. దౌత్యం కొనసాగుతోంది. ట్రంప్ పుతిన్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నాడు. 'బైడెన్ యుద్ధం' (మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రేరేపించిన ఉక్రేన్ –రష్యా యుద్ధం) పట్ల ఆయనేమి ఉత్సాహం చూపలేదు. ట్రంప్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మధ్య ఓవల్ ఆఫీసులో జరిగిన ముఖాముఖి చర్చలు తమ మధ్య ఉన్న భేదాభిప్రాయాలను దాటవేశాయి. మెర్జ్ ఆ తర్వాత ప్రైవేటుగా ట్రంప్‌కు తానిలా చెప్పినట్లు తెలిపారు : ''రష్యాపై ఒత్తిడి తేవటం ద్వారా ఆ పని (శాంతి సాధన) చేయగల శక్తిమంతుడైన వ్యక్తి ప్రపంచంలో మీరొక్కరే''. అయినా ట్రంప్ చలించలేదు.

> **క్షేత్రస్థాయిలో సంభవించే నూతన వాస్తవాలు దౌత్యాన్ని తీర్చిదిద్దుతూ ఉంటాయి. ప్రధానమైన యుద్ధాల్లో (ఉదా. కొరియా లేదా వియత్నాం) కనిపించిన లక్షణం అదే. గత వారాంతంలో రష్యన్ టాంకు డివిజన్ ఈ యుద్ధంలో తొలిసారి డినీపర్ నది దిశలో ద్నిప్రోపెట్రోవ్స్క్ రాష్ట్రంలో ప్రవేశించాయి. ఉత్తర దిక్కున వ్యూహాత్మక నగరమైన సుమీ దిశగా రష్యన్ సైన్యాలు వేగంగా ముందుకెళ్తున్నాయి–ఆ నగరం ఇప్పుడు పోరాట అగ్ర భాగానికి 25 కిలోమీటర్లలో కీవ్ నుంచి 200 కిలోమీటర్లు ఉంది.**

రష్యా ఆయుధాలు, కాల్పుల శక్తితో పోల్చినప్పుడు తమకున్న అసమానతను, రష్యా పెద్ద ఎత్తున మిస్సైల్ దాడులు చేసేగా తమకు జరిగే నష్టాన్ని, తమకున్న సుశిక్షితమైన యోధుల కొరతను ఉక్రేన్, దాని పశ్చిమ దేశాల మద్దతుదారులు గ్రహించినప్పుడు త్వరలోనో, కాస్త ఆలస్యంగానో మొదటి ప్రపంచ యుద్ధంలో జ్వలితమైన పరిస్థితిని వారు ఎదుర్కొంటారు. ఈ నిరాశాజనక పరిస్థితి అసమయుద్ధంలో బరితెగించిన చర్యలకు హేతువవుతుంది. వాషింగ్టన్ పోస్టు కాలమిస్ట్ డేవిడ్ ఇగ్నొటియస్ అమెరికా సెక్యూరిటీ ఎస్టాబ్లిష్‌మెంట్‌కు ఇలా వైర్ చేశాడు: ''ఉక్రెన్ ఇంతకుముందుకన్నా హెచ్చుగా మీ గూఢాచారి సర్వీసులపై ఆధారపడుతుంది... దొంగచాటు సైనిక చర్యలు పోరాట రంగంలో కన్నా 'నీచమైన యుద్ధం'గా విస్తరిస్తాయి. కొందరిని లక్ష్యంగా ఎంచుకుని చంపటం, విద్రోహ చర్యలు, దాడులు వంటివి చోటుచేసుకుంటాయి. చర్చల ఎజెండాను ఆదేశించటానికి ఉక్రేన్ చేబట్టిన సాహసోపేత చర్య ఆపరేషన్ స్పైడర్‌వెబ్. ఇతర సున్నితమైన సైనిక చర్యలేమన్నా జరపబోతున్నారా గూఢచారి వర్గాల్లారా, నాకు చెప్పండి''.

ఆపరేషన్ స్పైడర్‌వెబ్ ఏమి సాధించింది ? సైనిక పరంగా ఏమిలేదు. స్ట్రాటజిక్ బాంబర్ ఏది నష్టపోలేదని, అరడజను విమానాలు మాత్రమే దెబ్బతిన్నాయని రష్యన్‌లు ప్రకటించారు. ప్రపంచ వ్యూహాత్మక సమతౌల్యం ఇంకనూ రష్యాకు వ్యతిరేకంగా మొగ్గలేదు. అమెరికా, రష్యా ఎంతో శ్రమించి చర్చోపచర్చల ద్వారా కుదుర్చుకున్న స్టార్ట్(ఎస్‌టిఎఆర్‌టి) ఒడంబడికను ఉక్రేన్ ఉల్లంఘించటం పట్ల అమెరికాలోని వారితోసహా యుద్ధతంత్ర నిపుణులు ఆశ్చర్యపోయారు, దిగ్భ్రాంతి చెందారు, అణ్వస్త్ర త్రికోణంపై జరిపిన ఈ దాడి ఆ ఒడంబడికను ఉల్లంఘించింది. అణ్వాస్త్రాలను మోసుకెళ్లే బాంబర్లను రెండు అగ్రరాజ్యాలు ఎల్లప్పుడు ఉపగ్రహాలకు కనిపించే రీతిలో బహిరంగ జాగాలో ఉంచాలన్న పరస్పర అవగాహననే అది దెబ్బతీసింది.

పశ్చిమ దేశాల గూఢచారి రియల్‌టైమ్ ఉపగ్రహ డేటా నైపుణ్యం లేకుండా ఉక్రెన్ అతి సున్నితమైన దాడి చేయగలిగిందంటే నమ్మశక్యం కాదు. 11 కాలనిర్ణయ మండలాలకు విస్తరించిన రష్యాపై గణాంకసహిత కచ్చితత్వంతో ఉక్రేన్ దాడులు చేసింది.

ఇవి వినాశభూయిష్టమైన కాలాలు. ప్రచ్ఛన్న యుద్ధ కాలంనాటి ఆయుధ నియంత్రణ ఒడంబడికల నుంచి ముఖ్యంగా అత్యంత కీలకమైన మధ్యంతర శ్రేణి అణ్వస్త్రాల ఒడంబడిక నుంచి 1987లో అమెరికా ఉపసంహరించుకుంది. ఉక్రెన్‌పై పరిష్కారం జరగకుండా కొత్తగా సంప్రదింపులు ప్రారంభం కావటం అసాధ్యం. ఇదిలావుండగా, యూరప్ పునర్‌ఆయుధీకరణ ఆవిర్భవిస్తున్న వాస్త వం. బైడెన్ ప్రభుత్వం అదిరించి బెదిరించి ఫిన్‌లాండ్ నాటో కూటమిలో చేరేటట్లు చేశాక నాటోతో రష్యా సరిహద్దు రెట్టింపు అయింది. నోర్డిక్ బాల్టిక్ యాక్సిస్ వంటి నాటో ఉప గ్రూపింగ్‌లు రష్యా ఉత్తర ఆర్కిటిక్ ప్రాంతంలో పుట్టుకొస్తున్నాయి. వాటి మిలటరీ సామర్థ్యం చాలా ఎక్కువ. మాస్కోపట్ల శత్రుపూరిత దృక్పథాలు కూడా గాఢంగా ఉన్నాయి.

> **అమెరికా వచ్చే సంవత్సరం జర్మనీలో మధ్యంతర శ్రేణి మిస్సైళ్లను కొత్తగా పెట్టబోతుంది. అణ్వస్త్ర మారణహోమం అవకాశాలు, వెంద్రుకవాసి తేడాతో హెచ్చరికల కాలాలు తిరిగివస్తున్నాయనడానికి ఇవి దృష్టాంతాలు. ఆ మిస్సిలీలపై అణు శీర్షాలను ఉంచాలన్న రాజకీయ ఒత్తిడి అపారం. జర్మనీలోని కొత్త మితవాద నాయకత్వం తమ సొంత అణ్వాయుధాల గూర్చి ఆలోచిస్తున్నది! ఫ్రాన్స్, బ్రిటన్‌ల నుంచి అణ్వాస్త్రాలు తెచ్చుకునే విషయమై వారితో చర్చలు జరపాలని అనుకుంటున్నామని ఛాన్సలర్ మెర్జ్ అధికారింగానే చెప్పారు.**

యూరోపియన్/యురాసియన్ భద్రత విషయంలో అటువంటి జటిలమైన నేపథ్యంలో, ఆపరేషన్ స్పైడర్‌వెబ్‌కు పుతిన్ పూర్తి స్థాయి ప్రతిస్పందన ఆవిష్కృతమవుతుంది. దౌత్య చక్రభ్రమణంలో రష్యాకు ఎంతో ప్రాధాన్యం ఉంది. జూన్ 1న ఆపరేషన్‌లో ఎం16(బ్రిటన్ సీక్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ – ఎస్‌ఐఎస్) పాత్ర ఉందని మాస్కో నిర్ధారణకు వచ్చింది. అది రష్యా అణ్వస్త్ర నిరోధక సామర్థ్యాన్ని ఇసుమంతైన తగ్గించలేదు. యుద్ధంలో మిలటరీ సమతౌల్యంపై ప్రభావం చూపలేదు. అందువల్ల పుతిన్ ఒత్తిడి కిందలేదు. రష్యా గతంలో కూడా స్ట్రాటజిక్ బాంబర్లను రిపేరు చేసుకుంది. అయితే శాంతి చర్చలను దెబ్బతీయడానికి పశ్చిమ గూఢచారి సంస్థ చేసిన అటువంటి నీచమైన ప్రయత్నం పట్ల ఆయన రగిలిపోతున్నాడు.

రష్యన్ అగ్రశేణి పండితుడు ఫ్యోదోర్ లుఖ్యానోవ్ ప్రభుత్వ దినపత్రిక రూసియాస్కయ గజెటాలో విశ్లేషణ సందేహానికి తావులేనిది. ''ఆదివారం నాటి దాడులకు రష్యా నుంచి ప్రతిస్పందన అనివార్యం. దాని మోతాదు ఉక్రేన్ దాడుల స్థాయికి సమానంగా ఉంటుంది. ముఖ్యంగా, ఈ ప్రతిస్పందన కేవలం కీవ్(ఉక్రేన్ రాజధాని)పైన ఎక్కుపెట్టబడదు. అందుకు సంబంధించిన పక్షాలన్నిటికీ అమెరికా, పశ్చిమ యూరప్ సహా సందేశంగా ఉంటుంది. రష్యా ప్రతిస్పందన ఉక్రేన్‌తో వివాదం బహుముఖ స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది.''

అంతిమ విశ్లేషణలో, భవిష్యత్ పరిష్కారం నియమాలపై ప్రాథమిక ఒప్పందం లేకుండా పోరాట విరమణ సాధ్యం కాదని పుతిన్ వైఖరి సరైనదని తేలింది. ఈలోపు, మిలటరీ శక్తి క్షేత్రస్థాయిలో సృష్టించే నూతన వాస్తవికతలు కీలకమైన సంప్రదింపుల పరికరాలుగా ఉం టాయి. 'అల్టిమేటమ్ కూడదు, కృతిమమైన గడువులు వద్దు, సంభాషణను జాగ్రత్తగా రూపొందించిన దృక్పథం అవసరం' అన్న రష్యా షరతుల ప్రకారం ఇంతవరకు చర్చలు జరిగాయి. అందువల్ల ఈ క్రమం కొనసాగాలి. ఇందులో కీలకపాత్రధారి అయిన ట్రంప్ కూడా చర్చలు కోరుకుంటున్నారు. యూరోపియన్ భద్రత స్వరూపాన్ని రూపొందించే సంభాషణలు ఇంకనూ ప్రారంభం కావలసి ఉంది. ''వివాదం మూల కారణాలను కూడా పరిష్కరించాలి.'' పరస్పర నిభాయింపు శక్తిని పరీక్షించుకునే యుద్ధం క్షేత్రస్థాయిలో మార్పు చెందే పరిస్థితులు ఎంతటి మొండివైఖరులనైనా మెత్తబరుస్తాయి.

ఇరాన్‌తో అణుశక్తి ఒప్పందం ట్రంప్‌కు విదేశాంగ విధాన ప్రాధాన్యత. దానిపై ఇరాన్‌తో మధ్యవర్తిత్వం నెరపటానికి పుతిన్‌ను ఆహ్వానించటం ద్వారా ట్రంప్ ఆయనతో సంబంధాలు కలిగి ఉండాలన్న తన అభిప్రాయాన్ని సంకేతప్రాయంగా తెలియజేశారు. పుతిన్ అందుకు అంగీకరించాడు. వచ్చే వారాల్లో టెహరాన్ వెళ్లనున్నాడు.


ఇతర సంకేతాలు కూడా ఉన్నాయి. రష్యా వెన్నువిరిచే ఆంక్షలు విధించాలని కోరుతున్న సెనేటర్ లిండ్సే గ్రహం బిల్లుపై నెమ్మది పాటించాలని ట్రంప్ తమ శాసనకర్తలకు సంకేతాలిస్తున్నట్టు తెలుస్తున్నది. జూన్ 15–17 తేదీల్లో కెనడాలో జి.7 అగ్రనాయక సమావేశం తదుపరి ప్రకటన తీవ్రతను ట్రంప్ తగ్గించే అవకాశం ఉంది. హేగ్‌లో నాటో అగ్రనాయక సమావేశం (జులై 24–25) తమ ఎజెండాలో ఉక్రేన్ సంబంధ భాగాన్ని కుదిస్తున్నది.

యూరోపియన్‌లు రగిలిపోతున్నారు. ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యూల్ మాక్రాన్ జి.7 సమావేశానికి వెళుతూ జూన్ 15న గ్రీన్‌లాండ్‌ను సందర్శించి తన ఆగ్రహాన్ని వెళ్లగక్కనున్నారు. గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామన్న ట్రంప్ వైఖరికి నిరసనగా మాక్రాన్ ఆ భూ ఖండానికి తోడ్పాటు ప్రకటిస్తారన్నమాట!

(ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యంతో)

# డిజిటల్ బజార్...
# అబద్ధాల పుట్ట, మోసాలలో దిట్ట!

మన అరచేతిలో ఇమిడిపోయిన డిజిటల్ ప్రపంచం అపారమైన సౌలభ్యాన్ని అందిస్తున్నది. ఇంటిపట్టునే కూర్చుని, వర్చువల్ దుకాణాలను పలకరించవచ్చు, ధరలు పోల్చవచ్చు, వస్తువులు క్షణాల్లో గుమ్మం ముందుకు వచ్చి వాలిపోతాయి. ఈకామర్స్ మన జీవితాలను ఊహించనంతగా మార్చేసింది. అయితే, ఈ తక్షణ సంతృప్తి, అనంతమైన ఎంపికల వెనుక ఒక క్లిష్టమైన కథనం దాగి ఉంది. ఇక్కడ నిజమైన విలువకు, మోసపూరిత వంచనకు మధ్య తేడా అస్పష్టంగా మారుతుంది. ఈ సవాలును దృష్టిలో ఉంచుకునే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) ఇటీవల ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ఈకామర్స్ ప్లాట్‌ఫామ్‌లు మూడు నెలల్లోపు తమ ప్రకటనలను, వెబ్‌సైట్ డిజైన్‌లను స్వయంగా తనిఖీ చేసుకుని, అందులో ఉన్న మోసపూరిత 'డార్క్ ప్యాటర్న్‌లను' తొలగించాలని సూచించింది. మన డిజిటల్ కొనుగోలు అనుభవంలో పారదర్శకత, విశ్వసనీయత ఎంత అవసరమో ఈ చర్య కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది.




మన తెరలపై మెరిసే వ్యక్తిగతీకరించిన ప్రకటనలు మొదట చూసినప్పుడు ఏదో మాయలా అనిపిస్తాయి. 'నేను ఇప్పుడే కొత్త గ్యాడ్జెట్ గురించి ఆలోచిస్తున్నానని వీళ్లకెలా తెలిసింది?' అనిపిస్తుంది. ఈ ఖచ్చితత్వం వెనుక, మన బ్రౌజింగ్ అలవాట్లను, కొనుగోళ్ళను, కనీసం మనం వెతికిన పదాలను కూడా నిశితంగా విశ్లేషించే అధునాతన అల్గారిథమ్‌ల శ్రమ దాగి ఉంది. ఈ వ్యక్తిగతీకరణ నిజంగా పారదర్శకంగా, నైతికంగా జరిగినప్పుడు, ఇది మన కొనుగోలు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది, మనకు కావాల్సిన వస్తువులను మన ముందుకు తీసుకువచ్చి, సమయాన్ని ఆదా చేస్తుంది. ఇది డిజిటల్ యుగం అందించిన నిజమైన సౌలభ్యం. అంతేకాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ధరలను పోల్చడం సులభతరం చేస్తాయి, ఆకర్షణీయమైన ఆఫర్‌లు, డిస్కౌంట్‌లు అందిస్తాయి. ఇవి నిజంగా వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, ఈ అల్గారిథమ్‌ల నృత్యం ఒక్కోసారి మోసపూరిత వ్యూహాల లోతులకు నెట్టివేయగలదు. ఉదాహరణకు, మనం చూసే 'పరిమిత కాల ఆఫర్‌లు' ఎప్పటికీ ముగియవు, లేదా ఐదు నక్షత్రాల రేటింగ్‌లతో మెరిసిపోయే వస్తువులు సహజత్వం లేకుండా కనిపిస్తాయి. ఇక్కడే డిజిటల్ దుకాణ వీధి తన మోసపూరిత కోణాన్ని బయటపెడుతుంది. నిపుణులు 'డార్క్ ప్యాటర్న్‌లు' అని పిలిచే సూక్ష్మ మైన, తరచుగా నమ్మశక్యం కాని డిజైన్ ఎంపికలను ఉపయోగించి మనల్ని తెలియకుండానే కొన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి.

డిజిటల్ ప్రపంచం ఎంత గొప్పదైనప్పటికీ, అది అబద్ధాలకు, మోసపూరిత పద్ధతులకు నిలయం. ఇవి తరచుగా 'డార్క్ ప్యాటర్న్‌లు' లేదా తప్పుదోవ పట్టించే ప్రకటనల రూపంలో వస్తుంటాయి. ఉదాహరణకు, మీరు చూడకుండానే కార్ట్‌లో అదనపు వస్తువులు చేర్చడం (బాస్కెట్ స్నీకింగ్), లేదా మీ నిర్ణయాన్ని మార్చడానికి అపరాధభావంతో కూడిన భాషను ఉపయోగించడం (కన్ఫర్మ్ షేమింగ్) వంటివి సర్వసాధారణం. ఉత్పత్తుల లక్షణాలను అతిశయోక్తిగా చెప్పడం లేదా మార్చిన చిత్రాలను ఉపయోగించి తప్పుదోవ పట్టించే ఉత్పత్తి క్లెయిమ్‌లు కూడా మనం తరచుగా చూస్తుంటాం. అలాగే, కృత్రిమంగా సానుకూల అభిప్రాయాలను సృష్టించి, నకిలీ సమీక్షలు, టెస్టిమోనియల్స్ ద్వారా కొనుగోలుదారులను మోసగించడం జరుగుతుంది.

మరో సాధారణ పద్ధతి దాగి ఉన్న రుసుములు లేదా డ్రిప్ ప్రైసింగ్, ఇక్కడ ప్రారంభ ధర తక్కువగా చూపించి చెల్లింపు దశలో షిప్పింగ్ లేదా ప్రాసెసింగ్ ఛార్జీలు వంటి అదనపు రుసుములు జోడిస్తారు. 'చివరికి 2 వస్తువులు మాత్రమే!'లేదా పరిమిత కాల ఆఫర్!' వంటి ప్రకటనలతో తప్పుడు ఆవశ్యకత లేదా కొరతను సృష్టించి వినియోగదారులను తొందరపాటు కొనుగోళ్లకు ప్రేరేపిస్తారు. సబ్‌స్క్రిప్షన్ ట్రాప్‌లు కూడా ఒక పెద్ద సమస్య. ఇక్కడ ఉచిత ట్రయల్ తర్వాత సబ్‌స్క్రిప్షన్‌లను రద్దు చేయడం కష్టం. కొన్నిసార్లు తక్కువ ధర వస్తువును ప్రకటించి అది అందుబాటులో లేదని చెప్పి ఖరీదైన ప్రత్యామ్నాయాన్ని అంటగట్టే బైట్‌అండ్‌స్విచ్ పద్ధతులు కూడా ఉన్నాయి. చివరగా డబ్బు తీసుకుని చేసే ప్రమోషన్లను నిజమైన సిఫార్సులుగా చూపించే ప్రకటించని ఎండార్స్‌మెంట్లు కూడా వినియోగదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తాయి.

**మన జాగరూకతే మన బలమైన కవచం:**
ఈకామర్స్ ప్రకటనల ప్రపంచం ఒక రెండు అంచుల కత్తి లాంటిది. ఇది అపారమైన ప్రయోజనాలు, సౌలభ్యాన్ని అందిస్తున్నప్పటికీ, మోసపూరిత పద్ధతులకు కూడా ఒక నిలయం. సిసిపిఎ క్రియాశీల వైఖరి, ఇటీవలి సలహా వంటి వాటితో భారతదేశంలోని నియంత్రణ సంస్థలు సమగ్రమైన నిబంధనలను ఏర్పాటు చేయడానికి, కఠినమైన చర్యలు తీసుకోవడానికి చురుకుగా కృషి చేస్తున్నాయి. వారి లక్ష్యం మరింత పారదర్శకమైన, నమ్మదగిన డిజిటల్ మార్కెట్ ప్లేస్‌ను ప్రోత్సహించడం, ప్లాట్‌ఫామ్‌లను జవాబుదారీగా చేయడం, స్వీయనియంత్రణను ప్రోత్సహించడంపై దృష్టి ఎక్కువగా ఉంది. వినియోగదారులుగా, ఈ నిరంతరం మారుతున్న డిజిటల్ దుకాణ వీధిలో మన జాగరూకతే మన బలమైన కవచం.

– జనక మోహన రావు దుంగ
8247045230

# అమెరికా – చైనా వాణిజ్య ఒప్పందం దిశగా..

నిత్యా చక్రవర్తి




యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా – పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఉన్నతస్థాయి ప్రతినిధులు లండన్‌లో రెండు రోజుల పాటు జరిగిన చర్చల్లో ఇరుదేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను నిలకడగా మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించటం మంచి పరిణామం. అధ్యక్షుడు ట్రంప్, అధ్యక్షుడు షి జిన్‌పింగ్ మధ్య జూన్ 5న జరిగిన టెలిఫోన్ సంభాషణల్లో అంగీకరించిన మార్గదర్శకాలు ప్రాతిపదికన ఈ లండన్ చర్చలు జరిగాయి. తొలిదఫా చర్చలు క్రితం నెలలో జెనీవాలో జరిగాయి. జెనీవా సమావేశం తర్వాత అక్కడ అంగీకరించిన అనేక అంశాలను అమెరికా ఏజెన్సీలు ఉల్లంఘిస్తున్నాయని, జెనీవా అవగాహనను అమలుచేయటానికి అది ప్రతిబంధకమవుతోందని చైనా అధ్యక్షుని కార్యాలయం అమెరికా అధ్యక్షుని కార్యాలయానికి అనేక ఫిర్యాదులు చేసింది. చివరకు ట్రంప్ నేరుగా జిన్‌పింగ్‌కు ఫోన్ చేసి జూన్ 9,10 తేదీల్లో లండన్ చర్చలకు మార్గకాలు నిర్దేశించారు. ఆ ప్రకారం జరిగిన లండన్ చర్చలు త్వరలో జరిగే తదుపరి దఫా చర్చలకు మార్గం సుగమం చేశాయి. చర్చించే రంగాలు విస్తృతంగా ఉన్నాయి. అంశాలు ఇంకా ఎంతో ఎక్కువ. పరిపూర్ణ ఒప్పందానికి రావటానికి మరెన్నో దఫాలు చర్చలు అవసరమవుతాయని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ ప్రభు త్వం సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోరుకుంటున్నది. సుంకాల సమస్య చైనాలోని అమెరికా కంపెనీలకు సవాళ్లు విసురుతున్నప్పటికీ, అత్యధిక కంపెనీలు చైనా నుండి వెళ్లిపోవాలని గానీ, తమ ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు మార్చాలని గానీ, కోరుకోవడంలేదని చైనాలోని అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ విడుదల చేసిన తాజా సర్వే తెలుపుతున్నది. 2025లో తొలి మాసాల వాణిజ్య డేటాను చైనా సోమవారం విడుదల చేసింది. చైనా మొత్తం సరుకుల దిగుమతులు, ఎగుమతులు యువాన్ లెక్కల్లో 17.94 ట్రిలియన్ యువాన్ (డాలర్లలో 2.5 ట్రిలియన్) (ట్రిలియన్ = లక్షల కోట్లు)లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం కన్నా 2.5శాతం ఎక్కువ. ప్రపంచ వాణిజ్యంలో ఏకపక్ష ఆధిక్య ధోరణి (ట్రంప్) వల్ల ప్రతికూలతలు ఎదురైనప్పటికీ, సరఫరాలు, పరిశ్రమ గొలుసుల్లో చైనా నిభాయింపుశక్తిని విదేశీ వాణిజ్యంలో వృద్ధి కొనసాగుతూ వుండటం వక్కాణిస్తున్నది. ఈ ఐదు మాసాల్లో చైనా–అమెరికా వాణిజ్యం అంతకు ముందు సంవత్సరంతో పోల్చితే 8.1 శాతం అనగా 1.72 ట్రిలియన్ యువాన్‌లకు తగ్గింది. పరస్పర సుంకాలను గణనీయంగా తగ్గించుకోవాలని జెనీవా చర్చల్లో అంగీకరించినప్పటికీ చైనా సరుకులపై అమెరికా విధిస్తున్న సుంకాలు హెచ్చుగా ఉన్నా యి. దాంతో చైనా విదేశీ వాణిజ్య కంపెనీలు అమెరికాపై ఆధారపడటం తగ్గించుకుని ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషిస్తున్నాయి. అమెరికా–చైనా మధ్య వాణిజ్య సంబంధం గణనీయం. అమెరికాకు చైనా ఒక ప్రధాన వాణిజ్య భాగస్వామి. 2024లో, ఇరుదేశాల మధ్య వాణిజ్యం 582.4 బిలియన్ డాలర్లకు చేరింది. అందులో చైనాకు అమెరికా నుంచి దిగుమతులు 143.5 బిలియన్ డాలర్లు, కాగా చైనా నుంచి దిగుమతుల విలువ 438.9 బిలియన్ డాలర్లు. అంటే అమెరికా వాణిజ్యలోటు 295.4 బిలియన్ డాలర్లు. యుఎస్–ఐయు సంబంధాల్లో ప్రస్తుత ఘర్షణలను ఉపయోగించుకుని చైనా యూరోపియన్ యూనియన్‌ను ఆకర్షించటానికి ప్రత్యేకించి ప్రయత్నాలు చేయటం ఆసక్తిదాయకం. అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న ఏకపక్ష ఆదేశిక ధోరణికి వ్యతిరేకంగా, బహుళపక్ష వాణిజ్య సమర్థకురాలిగా, డబ్ల్యుటిఒ నియమాలను పాటించే దేశంగా చైనాను ముందుకు తేవటం దీని ఉద్దేశం.

అయితే చైనా–యూరప్ సంబంధాల్లో కూడా అనేక ఎదురుదెబ్బలున్నాయి. తమ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌లో చైనా వైద్య పరికరాల సంస్థలు పాల్గొనటాన్ని ఇయు ఈ నెలలోనే పరిమితంచేసింది. యూరప్‌లో ఇటీవల చైనా వ్యతిరేక ప్రచారం పెరిగింది. 'చైనా గూఢచర్యం' కేసు, హ్యూయిలాబీయింగ్ ఆరోపణలు, చైనా తమపై సైబర్ దాడి చేస్తోందని చెక్‌రిపబ్లిక్ బహిరంగంగా ఆరోపించటం, ఇయు, నాటో కూడా అటువంటి ఆరోపణలే చేయటం వంటి ఘటనలు జరిగాయి. యూరప్‌లో పెద్దఎత్తున కరెంటు కోతల తదుపరి చైనాలో ఉత్పత్తి అయిన సోలార్ ఇన్వర్టర్‌లను ఉపయోగించటాన్ని సైబర్ సెక్యూరిటీ రిస్క్ కాదా అని కొందరు ప్రశ్నించారు.

> **కాగా, ఇటీవలకాలంలో చైనా, యూరప్ మధ్య దౌత్యసంభాషణలు ముమ్మరమైనాయి. అధ్యక్షుడు షి జిన్‌పింగ్ ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యూల్ మాక్రాన్, జర్మన్ చాన్సలర్ మెర్జ్‌తో సంభాషించారు. మంత్రులు, అధికారుల స్థాయిలో కూడా సంభాషణలు జరిగాయి. పరస్పర ఆదాన్రపదానాలపై ఆంక్షలను ఇరుపక్షాలు ఏకకాలంలో, సంపూర్ణంగా ఎత్తివేయాలని యూరోపియన్ పార్లమెంట్, చైనా నిర్ణయించాయి. యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సుల వెన్ డెర్ లెయెన్ జులైలో చైనా సందర్శించనున్నారు.**

అనూహ్యమైన ఆటుపోటులున్నప్పటికీ సహకారం, పరస్పర భాగస్వామ్యాలు సాధ్యమేనని చైనా భావిస్తున్నది. దౌత్యసంబంధాలు ఏర్పరుచుకున్న గత 50 ఏళ్లలో చైనా, ఇయుల మధ్య వాణిజ్యం 2.4 బిలియన్‌ల నుంచి 785.8 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందింది. జటిలమైన ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో చైనా–ఇయు సంబంధాలకు ఇతోధిక వ్యూహాత్మక ప్రాముఖ్యత, ప్రపంచంపై ప్రభావం ఉన్నాయి.



# రైల్వే ఆధునీకతతో పాటుగా కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలి

లేఖ

మన రైల్వేలు దేశ పౌరుల ఇంద్ర వాహనం కానీ తరచుగా ఇటీవల ప్రమాదాలు జరుగుతుండడం వలన రైల్వే ప్రయాణం అంటే భయభ్రాంతులను కలుగుచున్నవి. మొన్న ముంబైలో జరిగిన లోకల్ రైళ్ల ప్రమాదంలో ప్రయాణికులు చనిపోవడం అత్యంత విషాదకరమైన సంఘటన. రెండు రైళ్ల ప్రయాణికుల సంచులు ఒకదానికి ఒకటి తగిలి ప్రయాణికులు కింద పడి దుర్మరణం చెందడం భారత రైల్వే చరిత్రలో బహుశా మొదటిసారి కావచ్చు! గతంలో ప్రమాదాలు రైళ్ల పట్టాలు తప్పడం ఒకదానికి ఒకటి ఎదురెదురుగా/వెనుక నుండి వచ్చి ఢీకొనడం వరదల వలన పట్టాలు కొట్టుకొని పోవడం వలన విద్రోహ చర్యల ద్వారా జరిగేవి. కానీ ఇటీవల జరిగిన న్యూ ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల తొక్కిసలాట ముంబయి లోకల్ ట్రైన్‌లలో ప్రమాదాలు రైల్వే శాఖ నిర్లక్ష్యం ముందస్తు ప్రణాళికలు లేకపోవడం అవగాహన రాహిత్యం వలన జరిగినవి. ప్రయాణికుల రైళ్ళు పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టు విస్తరించడం లేదు. ప్యాసింజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చడం కొన్ని స్టేషన్లలో ఉన్న హాల్ట్‌లను ఎత్తివేయడం జరుగుతున్న కథ రైల్వేశాఖలోని ప్రతి రంగంలో కూడా అధునాతన సాంకేతికతో ఆధునికరిస్తున్నారు. చాలావరకు రైల్వేస్టేషన్లను సుందరంగా మనోహరంగా తీర్చిదిద్దుతున్నారు. మౌలిక వసతులు ఆకర్షణీయమైన రీతిలో అంతర్జాతీయ సాంకేతిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నారు. ఇది చాలా హర్షించదగ్గ విషయం కానీ వీటిని ఉపయోగించే ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అత్యంత శరవేగంతో నడిచే రైళ్లు ప్రవేశపెట్టుటపై చూపించే శ్రద్ధ ఆసక్తి సామాన్య ప్యాసింజర్ రైళ్ల విషయంలో నిర్లిప్తత కనబరుస్తారు. చార్జీలు కూడా విపరీతంగా పెంచినారు. ఒక్క మాటలో చెప్పాలంటే రైల్వే ప్రయాణం అంటే కరెంట్ షాక్ కలిగించే రీతిలో ఉంటున్నది. టాయిలెట్స్ శుభ్రంగా ఉండడం లేదు. స్లీపర్ బోగిల సంఖ్య తక్కువగా ఉంటుంది. జనరల్ బోగిల సీట్లు సంఖ్యల సామర్థ్యం మించి టికెట్లు జారీ చేస్తున్నారు. ఫలితంగా ప్రయాణికులు కిక్కిరిసి అతి కష్టంతో ప్రయాణం సాగించవలసి వస్తున్నది. అధునాతన సాంకేతికతో కూడిన పట్టాలను సంబంధిత వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నారు. అందువలన ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలి. ప్రపంచ స్థాయిలో రైల్వే స్టేషన్లను తీర్చిదిద్దుతున్నారు. కానీ రిజర్వేషన్ బోగీలో మిడిల్ బెర్త్‌లను ఇంకా కొనసాగించడం విస్మయం కలిగిస్తున్నది. ఆధునీకరించిన స్టేషన్ల సముదాయాల వలన రైల్వేశాఖకు ఆదాయం విస్తృత స్థాయిలో లభిస్తుంది. ఇదే స్థాయిలో సగటు ప్రజల జీవన సామర్థ్యం దృష్టిలో ఉంచుకొని అన్ని రైళ్ల తరగతుల టికెట్ ధరలు నిర్ణయించాలి. కొత్త ప్యాసింజర్/ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రవేశపెట్టి ప్రజలకు అవసరం ఉన్న స్టేషన్లలో హాల్ట్‌లను కొనసాగించాలి, కొత్తగా ఏర్పరచాలి. ప్రజలు సుఖసంతోషాలతో రైలు ప్రయాణం చేయుటకు వీలు కల్పించి భారతీయ రైల్వేను ప్రపంచ పటంలో ఆదర్శవంతమైన వ్యవస్థగా నిలపాలి.

– దండంరాజు రాంచందర్ రావు
9849592958



# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## నిలకడగా సోనియాగాంధీ ఆరోగ్యం



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆరోగ్యం మెరుగుపడుతోంది. అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రివర్గాలు తెలిపాయి. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలోని గ్యాస్ట్రో విభాగంలో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. ఈనెల 9న సోనియా ఇదే ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కొన్నిరోజుల క్రితం సిమ్లా పర్యటనలో ఉన్న ఆమెకు రక్తపోటు ఎక్కువకావడంతో అక్కడ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే.

# పర్యాటకులు తెలియక వెళ్లారు

### వంతెన కూలిన ఘటనపై మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్



**ముంబయి :** మహారాష్ట్రలోని ఇంద్రాయణి నదిపై వంతెన కూలిపోయిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఆ వంతెన ప్రమాదకరమని కలెక్టర్ ముందే హెచ్చరించారని తెలిపారు. ఆ హెచ్చరికల తీవ్రత తెలియక పర్యాటకులు వంతెనపైకి వెళ్లి ఉంటారని అన్నారు. సోమవారం ముంబైలో జరిగిన విలేకరుల సమావేశంలో ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఘటన జరగకముందే ఆ వంతెన ప్రమాదకరమని కలెక్టర్ ప్రకటించారు. అక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆ హెచ్చరికల తీవ్రత తెలియక అధిక సంఖ్యలో పర్యాటకులు వంతెన పైకి వెళ్లారు. తుప్పుపట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది.' అని తెలిపారు. అయితే అక్కడ కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది ఫడ్నవీస్ చెప్పారు. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా, ఇంద్రాయణి నదిపై ఇనుప వంతెన కూలిపోయిన ప్రదేశంలో సోమవారం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగించారు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్) సహాయక చర్యలను నిలిపివేసింది. మావల్ తహసీల్‌లోని ఇంద్రాయణి నదిపై 32 ఏళ్ల వంతెన ఆదివారం మధ్యాహ్నం కూలిపోవడంతో నలుగురు మరణించగా, 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. అయితే జిల్లా పరిపాలన ఆదేశాల ప్రకారం అదృశ్యమైన వారందరినీ లెక్కించినందున, గాలింపు చర్యను నిలిపివేస్తున్నట్లు ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారి తెలిపారు. హెచ్చరిక బోర్డును పట్టించుకోని పర్యాటకుల రద్దీ కారణంగా ఇనుప నిర్మాణం కూలిపోయిందని అధికారుల తెలిపారు. పర్యాటకులు, పిక్నిక్‌లకు ప్రసిద్ధి చెందిన కుండమలలో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో వంతెన కూలిపోయినప్పుడు 100 మందికి పైగా ప్రజలు ఉన్నారు. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి, దీని వలన నదికి స్థిరమైన ప్రవాహం లభిస్తుందని అధికారులు తెలిపారు. ఎవరూ ఇంకా తప్పిపోయే అవకాశం లేనప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా, ఎవరైనా ఎక్కడైనా చిక్కుకున్నారా అని స్థానిక రెస్క్యూ గ్రూపులు వన్యజీవ్ రక్షక్ మావల్ సంస్థ, శివదుర్గ్ ట్రెక్కర్ల సహాయంతో గాలింపు చర్యను కొనసాగిస్తున్నామని తలేగావ్ దభాడే పోలీస్ స్టేషన్‌కు చెందిన సీనియర్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రాయన్నవర్ అన్నారు. వంతెన కూలిపోయిన తర్వాత ఐదు మోటార్ సైకిళ్ళు నదిలో పడిపోయాయని, వాహన యజమానులను గుర్తించామని, వారిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన చెప్పారు. ఆదివారం కూడా వంతెన సమీపంలో పోలీసు సిబ్బందిని మోహరించామని అధికారి పేర్కొన్నారు.

# 64 మృతదేహాలు కుటుంబ సభ్యులకు అప్పగింత

### 99 మృతదేహాల గుర్తింపు



**అహ్మదాబాద్ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డిఎన్‌ఎ పరీక్ష ద్వారా ఇప్పటి వరకూ 99 మృతదేహాలను అధికారులు గుర్తించారు. 64 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారంతా ఖేడా, అహ్మదాబాద్, కోట, మహేసానా, భరూచ్, వడోదర, అరవల్లి, ఆనంద్, జునాగఢ్, భావ్‌నగర్, అమ్రేలి, మహిసాగర్, భావ్‌నగర్‌కు చెందిన వారిగా అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రజనీష్ పటేల్ తెలిపారు. గతవారం ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ ఫ్లైట్ అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరిన విమానం విమానం అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో దాదాపు 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరోవైపు విమాన ప్రమాద ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**రూపానీ మృతదేహం అప్పగింత**

గత వారం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ భౌతికకాయాన్ని సోమవారం ఇక్కడి సివిల్ హాస్పిటల్ అధికారులు ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆగస్టు 2016 నుండి సెప్టెంబర్ 2021 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న 68 ఏళ్ల రూపానీ, కొవిడ్ తర్వాత గుజరాత్‌ను క్లిష్టమైన కోలుకునే దశలో నడిపించారు. ఈనెల 12న అహ్మదాబాద్‌లో కూలిపోయిన లండన్‌కు చెందిన ఎయిర్ ఇండియా విమానం ఎఐ 171లో ఉన్న 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఆయన కూడా ఉన్నారు. రూపానీ మృతదేహం గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో డిఎన్‌ఎ నమూనాలను అతని బంధువుల నమూనాలతో సరిపోల్చిన తర్వాత ఆదివారం ఆయన మృతదేహాన్ని గుర్తించారు. సోమవారం ఆయన భౌతికకాయాన్ని వారికి అప్పగించిన సమయంలో ఆయన భార్య అంజలి రూపానీ, ఇతర కుటుంబ సభ్యులతో పాటు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఇతర మంత్రులు కూడా సిటీ సివిల్ ఆసుపత్రికి విచ్చేశారు.

### 14 నెలల కనిష్ఠస్థాయికి

# టోకు ధరల ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ :** దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్ల్యుపిఐ) 14 నెలల కనిష్ఠస్థాయికి క్షీణించింది. మే నెలలో ఆహార వస్తువులు, ఇంధనం ధరలు ప్రజలకు ఊరట కలిగించడంతో టోకు ధరల ద్రవ్యోల్బణం 0.3 శాతానికి తగ్గిపోయిందని డబ్ల్యుపిఐ గణాంకాలు తెలియజేశాయి. టోకుధరల ఆధారిత ద్రవ్యోల్బణం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 0.85 శాతంగా నమోదైంది. గత ఏడాది మే నెలలో మాత్రం 2.74 శాతంగా ఉండేది. ఏడాది తర్వాత ఇప్పుడు ఈ ద్రవ్యోల్బణం కనిష్ఠస్థాయికి చేరింది. కేంద్ర పరిశ్రమల మంత్రిత్వ శాఖ సోమవారంనాడు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మే నెలలో ద్రవ్యోల్బణం సానుకూల పరిస్థితుల్లో తిరుగాడిందని చెప్పారు. డబ్ల్యుపిఐ డేటా ప్రకారం, ఆహార వస్తువులు మే నెలలో 1.56 శాతం మేరకు ప్రతిద్రవ్యోల్బణాన్ని చవిచూశాయి. అంతకుముందునెలలో మాత్రం ఈ ప్రతిద్రవ్యోల్బణం 0.86 శాతంగా నమోదైంది. కూరగాయలు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పప్పుధాన్యాలు ప్రతికూల ద్రవ్యోల్బణాన్ని చవిచూశాయి. కూరగాయల ప్రతిద్రవ్యోల్బణం మే నెలలో 21.62 శాతంగా నమోదుకాగా, ఏప్రిల్ నెలలో ఇదే ప్రతిద్రవ్యోల్బణం 18.26 శాతంగా నమోదైంది. మే నెలలో ఇంధనం, విద్యుత్ కూడా 2.27 శాతం మేరకు ప్రతి ద్రవ్యోల్బణాన్ని చవిచూశాయి. రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధానంగా వినియోగదారుల ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది.

# ఉపాధి హామీ కోతలపై ఖర్గే ధ్వజం

### రోజుకు రూ.400, 150 పనిదినాలు కల్పించాలని డిమాండ్



**న్యూఢిల్లీ :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నాశనం చేయడానికి ప్రయత్నిస్తోందని, ఈ పథకం అమలులో కోతలు విధించడం 'రాజ్యాంగానికి వ్యతిరేక నేరం' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఆయన తన ఎక్స్ ఖాతాలో సోమవారం ఒక నివేదికను పోస్ట్ చేశారు. అందులో 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఖర్చును, దాని వార్షిక కేటాయింపులో తొలిసారి 60 శాతం వద్ద ప్రభుత్వం పరిమితం చేసిందని పేర్కొంది. 'మోదీ ప్రభుత్వం పేదల జీవనాడి అయిన ఉపాధి హామీ పథకాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ ఏడాది మొదటి 6 నెలలకు ఆ పథకాన్ని ఖర్చు పరిమితిని మోదీ ప్రభుత్వం ఇప్పుడు 60శాతంగా నిర్ణయించింది' అని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం పేదల జేబుల నుండి సుమారు రూ. 25,000 కోట్లను లాక్కోవాలని కోరుకుంటున్నందువల్లే ఇలా చేస్తుందా, ఆ సొమ్మును సంవత్సరం చివరిలో డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు తదుపరి ఆర్థిక సంవత్సరంలో విడిగా ఖర్చు చేయాల్సి ఉంటుంది కదా' అని ఖర్గే ప్రశ్నించారు. ఇటీవలి నివేదిక ప్రకారం, కేవలం 7 శాతం కుటుంబాలు మాత్రమే వాగ్దానం చేసిన 100 రోజుల పనిని పొందాయని, ఇది నిజం కాదా అని ఖర్గే నిలదీశారు.'ఆధార్ ఆధారిత చెల్లింపు నిబంధన కారణంగా దాదాపు 7 కోట్ల మంది నమోదిత కార్మికులను ఉపాధి హామీ నుండి ఎందుకు మినహాయించారు? 10 సంవత్సరాలలో మొత్తం బడ్జెట్లో ఈ పథకానికి ఎందుకు తక్కువ కేటాయింపులు జరిగాయి? పేద వ్యతిరేక మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పనివారిని ఎందుకు అణచివేయడానికి కట్టుబడి ఉంది?' అని ఆయన అన్నారు. జాతీయ ఉపాధి హామీపథకం పనివారికి రోజుకు కనీసం రూ. 400 వేతనం నిర్ణయించాలని, సంవత్సరానికి కనీసం 150 రోజులు ఉపాధి ఉండాలనే రెండు డిమాండ్‌లకు తాము కట్టుబడి ఉన్నట్లు ఖర్గే వెల్లడించారు.

# మరో ఎఐ విమానంలో సాంకేతిక లోపం

**ముంబయి :** దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఘటన మరవకముందే.. మరో విమానంలో సాంకేతికలోపం ప్రయాణికులను కలవరపాటుకు గురిచేసింది. హాంకాంగ్ నుంచి ఢిల్లీ వస్తోన్న ఎయిరిండియా విమానంలో ఈ సమస్యను గుర్తించడంతో దాన్ని వెనక్కి మళ్లించారు. ఎయిరిండియా బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్ విమానం ఎఐ 315 విమానం సోమవారం ఉదయం హాంకాంగ్ విమానాశ్రయం నుంచి బయల్దేరింది. మధ్యాహ్నం 12.20 గంటలకు ఇది ఢిల్లీలో ల్యాండ్ అవ్వాల్సి ఉండగా.. మార్గమధ్యంలో విమానంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలట్ ఇన్ కమాండ్ గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలట్లు ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. అదృష్టవశాత్తూ ఈ విమానం హాంకాంగ్ ఎయిర్ పోర్టులోనే సురక్షితంగా దిగింది. ప్రయాణికులందరినీ దించేసి విమానంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. గతవారం అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిపోయి 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదంతో ప్రయాణికులు హడలెత్తిపోతుండగా శని, ఆదివారాల్లో అదే సంస్థకు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో సమస్యలు తలెత్తి ప్రయాణికుల సహనాన్ని పరీక్షించాయి. గువహటి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఏకంగా 18 గంటలు ఆలస్యమైంది. ఇక, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్ నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన విమానంలో విమానంలో ముందే సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో కొన్ని గంటలు ఆలస్యంగా ఈ విమానం గమ్యస్థానాన్ని చేరింది.

# యువతిపై ర్యాపిడో డ్రైవర్ దాడి



**బెంగళూరు :** అనుకున్న సమయానికి గమ్యం చేరేందుకు చాలా మంది ఉబర్, ఓలా, ర్యాపిడో రైడ్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే.. ర్యాపిడో బైక్ బుక్ చేసుకున్న ఓ యువతికి డ్రైవర్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో కోపోద్రిక్తుడైన డ్రైవర్ ఆమెపై దాడికి దిగాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

బెంగళూరులోని ఒక బంగారు ఆభరణాల దుకాణంలో సేల్స్ ఉమెన్‌గా పని చేస్తున్న ఓ యువతి జయనగర్ నుంచి తన గమ్యానికి ర్యాపిడో బైక్ బుక్ చేసింది. ఆమెను బైక్ ఎక్కించుకున్న డ్రైవర్.. యువతిని లొకేషన్‌లో దించాడు. అనంతరం ర్యాష్ డ్రైవింగ్ చేశారంటూ యువతి ఆ వ్యక్తితో వాగ్వాదానికి దిగింది. డబ్బు చెల్లించేందుకు, హెల్మెట్‌ను తిరిగి ఇచ్చేందుకు ఆమె నిరాకరించింది. దీంతో ఇరువురు మధ్య వాగ్వాదం ముదిరింది. అక్కడున్న వారు గొడవను ఆపేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలోనే డ్రైవర్ ఆమె పట్ల దారుణంగా వ్యవహరించాడు. యువతిపై చేయి చేసుకోవడంతో ఆమె నేలపై పడిపోయింది. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారింది. ఒక మహిళపై చేయి చేసుకోవడం తప్పు అని కొందరు యూజర్లు ఆమెకు మద్దతుగా నిలిచారు. కాగా, ఆ మహిళ ఆ రైడర్ అతివేగంగా వాహనం నడుపుతున్నాడని, సిగ్నల్స్ దాటవేస్తున్నాడని ఆ మహిళ ఆరోపించింది. ఆమె అతన్ని ప్రశ్నించినప్పుడు, వారి మధ్య వాగ్వాదం చెలరేగిందని, అతను ఆమెను చెంపదెబ్బ కొట్టాడని ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఆ మహిళను ఒప్పించినప్పటికీ, ఆమె ఫిర్యాదు ఇవ్వడానికి నిరాకరించింది. అయితే, ఈ విషయంలో పోలీసులు నాన్‌కాగ్నిజబుల్ రిపోర్ట్ (ఎన్‌సిఆర్) దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టడానికి వీలుగా ఫిర్యాదు ఇవ్వాలని ఆమెకు నోటీసు కూడా పంపామని ఆయన అన్నారు. 'ఈ విషయంలో ఆ మహిళ ఎటువంటి ఫిర్యాదు చేయలేదు. కాబట్టి, ఈ విషయంలో మేము నాన్‌కాగ్నిజబుల్ రిపోర్ట్ దాఖలు చేశాము. ఈ విషయంలో రైడర్‌ను విచారించారు. చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటాము''అని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సౌత్) లోకేష్ బి జగలసర్ అన్నారు.

# కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది

### కేంద్రం జనాభా గణన నోటిఫికేషన్‌పై జైరాం రమేశ్ వ్యాఖ్యలు..!



**న్యూఢిల్లీ :** జనాభా లెక్కలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ పేలవంగా ఉందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. జనాభా లెక్కల్లో కుల గణన చేర్చడంలో కేంద్రం మౌనంగా ఉందని విమర్శించింది. ఇది ప్రభుత్వం మరో యూటర్న్ కాదా? అని ప్రశ్నించింది. కుల గణను మాత్రమే కాకుండా కులాల వారీగా సామాజిక, ఆర్థిక పారామితులపై వివరణాత్మక డేటా తెలిసేలా తెలంగాణ మోడల్‌ను అనుసరించాలని సూచించింది. 2026–27లో జరుగనున్న జనాభా లెక్కలకు సంబంధించి గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ తరహాలోనే ఉందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. జనాభా లెక్కల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేశారని, కానీ, ఇది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుందని విమర్శించారు. 2025 ఏప్రిల్ 30న జారీ చేసిన నోటిఫికేషన్‌ను పునరుద్ఘాటించిందన్నారు. జాతీయ కాంగ్రెస్ డిమాండ్, ఒత్తిడి కారణంగా ప్రధానమంత్రి కుల గణన డిమాండ్‌కు తలొగ్గారని.. డిమాండ్ చేసిన కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్‌గా పిలిచారని విమర్శించారు. కేంద్రమే కుల గణన చేస్తామని ప్రకటించిందని.. తాజా నోటిఫికేషన్‌లో కుల గణన గురించి ప్రస్తావించలేదన్నారు. జనాభా లెక్కల్లో తెలంగాణ నమూనాను స్వీకరించాలని జాతీయ కాంగ్రెస్ స్పష్టమైన అభిప్రాయంతో ఉందన్నారు. కుల గణన మాత్రమే కాకుండా.. కులాల వారీగా సామాజిక, ఆర్థిక పరిస్థితికి సంబంధించి వివరణాత్మక సమాచారం సేకరించాలన్నారు. తెలంగాణలో జరిగిన కుల గణనలో 56 ప్రశ్నలు అడిగారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. 56 అంగుళాల ఛాతీ ఉందని చెప్పుకునే వ్యక్తికి 16వ జనాభా లెక్కల్లో 56 ప్రశ్నలు అడిగేంత అవగాహన.. ధైర్యం ఉందా? అనేది ప్రశ్న అన్నారు. కేంద్రం ఈ రోజు జారీ చేసిన నోటిఫికేషన్‌లో కొత్తగా ఏముందని ప్రశ్నించారు. జమ్ముకశ్మీర్, హిమాచల్, ఉత్తరాఖండ్‌లలో 2026 అక్టోబర్‌లో, భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో 2027 మార్చిలో జనాభా లెక్కలు జరుగుతాయని అందులో ఉందని.. జనాభాలెక్కల గురించి మాత్రమే ఉందని.. కులం గురించి ఎందుకు ప్రస్తావించలేదు.. దానిలో కులం గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.. ఎన్ని ప్రశ్నలు ఉంటాయి.. అది కేవలం లెక్కింపు అవుతుందా? లేదంటే సామాజిక, ఆర్థిక పరిస్థితిపై ప్రశ్నలు ఉంటాయా? అన్నదానిపై ఏమీ సమాచారం లేదన్నారు. ముఖ్యాంశాల్లో నిలిచేందుకే నోటిఫికేషన్ జారీ చేశారని.. కుల గణనలో తెలంగాణ మోడల్‌ను జాతీయ స్థాయిలో అనుసరించాలని ఒత్తిడి తెస్తామన్నారు.

### ఇరాన్‌లో భారత విద్యార్థుల భద్రతపై

# దౌత్యకార్యాలయం పర్యవేక్షణ

న్యూఢిల్లీ : ఇరాన్‌లో చదువుకుంటున్న భారత విద్యార్థుల భద్రత విషయంపై మనదేశ దౌత్యకార్యాలయం నిరంతరం పర్యవేక్షణ చేస్తోంది. కొన్ని సందర్భాలలో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయాన్ని కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నది. ''టెహ్రాన్‌లో ఉన్న భారతదేశ దౌత్యకార్యాలయం అక్కడ చదువుకుంటున్న మనదేశ విద్యార్థుల భద్రత గురించి చాలా నిశితంగా పరిశీలన చేస్తోంది.
అక్కడి పరిస్థితులను, భారత విద్యార్థులను సురక్షిత ప్రదేశానికి చేర్చే విషయంపైన పరిశీలన చేస్తున్నది'' అని విదేశాంగమంత్రిత్వశాఖ సోమవారంనాడు ఒక ప్రకటన చేసింది. ఇరాన్‌లోనే ఏదైనా సురక్షిత ప్రదేశం ఉంటే అక్కడకు భారత విద్యార్థులను తరలించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ప్రతికూల పరిస్థితులు ఎదురైతే భారత విద్యార్థులు చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని, అవసరం లేకుండా బయటకు రావొద్దని ఇళ్ళల్లోనే ఉండాలని కోరింది.


**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 768 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman.
.........**DISPUTANT**

VERSUS

**Mr. Lalu Maloth & Others**

To
1. Lalu Maloth, S/o.Ragya, HNo. 5-61, Harilal Thanda, Sarvaram, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District - 507120, Mobile No. 9010086197
2. Ashok, s/o. Balu, HNo. 3-42, Line Thanda, Kalavarigudem, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District - 507120, Mobile No. 8008109089
3. Guguloth Madhu, s/o. Balu, H No. 3-42, Line Thanda, Kalavarigudem, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District - 507120, Mobile No. 9701740588
4. Maloth Gopi, s/o. Ramdas, H No. 740/2, Gopa Thanda, Sarvaram, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District - 507120, Mobile No. 772660868
5. Banoth Rama Krishna, s/o. Hariya, H No. 2-47, Giddavarigudem Thanda, Kothagudem, Bhadradri Kothagudem District - 507112, Mobile No. 9908773684

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 11,99,600/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 769 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman,
.........**DISPUTANT**

VERSUS

**Mr. Devaraj Lavudya & Others**

To
1. Devaraj Lavudya, s/o. Ramesh, Age: 24 years, KTPS Employee, r/o. H No. Muthyalampadu,Tekulapalli, Bhadradri Kothagudem District - 507101, Mobile No. 9658553758
2. Jilla Prasanth, S/o. Venbkateswarlu, Age: 30 years, Occ: ELS, South Central Railway, r/o. HNo. 6-1-34, Sai Nagar, Domakal, Mahabubabad District - 506381, Mobile No. 9676102787
3. Amgoth Bhaskar, s/o. Somla, Age: 33 years, Business, r/o. H No. 3-72, Ayodhya Nagar, Mahabubabad Town, Mahabubabad District 506101, Mobile No. 9010742549.

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 92,710/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 761 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman,
........**DISPUTANT**

VERSUS

**Mr. David Raju Gaddam & Others**

To
1. David Raju Gaddam, s/o. Sammuel, age: 66 Years, Occ: Business, r/o. Q No. D/332, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
2. Ramilla Hanok Raju, s/o. Mallaiah, Age: 54 years, Occ: Sc Company Emplyee, r/o. Q No. D/337, NALA Area, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
3. Ramilla David Raju, s/o. Mallaiah, age: 55 Years, Occ: SCCL Employee, r/o. Q No. C/361, Near Park, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
4. Mallu Pulla Reddy, s/o. Venkata Rami Reddy, Age: 62 years, Occ: SC Company Employee, r/o. H No. 15-6-8/2, SCB Nagar, Raavara, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District 507119
5. Burri Bhaskar, s/o. Laxmaiah, Age: 57 years, Occ: SC Company Employee, r/o. Q No. D/325, NALA Area, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
6. Vanga Maneswara Rao, s/o. Rajeeru, Age: 50 years, Occ: SC Company Employee, r/o. QNo. D/147, Club Area, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
7. GK Swapna Latha, w/o. David Raju, Age: 41 years, Occ: ITC Employee, r/o. B- Block 2002, ITC Colony, Sarapaka, Bhurgampahad Mandal, Bhadradri Kothagudem District - 507111

.......**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 4,28,015/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 762 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman.
........**DISPUTANT**

VERSUS

**Mr. Ravi Kiran Kura & Others**

To
1. Ravi Kiran Kura, s/o. Rajasekharam, Age: 41 years, Occ: Private Employee, r/o. H No. 3-2-8,Old Municipality Road, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District - 507115, Mobile No. 8074861717
2. Kancharla Venkateswarlu, S/o. Nagaiah, Age: 53 years, Occ: PA, KTPS, Paloncha, r/o. HNo. 2-2-61, Intermediate Colony, KTPS, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District - 507115, Mobile No. 9014803548
3. Vallapu Yakaiah, S/o. Bakkaiah, Q No, Age: 55 years, Occ: Pa, KTPS, Paloncha, r/o. Q No.BH-61, Intermediate Colony, KTPS, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District 507115, Mobile No. 9502444299
4. Gaddam Venkata Ramaiah, S/o. Ramulu, Age: 47 years, Occ: Sanitary Jawan, Paloncha Municipality, r/o. H No. 3-1-11, Ramananda Theerdha Colony, Old Paloncha, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District - 507115, Mobile No. 9849327683
5. Charla Suresh Babu, s/o. Adaiah, Age: 39 years, Occ: JPA, KTPS, Paloncha, r/o. Q No. H-239, Intermediate Colony, KTPS, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District-507115, Mobile No. 9501432522.
6. Settipalli Sree Ramachandar Rao, S/o. Satyam, Age: 54 years, Occ: ADK/Shift/CHP, KTPS, Paloncha, r/o. 606, TS GENCO Colony, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District - 507115, Mobile No. 9491299765

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.5,24,155/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 763 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman,
.........**DISPUTANT**

VERSUS

**Mr. Jaleel Khan Mohammad & Others**

To
1. Jaleel Khan Mohammad, S/o. Jani Khan Mohammad, Age: 37 years, occ: Private Employee, r/o. Q No. Spl-D, PV Colony, Manuguru Town & Mandal, Bhadradri Kothagudem District -507123.
2. Sayed Shakir Mohiuddin, S/o. Abdul Jabbar Syed, Age: 52 years, occ: Deputy Manager, SC Company Limited, Kothagudem, r/o. H No. 4-2-103/1, Ram Nagar, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507101.
3. Mohammd Mujaahid Khan, S/o. Mahaboob Khan Mohammad, Age: 55 years, occ: JPA, KTPS, Paloncha, r/o. H No. 2-2-92/1, Housing Boardc Colony, Chunchupalli Mandal, Bhadradari Kothagudem District - 507101.
4. Yadha Madhu Babu, S/o. Nagabhushanam, Age: 57 years, Occ: General Mazdoor, SC Company, Manuguru, r/o. H No. 7-1-333/78, Adarsh Nagar Colony, Manuguru Town & Mandal, Bhadradri Kothagudem District - 507117.

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 2,53,256/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 764 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman,
........**DISPUTANT**

VERSUS

**Mr. Pavan Kumar Yerabolu & Others**

To
1. Pavan Kumar Yerabolu, s/o. Omkar, H No. 9-2-86, Teachers Colony, Bhadrachalam, Bhadradri Kothagudem -507111
2. Neelapu Guru Murthy, s/o. Murthy, I No. 2-92, Mandalapalli, Khammam Mandal, Khammam District-507306, Mobile No. 9573294502
3. Machavarapu Vara Prasad Rao, s/o. Rama Rao, H No. 7-61, Gandhi Nagar, Peraigudem, Bhadradri Kothagudem District - 507301, Mobile No. 9705665614
4. Teki Venkata Narayana Rao, s/o. Venkaiah, H No. 7-28/1, Bhagath Singh Center, Aswaraopeta, Bhadradri Kothagudem District-507306, Mobile No. 7659995555
5. Shaik Lalbee, w/o. Shaik Babji, H No. 2-47, Peraigudem, Aswaraopeta, Bhadradri Kothagudem District-507301, Mobile No. 9502149613
6. Manyam Ramesh, s/o. Satyanarayana, H No. 1-145, Main Road, Dammapeta, Dammapeta Mandal, Bhadradri Kothagudem District- 507306, Mobile No. 9490145800.

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 4,85,357/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 765 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman.
........**DISPUTANT**

VERSUS

**Mr. Ramesh Babu S & Others**

To
1. Ramesh Babu S, S/o.Venkata Ratnam, Age: 66 years, Occ: Nil, r/o. HNo. 14-1-71, Venkateswara Colony, Bhadrarchalam, Bhadradri Kothagudem District - 507111.
2. Vemulapalli Mani Kumar, s/o. Srinivas, Age: 38 years, Occ: E- A& P, OS, TS GENCO, KTPS, Paloncha, r/o. H No. 53/A Colony, KTPS, Paloncha, Bhadradri Kothaugdem District - 507115.
3. Dharmarajula Srinivasa Rao, s/o. Chandraiah, Age: 59 years, Occ: FM-IV, TS GENCO< KTPS, Paloncha, r/o. H No. 1-3-92, Old Paloncha, Paloncha Bhadradri Kothaugdem District - 507115.
4. Bavandla Ramesh, s/o. Anjaneyulu, Age: 52 years, Occ: FM-I, TS GENCO, KTPS, Paloncha, R/o. F-572, B Colony, Opp KTPS Hospital, Paloncha Bhadradri Kothaugdem District - 507115
5. Sunnam Mallaiah, s/o. Laxmaiah, Age: 54 years, Occ: Lab Assistant, TTWR College, Dammapeta, r/o. H No. 19-113, Thallagomuru, Sarapaka, Burgampahad, Bhadradri Kothagudem District - 507114
6. Yalagandula Venkateswarlu, s/o. Lingaiah, Age: 56 years, Occ: Accounts Officer, APGVB, Bhadrachalam, r/o. 1-1, Ganesh Street, Majid Road, Sarapaka Bhadradri Kothaugdem District - 507128.

.......**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.1,47,161/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 766 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman,
........**DISPUTANT**

VERSUS

**Mr. Ravi Kumar Nimmala & Others**

To
1. Ravi Kumar Nimmala, s/o. Laxmipathi, Age: 48 yaers, Occ: Private Employee, r/o. H No. 1-6-25, Guunuru Street, Mahabubabad.
2. SK Nazeer Pasha, S/o. Saleem, H No. 6-2-116, Age: 33 years, Occ: Mechanic, Tech-III, Railway Department, Dornakal, r/o. H No. 6-2-116, Ambedkar Nagar, Dornakal, Mahabubabad District - 506381
3. Alugubelli Amrutha Reddy, S/o. Somi Reddy, Age: 53 years, Occ: Record Assistant, ZPHS, Pathallapadu, Atthamakur, r/o. H No. 3-113/2/1/A, Nayanagar Back side, Vennela High School, Kodad - 508206.
4. Rayaudi Srinivasa Rao, S/o. Satyanarayana, Age: 43 years, Occ: Ration Shop, r/o. H No. 7-2-326/B, Addankivari Veedi, Ambavani Tempul, Khammam - 507001
5. Gollapudi Sudhakar, S/o. Venkanna, Age: 44 years, Occ: Driver, DM & HO, Kothagudem, HNo. 15-1-42/6, Seetharam Nagar Colony, Bhadrachala, Bhadradri Kothagudem District
6. Kattukoju Srinivasa Rao, S/o. Krishnama Chary, Age: 48 years, Occ: Driver, DM & HO, Kothagudem, r/o. H No. 4-199, M P Banjar, Pandurangapuram, Ballipalli, Khammam District -507002

.......**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.5,40,160/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**
**DISPUTE NO. 767 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman,
.........**DISPUTANT**

VERSUS

**Mr. Susheel Kumar Shah & Others**

To
1. Susheel Kumar Shah, S/o. Baldev, Age: 39 years, Occ: E3, ITC Employee, Sarapaka, r/o. HNo. 2-233, Basappa Camp, Sarapaka, Bhdarachala, Bhadradri Kothaugdem District - 507111.
2. Sampally Hanumantha Rao, s/o. Linganna, Age: 35 years, Occ: E3 ITC Employee, Sarapaka, r/o. H No. 5-49/115, Rajiv Nagar, Sarapaka, Bhdarachala, Bhadradri Kothaugdem District -507111.
3. Gollapalli Bramhanandam, s/o. Tharalsa Bhahadoor, Age: 63 years, Occ: Retired Employee, r/o. H No. 11-41, Usha Fancy Right Side, Sarapaka, Bhdarachala, Bhadradri Kothaugdem District 507111.
4. Gonthakori Mahesh, S/o. Appa Rao, Age: 40 years, Occ: E4 ITC Employee, Sarapaka, r/o. HNo. 2-256, Basappa Camp, Sarapaka, Bhdarachala, Bhadradri Kothaugdem District - 507111.

.......**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.4,72,602/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**

## అంగన్‌వాడీలకు మెడికల్ కిట్లు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కేటాయించిందని సీడీపీవో రేఖల మమత అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మెడికల్ కిట్‌లో 16 రకాల వ్యాదలకు మందులు ఉన్నాయని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రం పిల్లలకే కాకుండా అంగన్‌వాడి పరిధిలోని పెద్దల కోసం కిట్‌లోని మందులు వాడవచ్చని తెలిపారు. మందులను అంగన్‌వాడి పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు, సామాన్య ప్రజలకు మందులు ఇస్తామని తెలిపారు. ఇందుకు సెక్టార్ సమావేశాల్లో అంగన్‌వాడి టీచర్లకు ముందులు ఎలా ఇవ్వాలో తెలిపామని, ప్రతి కిట్‌లో ఒక బుక్‌లెట్‌లో వివరాలు ఉన్నాయని ఆమె తెలిపారు. త్వరలో మండలం, పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రాలకు అందిస్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కోఆర్డినేటర్ కవిత ఉన్నారు.

## సిపిఐ మండల మహాసభల కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/వలిగొండ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండల 14వ మహాసభలు జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని కరపత్రం ఆవిష్కరణ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ నిర్మాణ సంస్థగతంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలు జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మండల సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, బాలగోని సత్య నారాయణ, సలిగంజి వీర స్వామి, యాస జనార్దన్ రెడ్డి, సల్వాద్రి రవీందర్, కట్ల యాదగిరి, నార్కట్పల్లి మచ్చగిరి, సుద్దాల సాయికుమార్, సలిగంజి కృష్ణ కుమార్, మచ్చ లక్ష్మీ నారాయణ, పోషణపోయిన బొందేయ, పులి పలుకుల మల్లేశం, అంబటి అంజయ్య, నరిగె యాదయ్య, బత్తుల బిక్షపతి, తాల్క యాదగిరి పాల్గొన్నారు.



## రైతులు దళారీలను నమ్మొద్దు

### రైతు నేస్తంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మునుగోడు:** వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు వచ్చేలా రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వ్యవసాయ అధికారులకు సూచించారు. సోమవారం మునుగోడు నియోజకవర్గ రైతు నేస్తం కార్యక్రమం మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడారు. రైతులు దళారీలను నమ్మకుండా వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని శాస్త్రీయ విధంగా వ్యవసాయం చేసి అదిక దిగుబడులను సాధించాలన్నారు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం రాష్ట్ర ప్రభుత్వం త్వరగా రైతుల అకౌంట్లో రైతుబంధు జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పద్మజ వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు మూటపురం అండాలు ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సోమవారం జిబ్లాక్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా గాయపడిన లబ్దిదారుడు సిర్పంగి సురేష్ ను కొత్తపేట సాయి సంజీవిని హాస్పిటల్‌లో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిఇంద్రియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీశైలం కుమారుడు కీ,శే, చింతల శ్రావణ్ కుమార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కప్రాయిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి రేణుకుంట లాలయ్య తండ్రి కీ,శే, రామయ్య దశ దిన కర్మ సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంభాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ మధుసూదన్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.


## ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటాలు

### నేడు సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయాలి

### పార్టీ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందాలనేదే భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నేడు తుర్కపల్లి మండల కేంద్రంలోని జెఎం ఫంక్షన్ హాల్లో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 18వ మహాసభను జయప్రదం చేయాలని తుర్కపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సిల్వెరు దుర్గయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు పనులు వెంటనే చేపట్టాలని, తుర్కపల్లి నుంచి యాదగిరిగుట్టకి వెళ్లే అసంపూర్తి డబుల్ రోడ్డు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. తుర్కపల్లి జరిగే మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, మండల సహాయ కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ తదితరులు హాజరవుతున్నారని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

## డంపింగ్ యార్డ్ తొలగించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ మండలం చదనపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన నల్లగొండ పట్టణ మున్సిపాలిటి డంపింగ్ యార్డు ను తక్షణమే తొలగించి వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ సోమవారం చదనపల్లి, ఖాజీరామారం, పెద్ద సూరారం, తానేదార్ పల్లి తదితర గ్రామాల ప్రజలు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందనపల్లి గ్రామ శివారులో నల్లగొండ మున్సిపాలిటి వారు చెత్త డంపింగ్ ను ఏర్పాటు చేయడంతో దుర్గంధ వాసన వెదజల్లడంతో ఈ వాసన భరించలే క ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. అదేవిధంగా ఈ పొగ వలన గత కొద్ది సంవత్సరాలుగా చందనపల్లి, ఖాజీరామారం, పెద్దసూరారం, తానేదార్‌పల్లి ప్రజలు రోడ్డుపై వచ్చే వాహదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని దీంతోపాటు కుళ్ళిన మాంసపు కళేబరాలకై కుక్కలు సైన్య విహారం చేస్తూ వచ్చిపోయే పాదచారుల వాహనదారులపై దాడి చేస్తున్నాయని వెంటనే అధికారులు స్పందించి ఈ డంపింగ్ యార్డు ను వేరే ప్రాంతానికి తరలించగలరని జిల్లా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్‌కు వివిధ గ్రామాల ప్రజలు వినతిపత్రం అందించారు.

## రైలుకిందపడి ప్రేమజంట ఆత్మహత్య

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రైలు కింద పడి ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న ఘటన భువనగిరి పట్టణ శివారులో రైల్వే ట్రాక్ పై సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా స్టేషన్ ఘనుపూర్ మండలం నెమలి కొండకు చెందిన మచ్చ శృతి(23), కే.వినయ్ కుమార్(25)గా పోలీసులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన వీరివి పక్కపక్క ఇల్లు కావడంతో గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమ విషయం వీరి పెద్దలకు తెలియడంతో ప్రేమ వివాహానికి నిరాకరిస్తారని అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి తర్వాత భువనగిరి శివారులో అనంతారం ఫ్లైఓవర్ కింద సికింద్రాబాద్ నుంచి వైజాగ్ వైపు వెళ్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తోంది. రైల్వే పోలీసులకు తెలియడంతో పంచనామ నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

# రైతుల పంట పండుతోంది

### ఆయిల్‌పామ్ సాగు బహుబాగు

### సూర్యాపేట జిల్లాలో ఐదువేల ఎకరాలలో సాగు

### ప్రభుత్వం భారీగా ప్రోత్సాహం

### సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు

**సూర్యాపేట జిల్లాలో ఆయిల్‌పామ్ పంటను సాగు చేసిన రైతుల పంట పండుతోంది. సాగు బహుబాగుగా ఉందని రైతులు చెబుతున్నారు. జిల్లాలో ఐదువేల ఎకరాల్లో పంట సాగవుతుంది. ప్రభుత్వం రైతులకు భారీ ప్రోత్సాహం అందిస్తుండంతో పంట సాగుకు ఆసక్తి చూపుతున్నారు.**



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలో నాలుగేండ్ల క్రితం సాగుచేసిన ఆయిల్‌పామ్ పంట చేతికి వస్తుండడం.. మరో వైపు గెలల ధర భారీగా పెరగడంతో రైతుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఇన్నాళ్లు సాగు చేయాలనుకున్న రైతులు కూడా ఇప్పుడు ఆయిల్‌ఫామ్ ను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో జిల్లాలో సాగు పెరుగుతుంది. జిల్లాలో ప్రస్తుతం 4885 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు ఉందని, ఆయిల్‌ఫామ్ పథకంలో పెట్టిన టార్గెట్‌లో ఇప్పటి వరకు 450 ఎకరాలు ఎకరాల్లో తాజాగా పంట చేతికి వస్తుండటంతో పంటను చూసిన ఇతర రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు ఆకర్షితులవుతున్నారు.

**ఏటా పెరుగుతున్న సాగు :** రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. దిగుబడి వచ్చేంత వరకు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చు. వరి, పత్తి, పంటలతో పోల్చితే రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో మంచి లాభాలు సాధించే అవకాశం ఉంది. దీంతో గత నాలుగేండ్లుగా జిల్లాలో ఆయిల్‌పామ్ గణనీయంగా పెరుగుతుంది.

**ఒక్కసారి నాటితే 30 ఏళ్లదాక దిగుబడి :** ఆయిల్‌పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుంది. నాటిన నాలుగోయేడు నుండి పంట చేతికి వస్తుంది. మొదటి నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నది. మొదటి మూడేండ్లు మొక్కజొన్న, పత్తి, వేరుశనగా లాంటి పంటలను అంతర పంటగా సాగు చేసుకోవచ్చు. నాలుగోయేడు నుంచి పంట దిగుబడి వస్తుంది. ఎకరాకు కనీసం 10 టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుంది. చెట్టు పెరిగే కొద్ది మెలకువలు పాటిస్తూ 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఇటీవల సూర్యాపేట జిల్లాలో మొదటి కాతలోనే 10 టన్నుల దిగుబడి రావడం గమనార్హం.

**ఆయిల్‌ఫామ్‌కు ప్రోత్సాహం:** వరి, ఇతర సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులకు లాభాలు తెచ్చి పెట్టే ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. నూనె వినియోగానికి తగినట్టు పంట లేకపోవడంతో ఏటా దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. ఫలితంగా దాయం కోల్పోవడంతో పాటు అధిక ధరలకు నూనెలను కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు సబ్సీడీలు, ప్రోత్సాహకాలు అందిస్తుంది. రాష్ట్రంలో గత 202021 నుంచి ఆయిల్‌పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగేండ్లలో అంతర పంటల సాగుకు కలుపు తీయడానికి ఇతర నిర్వాహణ ఖర్చుల కోసం ఎకరానికి రూ. 2400 ఆర్థిక సాయం అందిస్తోంది. మార్కెట్ లో రూ.193 నుండి రూ.200 ఉండే ఆయిల్‌ఫామ్ మొక్కలను సబ్సీడీతో రూ.20 కే రైతులకు అందిస్తోంది. డ్రీప్ సౌకర్యం కల్పించేందుకు యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బిసిలకు 90శాతం, ఇతరులకు 80శాతం సబ్సిడీగా అందిస్తోంది.

**ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో ఆసక్తి :** గతంలో వేసిన ఆయిల్‌ఫామ్ పంట నేడు చేతికి వస్తుండటం... మరో వైపు గెలల భారీగాధర పలుకుతుండంతో రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు ముందుకు వస్తున్నారని జిల్లా ఉద్యానవన తీగల నాగయ్య అన్నారు. రైతుల అనుమానాలు నివృత్తి అవుతుండడంతో సాగుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోంది. పండించిన గెలలను మండలంలోని కలెక్షన్ పాయింట్‌లను ఏర్పాటు చేసి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తుంది. దీంతో ఆయిల్‌పామ్ పండించే రైతుల పంట అమ్ముకోవడం చాల సులభంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 37, జిల్లా పంచాయతీ శాఖ 8, ట్రాన్స్కో 3, జిల్లా పరిషత్ 2, జిల్లా సంక్షేమ శాఖ 2, ఆర్.టి.సి, మున్సిపాలిటీ, ఈ.డి. యం, సర్వే ల్యాండ్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సీజనల్ వ్యాధులు, మిషన్ భగీరథ, అంగన్వాడీ, భూ భారతి , విద్య సంస్థలు, సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖల పనుల పై దృష్టి సారించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఉన్న మంచి నీటి ట్యాంకర్లను ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల తరగతి గదులలో ప్రతి రోజు శానిటేషన్ కొనసాగించాలన్నారు. డ్రైనేజ్ పైపులు లీకేజీ కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పాఠశాలలో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండలాల్లో జరుగుతున్న రెవెన్యూ భూ భారతి సదస్సులు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో రైతు భరోసా జమ

**ప్రజా పక్షం/నల్లగొండ :** రైతు భరోసా కింద 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతాంగం అందరికీ 9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాజేంద్ర నగర్ లోని ప్రొఫసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల ద్వారా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతు నేస్తం కార్యక్రమానికి రాష్ట్ర స్థాయిలో పలువురు మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లు ఎంపీలు ఎమ్మెల్సీలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ జానయ్య వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొనగా, నల్లగొండ జిల్లా నుండి ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ , దేవరకొండ ఆర్డీవో రమానారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు రైతు వేదిక పక్కనే గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఇక్కడ 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండగా, అవన్నీ శిథిలావస్థకు రాగా రాగా వాటిని మరమ్మత్తు చేయించి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు కోరగా, ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని కలెక్టర్ తెలిపారు.



## ప్రజావాణి దరఖాస్తులకు వెంటనే పరిష్కారం

### జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** ప్రజాభవన్, హైద్రాబాద్ లాగే సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలంకషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైద్రాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని, తదుపరి నివేదికలు అందజేయాలని అదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 102 దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డిఆర్‌డివో అప్పారావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టోల్‌గేట్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

### దూళిపాళ ధనుంజయనాయుడు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** చిల్లేపల్లి దగ్గర ఉన్న టోల్‌గేట్ యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజా సంఘాల నాయకులతో కలిసి టోల్‌గేట్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్‌గేట్ సెంటర్ పాయింట్ నుంచి చుట్టు 20 కిలోమీటర్ల వరకు ఉన్న గ్రామాలో ఉన్న వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికీ గత యాజమాన్యం దశాబ్దకాలంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ నేడు వచ్చిన నూతన కాంట్రాక్టర్ ఆ నిబంధనలను తుంగలో తొక్కి వాహనదారుల పట్ల కక్షసాధింపు దోరణి అవలంభించడం సరికాదని, నెల రోజుల క్రితవ వరకు ఉచిత ప్రయాణం కల్పించిన టోల్‌గేట్ యాజమాన్యం గత నెల రోజుల నుంచి స్థానికులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఎత్తివేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కావున తక్షణమే తహసిల్దార్ జోక్యం చేసుకుని యాజమాన్యంతో చర్చలు జరిపి ఈ ప్రాంత వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ టోల్‌గేట్ నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కావడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రాస్తారోకో చేస్తున్న వారిని హామీ ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, చిలక రాజు శ్రీను, ఏ లక్ష్మి , జిలకర్ర రామస్వామి, కొమ్రరాజు వెంకట్, అరుణ్‌కుమార్, వడ్లమూడి ఉపేందర్, ఎడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, పరిక భరత్, పి.వివేక్, సంతోష్, చందమళ్ల నవీన్‌కుమార్, హుస్సేన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం వద్దు

### ప్రజావాణి దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మాత్రమే కాకుండా ,గ్రామాలలో అంగన్‌వాడీ, ఆయా, ఆశ వర్కర్ల ద్వారా గర్భిణీ)లు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ )లకు నిరంతర పరీక్షలు, చికిత్స , తదితర అంశాలను చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.అనారోగ్యంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వచ్చేవారు అనారోగ్యం ముదిరి చివరి నిమిషంలో రాకుండా ముందే వచ్చే విధంగా అవగాహన కల్పించాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాతృ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్ చంద్రశేఖర్ లకు సూచించారు. త్వరలోనే రాష్ట్ర రవాణా,బి సి శాఖ మంత్రి ఉమ్మడి జిల్లా సమీక్ష నిర్వహించనున్నందున సంబంధిత అధికారులు సమాచారంతో సమీక్షకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు .అంతకుముందు ఉదయం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాల పనులపై సమీక్షించారు.భవిత కేంద్రాల ఆధునీకరణలో భాగంగా చేపట్టిన మరమ్మతు పనులు, రైలింగ్ ,ర్యాంపు , ఆక్టివిటీ రూమ్ ఇతర సివిల్ పనులనువెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భవిత కేంద్రాలకు సరఫరా చేసిన మెటీరియల్ ను భవిత కేంద్రాల ఇన్చార్జి అధికారులు జాగ్రత్తగా అన్ని ఉన్నాయో లేదో తనిఖీ చేసుకొని తీసుకోవాలని, అన్ని సక్రమంగా ఉన్నట్లు సంతకం చేయాలని చెప్పారు. భవిత కేంద్రం సామగ్రిని ఎట్టి పరిస్థితులలో కేంద్రం బయట ఉంచకూడదని, భవిత కేంద్రంలోనే ఉంచాలని , మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇదివరకే జారి చేసిన ఆదేశాల ప్రకారం అన్ని కేంద్రాలు సవ్యంగా నడిచేలా చూడాలని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్చార్జి డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ పిడి రాజ్ కుమార్ ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## పొగాకు సాగు రైతులు మెళకువలు పాటించాలి

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జిల్లాలో సాగు చేసే పూర్వక రైతులు సాగు విధానంలో మిరపలో పాటించడం ద్వారా అధిక దిగుబడును సాధించవచ్చు అని ఐటిఎస్ బయ్యర్ హరి సర్వోత్తమ రెడ్డి అన్నారు. ఇటిక్యాల మండలంలోని షాబాద, చాగాపురం గ్రామాలలో పొగాకు, సాగు చేస్తున్న రైతులతో సమావేశమయ్యారు. కంపెనీ, ఇచ్చిన విత్తనాలను వాడి అధిక దిగుబడులు సాధించాలన్నారు. నార నాటాక మొక్క, ఎదుగుదలకు కంపెనీ ప్రతినిధులు సూచించిన ఎరువులను వాడాలన్నారు. తద్వారా మొక్క ఏపుగా పెరిగి ఆకు నాణ్యతగా వస్తుందన్నారు. పంటకు నీరు పెట్టవద్దని అప్పుడే ఆకు మందంగా ఉండి తూకం వస్తుందన్నారు. పంటను కాపాడుకునేందుకు ఫలితాలు ఇతర సామాగ్రిని కంపెనీ అందజేస్తుందని వాటిని సద్వినియోగపర్చుకుని ఆకు నాణ్యతన కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హజరయ్యారు.



## ట్రైన్ కింద పడి ఒకరు ఆత్మహత్య



ప్రజాపక్షం/జనగామ టౌన్: ట్రైన్ కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, జీఆర్పీ కానిస్టేబుల్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం కాజీపేట వైపు వెళ్లే గుర్తు తెలియని ట్రైన్‌కిందపడి పట్టణంలోని ధర్మకంచకు చెందిన కందుల రవి (37) ఆత్మహత్య చేసుకున్నాడన్నారు.మృతుడు పెయింటర్‌గా పనిచేస్తున్నాడని, తాగుడుకు బానిసై ఇంట్లో భార్యభర్తల మధ్య మనస్పర్థలతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసు కున్నాడన్నారు. సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేయడం జరిగిందని, మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## భూభారతి ప్రత్యేక కౌంటర్‌కు దరఖాస్తులు



ప్రజాపక్షం/నెక్కొండ :భూ సమస్యల పరిష్కారానికై భూభారతి ద్వారా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీలలోని 18 రెవెన్యూ గ్రామాలలో అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఈనెల 19తో సభలు ముగియనున్నాయి. అయితే గ్రామాలలో గ్రామ సభ రోజు అందుబాటులో లేనివారు, డాక్యుమెంట్లు అందుబాటులో లేనందున, వారందరి కోసం తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేముల రాజకుమార్ ప్రత్యేక కౌంటర్‌నుఏర్పాటుచేశారు. సోమవారం దరఖాస్తులపరంపర కొనసాగింది.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/హనుమకొండ : ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలకు సాకారం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్‌లోని లష్కర్ సింగారంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిహాజరయ్యారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పట్టించుకోని పేదలకు న్యాయం చేయడం మా లక్ష్యమని,ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. 53 వ డివిజన్‌లో పేదలు అధికంగా ఉన్నారని కేటాయించిన వాటికంటే అధిక ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. డివిజన్ అధ్యక్షులు బాబాయ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ,రహీమున్నీసా నాయకులు ఎర్ర మహేందర్,మట్టెడ అనిల్ కుమార్,శ్యామ్,రేణికుంట ప్రవీణ్, సత్తార్, కాసిం, ఎర్ర చందు , రజిత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ స్నేహ షబరీష్‌కు అభినందన



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నాయకులు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ షబరీష్‌ను సోమవారం కలెక్టరేట్‌లో కలిసి అభినందనలు తెలిపారు.జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్ జిల్లా టీఎన్జీవో నేతలు సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృథ్వి,మెహబూబ్ ,అజీమ్ ,రమేష్ ,ఫాతిమా, సురేఖ,నాగరాణి గ్రేస్,చైతన్య, రవళిక, నిఖిల్, సుధాకర్, సాయి, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 20లోగా భూ సమస్యలపై దరఖాస్తు




ప్రజాపక్షం/ఖానాపూర్: రైతులు తమ భూ సమస్యలపై ఈ నెల 20వ తేదీ లోపు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చునని ఖానాపురం మండల తహసీల్దారు నంగునూరి రమేష్ తెలిపారు. తహసీల్దారు మాట్లాడుతూ భూ సమస్యలపై భూభారతి గ్రామసభలో దరఖాస్తు చేయని రైతులకు ప్రభుత్వం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖానాపురం మండలంలో జూన్ 3 నుండి 14వ తేదీ వరకు భూభారతి గ్రామసభలు నిర్వహించామని, సుమారు 5వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. డిప్యూటీ తహసీల్దారు ఎస్ రాజా రేణుక, ఏఎస్ఓ జి సుగుణ, ఎంఆర్ఐ గాయత్రి, ఏఆర్ఐ సిహెచ్ స్వామి, జూనియర్ అసిస్టెంట్స్ గోవర్ధన్, సుధాకర్, మాధవి, రమేష్, శివకోటి, సతీష్ రెడ్డి, రికార్డు అసిస్టెంట్ ఐలేష్, స్వామి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు వెంటనే చెల్లించాలి : జంపాల



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: అంగన్‌వాడీలో పనిచేస్తున్న వంట కార్మికులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రీవెన్స్‌లో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్‌జికి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడారు. వంట కార్మికులకు రాష్ట్ర వ్యాప్తంగా అయిదు నెలలుగా వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, వేతనాలు రావడం లేదని అన్నారు. ఒక వైపు ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వంట కార్మికులకు వేతనాలు రూ.10వేలకు పెంచుతామని ఏకంగా మ్యానిఫెస్టోలో పెట్టారు కానీ ఇప్పటికిఅమలు చేయలేదన్నారు.సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, జిల్లా సహాయ కార్యదర్శి భవాని, జిల్లా కమిటీ సభ్యులు పద్మ కుమారి, కమలక్క, వసంత, తదితరులు పాల్గొన్నారు.

## షాహిన్ హైస్కూల్‌ను సీజ్ చేయాలి




ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి: వరంగల్ మండలం ఎల్బీనగర్ ప్రాంతంలో అనుమతి లేకుండా నడుస్తున్న షహీన్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండు చేశారు. వారం రోజులుగా పోరాటాలు చేస్తుంటే విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనుమతి లేని షాహిన్ హై స్కూల్ బోర్డులను తొలగిస్తామని హామీ ఇచ్చిన వరంగల్ జిల్లా డిఈఓ జ్ఞానేశ్వర్ పరోక్షంగా షాహిన్ హైస్కూల్ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు హకీమ్ నవీద్, గడ్డం నాగార్జున, ఎల్ శరత్, చుక్క ప్రశాంత్ ఆరోపించారు. వారు మాట్లాడుతూషాహిన్ స్కూల్‌కి అనుమతి లేదంటూ వామపక్ష విద్యార్థి సంఘాలు మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం చేకూరడం లేదన్నారు.అంతేకాకుండా గతంలో అనేక ఆరోపణలున్న డిఈఓను తొలగించాలని డిమాండ్ చేశారు.

## బైపిసిలో 'మోషన్' విద్యార్థిని హరిహరిణికి మొదటి ర్యాంక్



ప్రజాపక్షం/కెయుక్యాంపస్ : ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో హన్మకొండలోని రాజస్థాన్ కోటాకు సంబందించిన మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థిని ఒల్లోజి హరిహరిణి (హెచ్.నెం. 2538118220) బైపిసి మొదటి సంవత్సరం ఫలితాలలో 440మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించినట్లు మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. విద్యార్థిని హరిహరిణిని, కృషి చేసిన అధ్యాపకులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు సోమ వారం కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యాయామమే ఎప్పటికీ శ్రీరామరక్ష

### మంత్రి సీతక్క

### దశలవారీగా ప్రతి పేదవానికి ఇళ్లు కట్టించి ఇస్తాం..



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యలు, ఆందోళనలను నివారించవచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపుకుంటలో తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌లతో కలిసి ప్రారంభించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండడానికి సహాయ పడుతుందని అన్నారు. ఉన్నతచదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

### ప్రతి పేదవానికి ఇళ్లు...

జిల్లాలో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఇళ్లు లేని నిరుపేదలు ఆందోళన చెం దవద్దని స్థానిక ఎంపిడిఓకార్యాలయంలోదరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ప్రభు త్వం అర్హులైన ప్రతి పేదవారికి స్వంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లమంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాని, దశ ల వారీగా ప్రతి ఒక్కరికి స్వంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగాఉందని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతుబంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమన్నారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితోనే అందరికీ భరోసా

### హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్



ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి నిర్వహించారు. అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగునీటిపారుదల, ఆర్ అండ్ బి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లతో పేదల కలలు సాకారం

### ఎమ్మెల్యే మురళీనాయక్



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల కలలు సాకారమవుతాయని మహబూబాబాద్ ఎమ్మెల్యేడాక్టర్ మురళీనాయక్ అన్నారు. సోమవారం పర్వతగిరి గ్రామం సోమ్లు తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అర్హులైనలబ్ధిదారులఇండ్ల పూజాకార్యక్రమంలో పాల్గొని పనులుప్రారంభించారు. మురళీనాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పట్టించుకోని పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లులేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేరుస్తోందన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేసి ప్రతి అర్హుడికి ఇల్లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారుల దగ్గర డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్య లు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు దళసింగ్, గ్రామస్థులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంకొత్తపల్లిగోరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, కోనరావు పేట, కొత్తపల్లి(కే), నిజాంపల్లి, రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్‌పీడీలోకీలాల్,ఎంపీడీఓ, ఎమ్మార్వోలతో కలిసి సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా మంజూరీ పత్రాలను అందజేశారు.వేంకటేశ్వర్లపల్లి గ్రామంలో లబ్ధిదారుడైన పాలకుర్తి తిరుపతి స్వప్న ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, మట్టి తీసి నిర్మాణ పనులను మొదలుపెట్టారు. అనంతరం సుల్తాన్ పూర్, కొత్తపల్లి(కే) గ్రామాలల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరిలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇదిలా ఉండగా గండ్ర సత్యనారాయణ రావు కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో డీయంఎఫ్టి నిధులు రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన భారత రాజ్యంగ నిర్మాణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# సమస్యల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### ములుగు కలెక్టర్ దివాకర టిఎస్

### ప్రజావాణి ఫిర్యాదులు 63



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని,వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్‌లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 17, ఉపాధి కల్పనకు 6, పెన్షన్ 1, ఇతర శాఖలకు సంబంధించినవి 9 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇళ్ల పనులు

### మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా పూర్తిచేయాలని మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, విద్యాసంస్థలు, అంగన్‌వాడి కేంద్రాల నిర్వహిణ, సీజనల్ వ్యాధుల నివారణ, శానిటేషన్ పనులపై అదనపు కలెక్టర్ లెనిల్ వత్సల్ టోప్పోతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా కొనసాగుతున్న పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు. వెరిఫికేషన్, గ్రౌండిగ్ శాంక్షన్ ప్రోసీడింగ్స్ కాపీలు మంజూరు ఇప్పటికే 90శాతం పూర్తయిందని బేస్‌మెంట్ లెవెల్ అయిన వాటికి దశలవారీగా బిల్లులు చెల్లించాలని జూన్ 30వరకూ ఎలాంటి పెండింగ్ బిల్లులు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, స్నాక్స్, డిన్నర్ పిల్లలు స్పందించే ఫుడ్ విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాణ్యమైన పౌష్టిక, న్యూట్రిషన్ ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. జెడ్‌పి సిఇఓ పురుషోత్తం, డిఆర్‌డిఓ పిడి మధుసూధనరాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, డిఇఓ రవీందర్‌రెడ్డి,బిసి వెల్ఫేర్ అధికారి ధనమ్మ, వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఆర్‌అండ్‌బి ఇఇ బీమ్లానాయక్, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, ఎడిహెచ్ఓ మరియన్న, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్‌కుమార్, విద్యుత్ ఎస్ఇ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు పూర్తి చేయండి.. బిల్లులు పొందండి

### రాష్ట్ర అటవీపర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం పేదల ప్రజలకు అందించే ఇందిరమ్మ ఇళ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లను పూర్తి చేసుకోని బిల్లులు తీసుకోవాలని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ పట్టణంలోని లోని ఓ సిటీ క్యాంపు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మాత్యులు కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి, మాజీ ఎమ్మెల్సీ కొండామురళీధర్‌రావులతో కలిసి వరంగల్ తూర్పు నియోజకవర్గ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్‌లు వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, చింతాకుల అనిల్‌కుమార్, భోగి, సువర్ణ, పోశాల పద్మ, కావేటి కవిత, బైరబోయిన ఉమా, దామోదర్ యాదవ్, గుండు చందన, పూర్ణ చందర్, స్వర్ణలత, ఫుర్కాన్, బాల్నే సురేష్, బస్వరాజు, కుమార స్వామి, సురేష్, జోషి, ఇందిరమ్మ ఇళ్ల నోడల్ అధికారి రామ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్‌డిఓ సత్యపాల్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, మెప్మా, బల్దియా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : ప్రజావాణి ధరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణిలోఅదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్‌తో కలిసి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ గ్రీవెన్స్ ధరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లేకుండా చూడాలని, ఎప్పటికి అప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలన్నారు. సోమవారం జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో అధికారులకు దరఖాస్తులు అందజేశారు. జనగామ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన చెరుకు ప్రమీల తన కొడుక శ్రీకాంత్ దివ్వాంగుడని, తాము పురాతనమైన పెంకుటింట్లో జీవనం గడుపుతున్నామని తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన రైతులు పోరల కృష్ణ, కర్రె రవీందర్, బామండ్ల పెద్దాపురం బ్రాహ్మణకుంట చెరువు శిఖంలో బోర్లు వేసి వ్యవసాయం సేద్యం చేస్తూ పట్టా భూములకు దారి లేకుండా చేశారని, వ్యవసామయ సీజన్ మొదలైనందున తాము పొలాలకు వెళ్లెందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,తక్షణంచర్యలు తీసుకోవాలని కోరారు. పాలకుర్తికి చెందిన ఈ నాగరాజు తాము దివ్వాంగుడునని, ఉన్నత విద్యలు అభ్యసించానని,తనకు జీవనోపాధి కల్పించాలని కోరారు.

### బడిబాట వీడియోసాంగ్ ఆవిష్కరణ

ప్రతిగ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత, నాణ్యమైన విద్య, విద్యార్థుల నమోదు పెంచుటకు విద్యా ప్రాముఖ్యతను కళ్లకు కట్టినట్లు ' చిన్నా కన్నా మీకు చదువేరా మిన్నా' అంటు రవీందర్ అల్లూరి రాసిన బడిబాట ప్రేరణ సాంగ్ రవీందర్, వసంత, జ్యోతి, యమున గానం చేయగా ఆ వీడియో సాంగ్ క్యాసెట్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి ఆవిష్కరించారు. డిఈఓ భోజన్నతో పాటు ఓబుల్ కేశ్వాపూర్ ఉపాధ్యాయులు రవీందర్, వసంత, ఉపాధ్యాయురాలు జ్యోతి, బేబీ యువనలు అభినందనలు తెలిపారు. ఓబుల్ కేశ్వాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎన్. నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంచాకే స్థానిక ఎన్నికల నిర్వహణ

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి: స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహిస్తామని చేసిన వాగ్దానం అమలుకు ప్రభుత్వం ఏం ప్రయత్నం చేస్తున్నదని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ నెలాఖరులో షెడ్యూల్ విడుదలవుతుందని ఆయా జిల్లాల్లో మంత్రులు తెలియజేస్తున్నారని కానీ బీసీ రిజర్వేషన్ గురించి మాత్రం ఎలాంటి ప్రస్తావన చేయడం లేదన్నారు. బీసీల రిజర్వేషన్ పై శాసనసభలో ఆమోదించిన బిల్లులు రాష్ట్ర గవర్నర్ ఆమోదించి కేంద్రానికి పంపించిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఈబిల్లుపై స్పందించి, 9వ షెడ్యూల్లో చేర్చేందుకు ప్రయత్నం చేయడం లేదంటే బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల, బీసీ సంఘాల ప్రతినిధులతో అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చెప్పిన మాట ఏమైందన్నారు. రాష్ట్రంలోని బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు బీసీ రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒప్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన బీసీల రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు చేపట్టనిచో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

**ప్రజాపక్షం/పెనుబల్లి:**రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖాముఖి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి హాజరై పెనుబల్లి మండల రైతు సోదరులు, వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. పెనుబల్లి మండలంలోని పెనుబల్లి, అడవి మల్యాల, కుప్పనకుంట్ల గ్రామాలలోని రైతు వేదికల నందు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని 1031 వేదికలకు ముఖాముఖి అనుసంధానం ప్రత్యక్ష ప్రసారంలో భాగస్వాములై వీక్షించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎవిఎస్ ప్రసాద్ రాజు, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన:ఎసిపి

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ రిక్కాబజార్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్న వయస్సులోనే విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలను తెలియజేయడం వలన వారిలో క్రమశిక్షణతో పాటు బాధ్యతయుతంగా వ్యవహరిస్తారని ఫలితంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరు, వాహనదారులు పాటించవలసిన రూల్స్‌ను ప్రయోగాత్మకంగా తెలియజేశారు. ఈ సదస్సులో సిఐ సత్యనారాయణ, ఆర్ఐ సాంబశివరావు, ఎస్ఐరవి, రాము తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ రఘునాథపాలెంమండల కార్యదర్శిగా శాఖమూరి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రఘునాథపాలెం మండల కార్యదర్శిగా శాఖమూరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎ న్నికయ్యారు. మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన శాఖమూరి శ్రీనివాసరావు మూడోసారి మండల కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. వి.వెంకటాయపాలెం గ్రామంలో జరిగిన సిపిఐ మండల మూడో మ హాసభలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా శాఖమూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులుగా జూల వె ంకటేశ్వర్లు, లచ్చిరాం లతో పాటు 21 మందితో కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మ ండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తనపై నమ్మకంతో మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు సిపిఐ జాతీయ సమితి సభ్యుడుబాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శిదండి సురేష్, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తీర్చాలని విద్యాశాఖ అధికారికి వినతి



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:**సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్తి నపల్లి విజయలక్ష్మి విద్యా శాఖ అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యలు పాఠశాలలో చాలా దారుణంగా ఉన్నవని మెనూ చార్జీలు ప్రభుత్వము చెల్లిస్తున్న మార్కెట్లో వాటి ధరలకు ఏమాత్రం సరిపోవడం లేదు. ప్రభుత్వమే కోడిగుడ్డు సరఫరా చేయాలని వంటగ్యాసు అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసినట్టు ప్రభుత్వ పాఠశాలకు సరఫరా చేయాలని పెండింగ్ ఉన్న బిల్లులు కూడా తక్షణమే విడుదల చేయాలని, మండల కార్యదర్శి ఎండూరు ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ 'పా' ను సన్మానించిన ఎఐటియుసి నాయకులు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం. డైరెక్టర్ పా ను కలిసిన ఎఐటియుసి యూనియన్ గుర్తింపు సంఘం నాయకులు, కొత్తగా డైరెక్టర్ పా ప్లానింగ్ గా ఛార్జ్ తీసుకున్న గౌతమ్ పొట్రు ఐఎఎస్ ను సోమవారంకలిసి శాలువా బొకే తో సన్మానించి సింగరేణి కంపెనీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, అదనపు జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీస్ కె.సారయ్య, వైవి రావు, ముస్కె సమ్మయ్య, కె.వీరభద్రయ్య, సెంట్రల్ సెక్రెటరీ వంగ వెంకట్, మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ రామ్ గోపాల్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ కె డబ్ల్యూ క్రిస్టఫర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సామల రాము, ఆఫీసు బేరర్ నాగయ్య, అసంఘటిత రంగం కొత్తగూడెం రీజన్ ఇన్‌చార్జ్ ఎర్రగాని కృష్ణయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు

### ఐటిడిఎ పిఒ రాహుల్



**ప్రజాపక్షం/భద్రాచలం :** అర్హులైన ప్రతీ గిరిజనులకు సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు చ ర్యలు తీసుకోవాలని ఐటిడిఎప్రా జెక్టు అధికారి బి రా హుల్ అన్నారు. సోమవార ం ఐటిడిఎ సమావేశపు మం దిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన విన్నపాలు స్వీకరించారు. తన పరిధిలోని ఉన్నవాటిని అక్కడికక్కడే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. పరిష్కారానికి నోచుకోని వాటిపై సంబంధిత అధికారులు సమగ్ర నివేదికలు సమర్పించాలన్నారు. అందిన దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా రిజిష్టర్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమ ంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ, ఎస్‌డిసి రవీంద్రనాద్, ఇఇ హరీష్, ఎఒరాంబాబు, ఎస్ఒ , ఎఫ్‌డిఒ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో మిర్చి కొనుగోలు కేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/ మధిర:** మధిరలోని మార్కెట్ యార్డ్ నందు సోమవారం మిర్చి కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, టిడిపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు నేరుగా తమ మిర్చి పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ చైర్మన్, వ్యవసాయశాఖ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

ఎనిమిది ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా అనిల్ కుమార్ ఎన్నిక

అభినందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**ప్రజాపక్షం/కొత్తగూడెంటౌన్ :**రాజకీయ జోక్యం, వివాదాలు అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారడంతో స్థానిక శాసనసభ సభ్యుడు కూనంనేని ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు సోమవారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా నియమించబడిన ప్రభుత్వ సొసైటీ అధికారి పర్యవేక్షణలో పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసిల్ హాల్లో ఉత్కంఠభరితంగా ది సింగరేణి టిప్పర్స్ అండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అసోసియేషన్ అధ్యక్ష పదవికోసం జరిగిన ఎన్నికల్లో బూర్గుల అనిల్ కుమార్ 8 ఓట్ల మెజారిటీతో తానంగి రవికుమార్ పై గెలుపొందారు. మొత్తం 112 ఓట్లకుగాను 109 ఓట్లు పోలవగా ఒక ఓటు చెల్లలేదు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనిల్ కుమారుకు 58 ఓట్లు పోలయ్యాయి, రెండో స్థానంలో నిలిచినా తానంగి రవికుమారుకు 50 ఓట్లు పోలయ్యాయి. అనిల్ కుమార్ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి ధ్రువ పత్రం అందజేశారు, రెండేళ్లపాటు అసోసియేషన్ అధ్యక్షుడిగా అనిల్ కుమార్ కొనసాగనున్నారు.

**సమిష్టి నిర్ణయాలతో కార్యకలాపాలు నిర్వహించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

సభ్యుల అందరి ఆమోదం, సమిష్టి నిర్ణయాలతో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వహించుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అధక్షుడిగా ఎన్నికైన అనిల్ కుమార్, రెండో స్థానంలో నిలిచిన రవికుమార్ తమ మద్దతుదారులతో సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనిల్ కుమార్‌ను, రవికుమార్‌ను పూలమాల, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గెలుపొందిన రవికుమారుకు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు ఎన్నికలవరకే పరిమితం చేసి పరస్పర సహకారంతో అసోసియేషన్‌ను ముందుకు తీసుకుపోవాలని, ఎలాంటి సమస్యలున్నా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు జరిగాయని, ఎలాంటి రాజకీయ ప్రమేయంలేకుండా స్వయం ప్రతిపత్తితో అసోసియేషన్‌ను నడిపించాలని, ఆర్థిక లావాదేవీల విషయంలో ఎలాంటి అవినీతికి తావివ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు గానగళ్ల వీరస్వామి, రుద్రంపూర్ సిపిఐ శాఖా కార్యదర్శి తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

### నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వన్‌టౌన్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం నగరంలోని 19వ డివిజన్‌లో వన్‌టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జానిమియా మాట్లాడుతూ వన్‌టౌన్ ప్రాంతంలో ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా డ్రైనేజీ, రోడ్ల సమస్య అధికంగా ఉందన్నారు. 19వ డివిజన్‌లో నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఆయన విమర్శించారు. నిర్మాణ పనులను అధికారులు పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారని ఆయన తెలిపారు. గతంలో ఉన్న రోడ్లపైనే మరల రోడ్లు వేస్తున్నారని ఇప్పుడు ఆ రోడ్లు తగ్గించి పోయవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ఎంపి నగర్‌లో పాడైపోయిన రోడ్ల స్థానంలో వాటిని తొలగించకుండానే వాటిపైనే రోడ్లు వేస్తున్నారని అయిన అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. సాయి నగర్ ప్రాంతంలో గతంలో రోడ్లు మంజూరైన నిర్మాణం చేపట్టలేదని వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేవారు. సాయినగర్, శ్రీరాం నగర్ తదితర ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు లేక వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే వసతులు కల్పించాలని కోరారు. రేషన్‌కార్డులు లేక ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కారించాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, వన్‌టౌన్ ఏరియా కార్యదర్శి వరదా నర్సింహారావు, మాలకొండయ్య, సామేలు తదితరులు పాల్గొన్నారు.

## పేద వర్గాలకు అండ ఎర్ర జెండా

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య



**ప్రజాపక్షం/మణుగూరు:**పేద ప్రజలకు అండగా ఎర్రజెండా నిలుస్తుందని, దాని హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, దీనికి అందరూ అండగా నిలవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి అయోధ్య పిలుపునిచ్చారు. మణుగూరు మండల రాజీవ్ గాంధీ నగర్ గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ పుల్లమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బి.అయోధ్య హాజరై మాట్లాడుతూ అధికారంలో ఉన్నా, లేకున్నా కార్మికుల పక్షాన, కర్షకులపక్షాన , వ్యవసాయ కూలీల పక్షాన సిపిఐ నిలబడి వారి కోసం పోరాటాలు కొనసాగిస్తుందని, గ్రామాల్లో పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని ,సైడ్ కాల్వలు డ్రైనే జీ వ్యవస్థ శుభ్రపరచాలని వారు డిమాండ్ చేశా రు. ఈ నెల 26వ తేదీన గురువారం మణుగూరు కిన్నెర కల్యాణ మండపంలో జరుగు మణుగూరు మండల, పట్టణ మహాసభను జయప్రదం చేయాలని ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూన ంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా హాజరు కా నున్నారని ,ఈ సమావేశంలో సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి ,మణుగూరు మండల కార్యదర్శి జంగంమోహన్ రావు, ఎఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెం కటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీలు ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా కోటిరెడ్డి సహాయ కార్యదర్శిగాసిహెచ్. శ్రీ నివాస్, కోశాధికారిగా రాంబాబు, గౌరవ అధ్యక్షులుగా కృష్ణవేణి,రేగలవెంకటేశ్వర్లు,మహిళా సమైక్య కార్యదర్శిగా రేగల పద్మ,రేగలకల్యాణి, అనురాధలను ఎన్నుకున్నారు.

## విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

### రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:**విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదే అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం లోని గువ్వలగూడెం, కోర్లగూడెం, మోటాపురంలో సోమవారం పర్యటించి. వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన ప్రభుత్వం పేదోడికి అండగా నిలుస్తుందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లకు రూ.22 వేల 500 కోట్లు తో ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇల్లు ఇచ్చినట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తామని అన్నారు.

**జిల్లా ను మరింత అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తాం**

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా లో కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి కార్యక్రమం కు హాజరు కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ను అభివృద్ధి లో మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్‌డిఒ నరసింహారావు, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, రావెళ్ల కృష్ణారావు, కొమ్మినేని విజయబాబు, జెర్రపోతుల సత్యనారాయణ,కుక్కల హనుమంతరావు, మార్తి కోటి, మధు, వెంకటేశ్వర్లు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు వద్దు...ఆదివాసీల అభివృద్ధే ముద్దు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:**ఆదివాసీలు వద్దు అభివృద్ధి ముద్దు అని ఆదివాసీ గు డాలకు ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే సమాచారం అ ందించి తగిన పారితోషి కం పొందవచ్చునని ఆళ్లపల్లి ఎస్ఐ ఎం సోమేశ్వర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పిఆదేశాల మేరకు సోమవారం ఆదివాసి గ్రామం భూసరాయిలో క్యాసో నిర్వహించడం జరిగిందని ఆ యన అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ ఇటీవల కాలంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వరస ఎన్‌కౌంటర్లు, అరెస్టులతో తీవ్రంగా నష్టపోయిన మావోయిస్టు సాయుధ దళాలు తెలంగాణ ప్రాంత ంలోకి వచ్చి ఆదివాసి నివాస ప్రాంతాలను ఆధార ంగా చేసుకుని సంచరిస్తున్నట్లు, నమ్మకమైన గట్టి ఆధారాలు లభిస్తున్నాయని, కావున మావోయిస్టు దళ సభ్యులు లేదా అనుమానితులు అపరిచిత వ్య క్తులు ఎవరైనా మీ ఆదివాసి గుంపుల దగ్గరలో సంచరించినట్లయితే వెంటనే 100 నెంబర్‌కు ఫో న్ చేసి సమాచారం ఇచ్చి తగిన పారితోషకం పొం దండి సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని, సాయుధ దళాల సభ్యులకు కిరాణా సామాగ్రి తినే పదార్థాలు డబ్బులు, ఇతర వస్తువులు సరఫరా చేసి సహకరించినట్లయితే లేదా ఆశ్రయం ఇచ్చినట్లయితే చట్ట ప్రకారం అరెస్టు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆ చర్యలో భాగంగానే మావోయిస్టు దళ సభ్యులకు సహకరించిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులను తెలంగాణ ప్రాంతం నుండి వారి సొంత ఊర్లకు పంపబడునని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరితగతిన అర్జీల పరిష్కారం: కలెక్టర్ అనుదీప్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండల పరిధి నుంచి వచ్చే సమాధాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తూ ట్రాక్ చే యాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. సంబంధిత దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు. డిఆర్ఒ ఎ. పద్మశ్రీ, జెడ్ పిసిఇఒ , డిఆర్‌డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతగల కమ్యూనిస్టు పెరిక ప్రభాకర్: భాగం




**ప్రజాపక్షం/చింతకాని:**సిపిఐ సీనియర్ నాయకులు నేరడ గ్రామానికి చెందిన పెరిక ప్రభాకర్ నిబ్బద్ధత గల కమ్యూనిస్టు అనిసిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. సోమవారం ఉదయం అనారోగ్యంతో పెరిక ప్రభాకర్ మృతిచెందడంతో విషయం తెలుసుకున్న భాగం నేరడ గ్రా మానికి చేరుకుని ప్రభాకర్ మృతదవేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ కృష్ణయ్య బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు , సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్,జిల్లా సమితి సభ్యులు ,నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దూసరి నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల బెడద

పత్తి విత్తనాలతో మోసపోతున్న రైతన్నలు

ఏజెన్సీలో అక్రమదందా


దాడులు అంతంత మాత్రమే



**ప్రజాపక్షం/భద్రాచలం:** ఆకాశం నుండి నీటి చుక్కలు నేలరాలుతుండగా పంటల సాగుకు రైతులు ఉపక్రమిస్తున్నారు. ఇప్పటికే నేలను సారవంతం చేసుకున్న రైతన్నలు పంటలకు అనుగుణంగా వ్యవసాయ క్షేత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి కనీస మద్దుతు ధర పెంచడంతో ఈ సారి జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో పత్తిసాగు చేసేందుకు రైతులు ఆశక్తి చూపుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పుడు ప్రధాన సమస్య విత్తనాలే. ఏజెన్సీ ప్రాంతాలను టార్గెట్ చేసుకుని మాయ కంపెనీలు రైతులను మోసం చేసేందుకు రంగం సిద్ధ ంచేసుకుని గ్రామాల్లో సంచరిస్తున్నట్లుగా తెలుస్తోంది. చాలా మంది రైతులు నిఖిలీ విత్తనాలతో పెద్ద ఎత్తున మోసపోయి లబోదిబోమన్న సందర్భాలు ఏజెన్సీలో అనేకం. అక్రమ సంపాదనే ధ్యేయంగా ఉన్న కొందరు రైతులను నట్టేట ముంచుతూ వారి జీవితాలను చేలల్లో నాశనం చేస్తున్నారు.



**మార్కెట్‌లోని నకిలీలు :** మార్కెట్లో పత్తి, మిర్చి విత్తనాలు పెద్ద ఎత్తున ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా భద్రాద్రి ఏజెన్సీని కేటుగాళ్లు అడ్డగా చేసుకుని రాత్రివేళల్లో విక్రయాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. పత్తికి కనీస మద్దతు ధర పెరగడంతో పత్తి విత్తనాలకు డిమాండ్ పెరిగింది. దీంతో రైతాంగాన్ని మాయమాటల్లో చెప్పి మొగ్గులోనికి దింపి నఖిలీ విత్తనాలు అంటగట్టేందుకు ఓ ముఠా ఇప్పటికే భద్రాచలం కేంద్రంగా పాగా వేసినట్లు సమాచారం. మంచిదిగుబడి వస్తుందంటూ మాయ మాటలు చెప్పి అట్టగట్టిన తర్వాత కాపు, పూత లేకపోవడంతో రైతులు లబోదిబో మంటున్న సందర్భాలు అనేకం. ఆఖరికి వత్తనాలు అంటగట్టిన వారు ముఖం చాటేస్తున్నారు. గట్టిగా అడిగేందుకు రైతుల వద్ద కనీసం బిల్లులు కూడా లేకపోవడంతో పరిస్థితి తారుమారవుతోంది.



**రైతున్నలు అప్రమత్తంగా ఉండాలి:**నకిలీ విషయంలో రైతన్నలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్యాకెట్లపై ఉన్న బ్యాచ్‌నెంబర్లతో పాటు బిల్లులు తీసుకోవాలి. వ్యవసాయాధికారులు సైతం రైతులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు రికార్డులు పరిశీలిస్తూ అమ్మకాలపై నిఘా పెడితే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్సు బృం ధాలు పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించి నఖిలీ విత్తనాల పై ఉక్కుపాదంమోపాలనిపలువురు రైతులు కోరుతున్నారు.

# క్రీడ

## మహిళల వన్డే వరల్డ్ కప్..

# షెడ్యూల్ ఖరారు



సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ముగియడమే ఆలస్యం మరో మెగా టోర్నీ అభిమానులను అలరించనుంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సోమవారం మహిళల వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీ సెప్టెంబర్ 30న షురూ కానుంది. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగే ఈ టోర్నీ ఆరంభం రోజే టీమిండియా బెంగళూరులో శ్రీలంకతో తలపడనుంది. అయితే.. టీమిండియా, పాకిస్థాన్ మ్యాచ్ అక్టోబర్ 5న జరుగనుంది. పహల్గాం ఉగ్రదాడి.. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాల నేపథ్యంలో పాక్ మ్యాచ్‌లకు లంక వేదిక కానుందని ఐసిసి పేర్కొంది. కొలంబోలో ఏకంగా 11 లీగ్ మ్యాచ్‌లకు ఐసిసి ఆమోదం తెలిపింది. వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టనుంది. సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న భారత్, శ్రీలంకలు ఫేవరెట్లుగా బరిలోకి దిగనున్నాయి. సెప్టెంబర్ 30న లంక, టీమిండియా పోరుతో మెగా టోర్నీ షురూ కానుంది. అనంతరం అక్టోబర్ 1న న్యూజిలాండ్‌తో ఆసీస్ తలపడనుంది. మొత్తంగా కొలంబోలో 11 లీగ్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. అక్టోబర్ 29న కొలంబో లేదా బెంగళూరులో తొలి సెమీ ఫైనల్ జరుగనుండగా.. అక్టోబర్ 30న బెంగళూరులో రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ ఉండనుంది. టైటిల్ విజేతను నిర్ణయించే ఫైనల్ పోరు నవంబర్ 2న జరుగనుంది. ఈ మ్యాచ్‌కు బెంగళూరు లేదా కొలంబో వేదిక కానుందని ఐసిసి వెల్లడించింది.

సెప్టెంబర్ 30 – భారత్ vs శ్రీలంక – బెంగళూరు
అక్టోబర్ 1 – ఆస్ట్రేలియా vs న్యూజిలాండ్ – ఇండోర్
అక్టోబర్ 2 – బంగ్లాదేశ్ vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 3 – ఇంగ్లాండ్ vs దక్షిణాఫ్రికా – బెంగళూరు
అక్టోబర్ 4 – ఆస్ట్రేలియా vs శ్రీలంక – కొలంబో
అక్టోబర్ 5 – భారత్ vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 6 – న్యూజిలాండ్ vs దక్షిణాఫ్రికా ఇండోర్
అక్టోబర్ 7 – ఇంగ్లాండ్ vs బంగ్లాదేశ్ – గువాహటి
అక్టోబర్ 8 – ఆస్ట్రేలియా vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 9 – భారత్ vs దక్షిణాఫ్రికా – వైజాగ్
అక్టోబర్ 10 – న్యూజిలాండ్ vs బంగ్లాదేశ్ – వైజాగ్
అక్టోబర్ 11 – ఇంగ్లాండ్ vs శ్రీలంక – గువాహటి
అక్టోబర్ 12 – భారత్ vs ఆస్ట్రేలియా – వైజాగ్
అక్టోబర్ 13 – దక్షిణాఫ్రికా vs బంగ్లాదేశ్ – వైజాగ్
అక్టోబర్ 14 – న్యూజిలాండ్ vs శ్రీలంక – కొలంబో
అక్టోబర్ 15 – ఇంగ్లాండ్ vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 16 – ఆస్ట్రేలియా vs బంగ్లాదేశ్ – వైజాగ్
అక్టోబర్ 17 – దక్షిణాఫ్రికా vs శ్రీలంక – కొలంబో
అక్టబోర్ 18 – న్యూజిలాండ్ vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 19 – భారత్ vs ఇంగ్లాండ్ – ఇండోర్
అక్టోబర్ 20 – శ్రీలంక vs బంగ్లాదేశ్ – కొలంబో
అక్టోబర్ 21 – దక్షిణాఫ్రికా vs పాకిస్తాన్ – కొలంబో
అక్టోబర్ 22 – ఆస్ట్రేలియా vs ఇంగ్లాండ్ – ఇండోర్
అక్టోబర్ 23 – భారత్ vs న్యూజిలాండ్ – గువాహటి
అక్టోబర్ 24 – పాకిస్థాన్ vs శ్రీలంక – కొలంబో
అక్టోబర్ 25 – ఆస్ట్రేలియా vs శ్రీలంక – ఇండోర్
అక్టోబర్ 26 – ఇంగ్లాండ్ vs న్యూజిలాండ్ – గువాహటి
అక్టోబర్ 26 – భారత్ vs బంగ్లాదేశ్ – బెంగళూరు
అక్టోబర్ 29 – సెమీ ఫైనల్ – గువాహటి /కొలంబో
**అక్టోబర్ 30 – సెమీ ఫైనల్ 2 ––బెంగళూరు**
**నవంబర్ 2 – ఫైనల్ – కొలంబో/ బెంగళూరు**

## శిక్షణ శిబిరంలో ఇద్దరికి గాయాలు

అండర్–19 స్క్వాడ్‌లో మార్పులు



ఇంగ్లాండ్ పర్యటనకు ముందే అండర్–19 స్క్వాడ్‌లోని భారత యువ క్రికెటర్లు గాయపడ్డారు. దాంతో, 16 మందితో కూడిన స్క్వాడ్‌లో మార్పులు చేశారు సెలెక్టర్లు. ఇంగ్లాండ్ టూర్ సన్నద్ధతలో భాగంగా బెంగళూరులోని బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహిస్తున్న హై పర్మార్మెన్స్ క్యాంప్‌లో ఆదిత్య రానా, ఖిలాన్ పటేల్ గాయాలబారిన పడ్డారు. వీపు భాగంలో స్ట్రెస్ ఫ్రాక్చర్‌తో ఆదిత్య ఇబ్బందిపడగా.. ఖిలాన్ కుడి కాలి నొప్పితో బాధ పడుతున్నాడు. దాంతో, ఈ ఇద్దరి స్థానంలో డి.దీపేశ్, నమన్ పుష్పక్‌లను జూనియర్ క్రికెట్ కమిటీ ఎంపిక చేసింది. ఇంగ్లాండ్ గడ్డపై భారత కుర్రాళ్లు 50 ఓవర్ల వామప్ మ్యాచ్, నాలుగు మ్యాచ్‌ల యూత్ వన్డే కప్ సిరీస్, రెండు మల్టీ డే మ్యాచ్‌లు ఆడనున్నారు. జూన్ – జూలై.. అంటే దాదాపు నెలన్నర రోజుల పైనే భారత అండర్–19 జట్టు ఇంగ్లాండ్‌లో ఉండనుంది. ఐపిఎల్ 18వ సీజన్‌లో మెరుపు బ్యాటింగ్‌తో అలరించిన మాత్రే భారత అండర్–19 బృందానికి సారథ్యం వహించనున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసి.. రికార్డు సెంచరీ (35 బంతుల్లోనే)తో ఆశ్చర్యపరిచిన వైభవ్ సూర్యవంశీ ఈ సిరీస్‌లో కీలకం కానున్నాడు.

**అండర్–19 స్క్వాడ్ :** ఆయుశ్ మాత్రే(కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చవ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు(వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్వన్ష్ సింగ్(వికెట్ కీపర్), ఆర్.ఎస్. అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్‌జిత్ సింగ్. డి.దీపేశ్, నమన్ పుష్పక్.

## ఇక రోహిత్ శర్మ సీటు నాదే : కుల్‌దీప్



ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు ముందే టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ ఈ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. దీంతో టీమ్ బస్సులోనూ అతడి సీటు ఖాళీ అయ్యింది. అయితే, ఇప్పుడా సీటులో తాను కూర్చుంటున్నట్లు సీనియర్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తెలిపాడు. అయితే, రోహిత్ స్థానాన్ని ఆక్రమించుకోవడం తన ఉద్దేశం కాదని, జడేజా పక్కన కూర్చోవడం కోసం ప్లేస్ మారినట్లు చెప్పాడు. జట్టులో రోహిత్ భాయ్ స్థానాన్ని నేను ఎప్పటికీ తీసుకోలేను. కేవలం బస్సులో అతడి సీట్లో మాత్రం నేను కూర్చుకుంటున్నా. జడ్డూ భాయ్ (రవీంద్ర జడేజా)తో మరింత ఎక్కువసేపు మాట్లాడేందుకే సీటు మారాను అని అన్నారు.

# ఫోకస్ యువతరంగం





### మీకు తెలుసా?

- భారతదేశంలో 'యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 1982 సంవత్సరంలో ప్రారంభమైంది.
- 'జాతీయ యువజన దినోత్సవం' ఏటా స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా, జనవరి 12న జరుపుకుంటారు. కాగా, 'అంతర్జాతీయ యువజన దినోత్సవం' ఏటా ఆగస్టు 12న జరుగుతుంది.
- యువత కోసం నిర్వహించే ప్రసిద్ధ అంతర్జాతీయ కార్యక్రమం 'వరల్డ్ యూత్ డే' వాటికన్‌లోని క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో జరుగుతుంది.
- గ్రామీణ యువతను సామాజిక సేవ, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాల అభివృద్ధి కోసం ప్రోత్సహించడం అనేవి 'నెహ్రూ యువ కేంద్ర సంస్థ' యొక్క ప్రధాన లక్ష్యాలు.
- భారతదేశ యువజన శక్తిని మెరుగుపరచడంలో భాగంగా ప్రారంభించిన 'స్కిల్ ఇండియా' మిషన్‌ను 2015లో ప్రారంభించారు.
- యునెస్కో ప్రకారం 15 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారిని యువతగా పేర్కొంటారు. అయితే, మన దేశం అనుసరిస్తున్న జాతీయ యువజన విధానం ప్రకారం, 15–29 సంవత్సరాల మధ్య వయసుగల వారిని యువతగా లెక్కిస్తారు.
- యువతలో ఆత్మహత్యలు నివారించేందుకు 'వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే'ను సెప్టెంబర్ 10న నిర్వహిస్తారు.
- 'ఉజ్వల భారత్'లో భాగంగా యువత విద్యుత్ వినియోగం, విద్యా ప్రచారం, స్వచ్ఛత కార్యక్రమాలలో కీలక పాత్ర పోషించింది.

## స్వాధ్యాయం.. విజ్ఞానం వైపు ప్రయాణం

అత్యంత వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి కేవలం విద్యా సంస్థలపై ఆధారపడితే సరిపోదు... సొంతంగా, తమంతట తామే కొత్త కొత్త విషయాలపై అధ్యయనం చేయాలి... అవగాహనను పెంచుకోవాలి... నైపుణ్యాన్ని సంపాదించుకోవాలి. ప్రత్యక్షంగా తరగతులకు హాజరు కాకుండా... ఎక్కడా శిక్షణ తీసుకోకుండా.. అందుబాటులో ఉన్న వనరుల సాయంతో ఏదైనా విషయాన్ని నేర్చుకోవడమే 'స్వాధ్యాయం'. ఒకప్పుడు అత్యంత కీలక పాత్ర పోషించిన పుస్తకాల ప్రాధాన్యత ఇటీవల కాలంలో కొంత తగ్గిందనేది వాస్తవం. అయితే, సోషల్ మీడియా రూపంలో ఎలాంటి విద్యనైనా నేర్చుకునే అవకాశాలు విస్తృతమయ్యాయి. వ్యక్తిగత అభివృద్ధికి.. స్వాతంత్ర్య అభ్యాసానికి స్వాధ్యాయం ఒక ప్రేరణ. సొంతంగా నేర్చుకోవడం అనేది ఎక్కువగా పుస్తకాల ద్వారానే జరుగుతుంది. ఆన్‌లైన్ వనరులు, ప్రాజెక్టు ఆధారిత విద్య వంటి మార్గాలు కూడా ఉన్నాయి. అన్వేషించే అలవాటు ఉంటే, స్వాధ్యాయం దానంతట అదే అలవడుతుంది. స్వాధ్యాయానికి స్వయం ప్రేరణ, సమయం నిర్వహణ, విశ్లేషణాత్మక ఆలోచన, డిజిటల్ పరిజ్ఞానం వంటివి అవసరమైన నైపుణ్యాలు. నేర్చుకోవలన్న ఆసక్తి ఉండాలేగానీ, యూట్యూబ్ నుంచి ఫేస్‌బుక్ వరకూ... కోర్సెరా నుంచి కహా అకాడమీ వరకూ అనేకానేక మాధ్యమాలు ఉందుబాటులో ఉన్నాయి. స్వాధ్యాయం ద్వారా స్వతంత్ర పరిశోధన అలవడుతుంది. కెరీర్ అభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెరుగుదల వంటి సానుకూలతలు జీవితాన్ని



మార్చివేస్తాయి. ఎన్నో మంచి అవకాశాలు, మార్గాలు ఉన్నప్పటికీ, కొత్త విషయాలు, ప్రత్యేకించి జీవితానికి ఉపదయోగపడే అంశాలు నేర్చుకోవాలన్న కుతూహలం యువతలో చెప్పుకోదగిన స్థాయిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తున్న అంశం. అంతేగాక, పాఠాలు... పరీక్షలు... మార్కులు తప్ప మరో ప్రపంచం నేటి విద్యార్థులకు లేదు. ఆ పరిధిలోనే కుదించుకుపోయిన వారి నుంచి అద్భుతాలు ఆశించలేం. విద్యావిధానంతోపాటు తల్లిదండ్రుల ఆలోచనల్లోనూ మార్పు వచ్చినప్పుడే, కొత్తకొత్త విషయాలు నేర్చుకునే అవకాశం పిల్లలకు దక్కుతుంది. అదే సమయంలో, నేర్చుకోవలన్న తపన కూడా వారికి ఉండాలి. ఉదాసీనతను విడిచిపెట్టి, స్వాధ్యాయనాన్ని జీవితంలో ఒక భాగంగా చేసుకుంటేనే ముందడుగు సాధ్యమవుతుంది.

## బాలికల విద్యకు నిరంతర కృషి..



ఆఫ్రికాలో బాలికల విద్యా వ్యాప్తికి ప్రముఖంగా కృషి చేస్తున్న యువ సామాజిక కార్యకర్త, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ జూరియల్ ఒడువోల్ కేవలం ఒక వ్యక్తికాదు.. వ్యవస్థగా పదని చేస్తున్నది. చిన్నతనం నుంచే విద్యకు ఉన్న ప్రాధాన్యతను తెలుసుకోవడమేగాక, ప్రపంచానికి తెలియ చేయడానికి నడుం బిగించింది. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలో వెనుకబడిన బాలికల విద్యాభ్యాసాన్ని మెరుగుపరచాలన్న పట్టుదలతో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నది. ఒడువోల్ కేవలం 10 ఏళ్ల వయసులోనే బాలికల విద్యా కోసం ప్రచారం ప్రారంభించడం విశేషం. ఆమె 2013లో 'డ్రీమ్ అప్... స్పీక్ అప్... స్టాండ్ అప్' అనే పేరుతో బాలికల విద్యపై డాక్యుమెంటరీ రూపొందించింది. ఇది అనేక దేశాల్లో ప్రదర్శితమై, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. బాలికలు ఉన్నతమైన జీవితాలు... ఉజ్వల భవిష్యత్తుపై కలలుగనాలని, తమ అభిప్రాయాలను విస్పష్టంగా చెప్పాలని, తాము నిర్ణయించుకున్న పంథాలో ముందుకు సాగాలన్న సూత్రాలతో నిర్మించిన ఈ డాక్యుమెంటరీ లక్షలాది మంది బాలికల్లో స్ఫూర్తి నింపుతున్నది. ఒడువోల్ ఆఫ్రికాలోని అనేక దేశాలలో విద్యా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించి, వేలాది బాలికలకు ప్రోత్సాహమిచ్చింది. ఆమె 30కి పైగా దేశాధినేతలను కలసి బాలికల విద్యా ప్రాధాన్యతను వివరించింది. వారిని ఇంటర్వ్యూ చేసింది. బాలికలకు విద్యను అందించడంలో ఎదురయ్యే సవాళ్లపై అవగాహన పెంచడమే కాకుండా, వారికి నాయకత్వ నైపుణ్యాలు నేర్పించడంలోనూ ఆమె ముందుంది. ఒడువోల్ ప్రపంచంలో అత్యంత యువ డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్‌గా గుర్తింపు పొందింది. ఆమె ఐక్య రాజ్య సమితి, యునెస్కో వంటి అంతర్జాతీయ వేదికల్లో బాలికల విద్యపై ప్రసంగించింది. ఆమె కృషికి అనేక అవార్డులు, గౌరవాలు లభించాయి. ఒడువోల్ చేసిన ఈ కృషి వల్ల ఆఫ్రికాలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా బాలికల విద్యపై అవగాహన పెరిగింది, బాలికలకు ప్రేరణ కలిగింది.

### యూత్ ఐకాన్స్

ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..

# ప్రత్యక్ష సంక్షేమం.. పరోక్ష భారం

ఉత్పాదకశక్తి పెంచలేని మోదీ అభివృద్ధి
ప్రజల కోసం పనిచేసేది సిపిఐ మాత్రమే
పార్టీ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు





**ప్రజాపక్షం/చింతకాని :** పాలక వర్గాలు ప్రత్యక్షంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రజలపై పరోక్ష భారాన్ని మోపుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు ఆరోపించారు. ఈ భారం ప్రజలను మరింత పేదలను చేస్తుందని ఆయన తెలిపారు. సోమవారం చింతకాని సిపిఐ 17వ మండల మహాసభ మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో జరిగింది. కూచిపూడి రవి, మార్గం శ్రీనివాస్, గుండ్ల బేబీరాణి అధ్యక్ష వర్గంగా వ్యహరించిన సభలో హేమంతరావు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులను ముప్పు తిప్పలు పెడుతున్నాయన్నారు. ధరలు పెంచుతూ, పన్నుల భారం మోపుతూ అరకొర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మోదీ అభివృద్ధి, ఐక్యత అంటూ గొంతు చించుకుంటున్నారని, ఆయన 11 ఏళ్ల పాలనలో ఏ రంగంలో ఉత్పాదక పెరిగిందో, ఏ రంగం స్వయం సమృద్ధిని సాధించిందో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. సంపన్న వర్గాలు మిలీయనీర్లుగా, బిలీయనీర్లుగా, మల్టీ బిలీయనీర్లుగా రూపాంతరం చెందారు తప్పా, పేదల జీవన విధానంలో కనీస సానుకూల మార్పులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాన్ని మోదీ తన అబద్ధపు ప్రచారాలకు వాడుకుంటున్నాడన్నారు. రైతు బీమా అమలులో వైఫల్యం చెందిన కేంద్ర సర్కార్ గ్రామీణ పేదలకు బతుకుదెరువుగా మారిన జాతీయ ఉపాధి హామీ పథకం కేటాయింపులు తగ్గించిందని, క్రమంగా దానికి ఎత్తివేసేందుకు సిద్ధమవుతుందని ఆయన తెలిపారు. బిజెపి లేదా దాని అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న వారు సోకాల్డ్ దేశభక్తులేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన



కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో వైఫల్యం చెందిందన్న భావన సర్వత్రా వినపడుతుందని, దీని నుంచి బయటపడేందుకు హామీల అమలుకు పూనుకోవాలని హేమంతరావు సూచించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, బస్ ఛార్జీలు పెంచడం దేనిని సూచిస్తుందని ఆయన ప్రశ్నించారు. పంటల బీమాపై ఆశ పోయిందని ఇప్పుడు రైతు భరోసాపై కూడా అపనమ్మకం ఏర్పడిందన్నారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో భూసంస్కరణల చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, ఒకప్పటి బ్యాంకుల జాతీయకరణ, సమ్మె హక్కు, సమాన పనికి సమాన వేతనం మొదలైన చట్టాలను సాధించుకున్నామన్నారు. ఒక పక్క పార్టీ నిర్మాణాన్ని పెంపొందించుకుంటూ మరో పక్క ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. సభకు ముందు పార్టీ పతాకాన్ని బాగం హేమంతరావు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. మహాసభలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పగిడిపల్లి ఏసు, దూసరి శ్రీరాములు, కన్నెబోయిన విజయమ్మ, రాసాల మోహన్‌రావు, పావులూరి మల్లికార్జున్, వెంగళ ఆనందరావు, దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక....** మహాసభలో చింతకాని మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులుగా అబ్బూరి మహేష్, మార్గం శ్రీనుతో పాటు 48మందితో కమిటీని ఎన్నుకున్నారు.

## సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలి

సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** సింగరేణి పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం నస్పూర్‌లోని శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన సిపిఐ మండల మహాసభ ఘనంగా నిర్వహించామన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. మండల కార్యదర్శిగా జోగుల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా లింగం రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. సమావేశంలో సిసిసి కార్నర్‌లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ ఏర్పాటు చేసి, మరుగుదొడ్లు నిర్మించాలని, నూతన బొగ్గు గనులు తీసుకురావాలని, కాంట్రాక్ట్ కార్మికులపై అధికారుల ఒత్తిడిని తగ్గించాలని, సింగరేణిలో సొంతింటి పథకం అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసేలా పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించినట్లు లక్ష్మణ్ వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లవేళలా ముందుంటుందన్నారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, లింగం రవి, కార్కూరి నగేష్, రాజేశ్వరరావు, అఫ్రోజ్ ఖాన్, బొడ్డు లచ్చన్న, పూజారి రామన్న, దొడ్డిపట్ల రవీందర్, మహేష్, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'ఆపరేషన్ కగార్' ఆపండి..

సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ఈనెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో జరిగే మహాధర్నా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కగార్ నిర్వహించే ప్రాంతంలో ఖనిజ సంపద ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని కార్పోరేటర్లకు అప్పగించే ప్రయత్నం మోదీ ప్రభుత్వం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. అనేక కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆరోపించారు. దేశంలో శాంతిని నెలకొల్పే విధంగా మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆయన కోరారు. హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, సోమగాని కృష్ణ, మామిడి వెంకయ్య, జక్కుల రమణ పాల్గొన్నారు.





## ప్రజాసమస్యలపై పోరాటమే ఎజెండా

సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే సిపిఐ ఎజెండా అని పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. సోమవారం సిపిఐ మండల మహాసభ మర్యాల గ్రామంలో ఎనగందుల రాజప్ప, భూడిమే సంధ్యారాణి అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా సమస్యలే ఎజెండాగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో ఎన్‌డిఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫ లం చెందాయన్నారు. సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు పత్తి రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని, గతంలో ధరణిలోని అవకతవకలను భూభారతి ద్వారా సరిచేసి రైతులకు న్యాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ





ఇండ్లు, రేషన్ కార్డులు, వృద్ధాప్య, వికలాంగుల, ఒంటరి మహిళల పెన్షన్లు, రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా చేయాలని, సకాలంలో రైతు భరోసా అమలు చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, పని దినాలను పెంచాలని గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. మండలంలో ఆకుకూరలు, కూరగాయల రైతులు ఉన్నారని, వారు ఇతర ప్రాంతాలకు వెళ్లి అమ్మకాలు చేయడంతో దళారులు మోసం చేస్తున్నారన్నారు. ఈ మోసాలు నివారించడానికి మండల కేంద్రం లో మార్కెట్లు ఏర్పాటు చేసి వినియోగ దారులు కొనుగోలు చేసేటట్లు చూడాలని మహాసభలో తీర్మానం చేశారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. సిపిఐ బొమ్మలరామారం మండల కార్యదర్శిగా అన్యమైన వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఎనగల రాజప్పతోపాటు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులు, 21 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్‌రెడ్డి, బోలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, సిపిఐ మండల కార్యదర్శి అన్యమైన వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్లకొండ భారతం, ఎన్నగల రాజప్ప, పల్లపు రాజు, రెడ్యానాయక్ విట్టల్ నాయక్, తుమ్మల జ్యోతి, తుమ్మల గౌతమి, తుమ్మల లావణ్యమైన కమల, బుజ్జి పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు

ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర సహాయకార్యదర్శి నళినిరెడ్డి డిమాండ్
మహిళా సమాఖ్యలో చేరిన రిమ్స్ కార్మికులు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ ప్రతినిధి :** రిమ్స్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనాలు రూ. 26 వేలు చెల్లించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి ముదుపు నళినిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రిమ్స్‌లో జరిగిన సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్యలో రిమ్స్ పలువురు మహిళా కార్మికులు చేరారు. ఈ సందర్భంగా వారికి నళినిరెడ్డి స్వాగతం పలికి సభ్యత్వం అందజేశారు. ఆనంతరం రిమ్స్ మహిళా సంఘం బ్రాంచ్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎ.అనసూయ, కార్యదర్శి సాయినా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నళినిరెడ్డి మాట్లాడుతూ రిమ్స్ మహిళా కార్మికులకు వేతనాలలో కోత లేకుండా, సెలవు దినాల వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి అమీనా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం

REGIONAL NEWS

కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## సిద్దిపేట రూరల్ మండల సిపిఐ కార్యదర్శిగా మిట్టపల్లి సుధాకర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట రూరల్ మండలం కార్యదర్శిగా మిట్టపల్లి సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సిద్దిపేట మండలంలో సమావేశానికి జిల్లా కార్యదర్శి మంద పవన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. మహాసభకు మండల పరిధిలోని 70 మంది వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరైనారు. సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి సుధాకర్‌తో పాటు 15 మంది కమిటీసభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల కార్యదర్శిగా ఎన్నికైన సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని వివిధ సమస్యలపై, కార్మిక, రైతు సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు. తనపై నమ్మకంతో ఉంచి ఈ పదవి వచ్చేందుకు సహకరించిన సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు, రూరల్ మండల నిర్మాణ బాధ్యులు కసుకుంట్ల శంకర్,జిల్లాకార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తమ డాక్టర్‌గా డాక్టర్ అరవింద్

అభినందించిన మాజీ మంత్రి హరీశ్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ సూపర్ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రి డాక్టర్ అరవింద్‌కు ప్రఖ్యాత టి వి చానెల్ సుమన్ టివి అవార్డు వరించింది. దశాబ్ద కాలంగా సిద్దిపేట ప్రాంతంలో వైద్యుడిగా సేవలు అందిస్తూ సామాజిక సేవకార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ అరవింద్‌కు ఉత్తమ వైద్యుడిగా సుమన్ టివి ఎంపిక చేసింది. హైదరాబాద్ నోవా టె ల్ హోటల్ జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఆవార్డును అందుకున్నారు. సిద్దిపేటకు చెందిన డాక్టర్ అరవింద్ ఉత్తమ అవార్డు అందుకోవటంపై మాజీ మంత్రి. ఎమ్మెల్యే హరీష్‌రావు అభినందించారు. ఈ అవార్డు స్ఫూర్తితో మరిన్ని ఆదర్శవంతమైన కార్యక్రమాలు చేపట్టాలని కొనియాడారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి: ఎంపి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల పరిధిలోని ముదిరాజ్ హాస్టల్ భవన ప్రహరి గోడకు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్‌తో కలిసి ఎంపి రఘునందన్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ చెప్పిన హామీలను నెరవేర్చే విధంగా పని చేస్తుందని, వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపి పార్టే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలకు బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించే దమ్ముందా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాలనే ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని సూచించారు. బిజెపికి అవకాశం వస్తే బిసి బిడ్డను మూడుసార్లు దే శానికి ప్రధానిని చేశామని, రాష్ట్రపతిగా మహిళను చేశామని గుర్తు చేశారు. ముదిరాజుల హాస్టల్ భవన ప్రహరికి 18లక్షల నిధులు మంజూరి చేశానని అన్నారు. ముదిరాజ్‌లకు అవకాశం వస్తే ఐక్యంగా అభివృద్ధికి పాటుపడాలని, మీ సత్తా ఎంటో చాటాలని తెలిపారు. భవన నిర్మాణాలు,కళాశాలల నిర్మాణాలే కాకుండా రాజకీయంగా ముదిరాజ్‌లు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. తుపాకుల బాలరంగం, సిద్దిపేట పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు బాసంగారి వెంకట్,తొడుపునూరి వెంకటేశం,విభీషణ్‌రెడ్డి,మెరుపుల సాయి కుమార్,నాయకులు,కార్యకర్తలు,ముదిరాజ్ కుల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** జిల్లా అభివృద్ధికి అందరం కలసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, అబ్దుల్ హమీద్‌తో కలసి ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారానికి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులందరు సమన్వయంతో పనిచేయాలన్నారు. వివిధ శాఖల వారిగా మే 31 వ రకు ఉన్న ప్రజావాణి పెండింగ్ దరఖాస్తు వివరాలను తెలియజేస్తూ రేపు సాయంత్రంలోగా ఆయా పెండింగ్ దరఖాస్తుల వివరాలను, పెండింగ్ కారణాలను తెలియజేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను డిస్పోజల్ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ముందు 930 గంటలకు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలు పూర్తి రిపోర్టులో జిల్లా అధికారులు హాజరుకావాలన్నారు. అత్యవసర పరిస్థితిఉంటే మాత్రమే ప్రజావాణి రోజు జిల్లా అధికారులకు సెలవు మంజూరు చేస్తానని, జిల్లా అధికారులు తప్పకుండ తమ అనుమతి లేకుండ సెలవు పెట్టరాదన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై 98 ఆర్జీలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, పేదల సొంతింటి కల నెరవేరుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం నిట్టూరు, తురకల మద్దికుంట గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు, రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని, బిఆర్‌ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా రూ.22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రూ 6 కోట్లకు పైగా ఖర్చు పెట్టి వసతులు కల్పించి అందించామని అన్నారు. పాఠశాల యాజమాన్యం తదితరులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఎనగందుల ప్రదీప్, అరె సంతోష్, బండారు రామూర్తి, కాలబోనా మహందర్, సంధవేనా రాజేందర్, యెడల్లు శెంకర్, కట్కూరి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ కోలా అనిల్, గర్నేనేని సంపత్ రావు, నారాయణ, ఆంజనేయ రావు,అర్కూటీ సంతోష్, రాజేశం, వీరన్న, రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హాస్టల్స్ మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన 5 తహసీల్దార్ భవన నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని, ఆ దిశగా పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఇఇ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఒ రవీందర్, ఎఒ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిఎం రైతులతో ముఖాముఖి

రైతు నేస్తం కార్యక్రమం..!



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ యూనివర్సిటీలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని రైతు నేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం, మైదంబండ, ఖమ్మంపల్లి గ్రామాల్లోని రైతు వేదికల కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (విసి) ద్వారా1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమం, రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాగా ముత్తారం మండలంలోని మైదంబండ, ఖమ్మంపల్లి గ్రామాల్లోని రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు.

# విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, రమేష్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విద్యా హక్కు చట్టం, ప్రైవేట్, కాకర్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలుకు చర్యలు చేపట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్‌ఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించలేదని, ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు కృషి చేయలేదన్నారు. మరోపక్క విద్యార్థులు లేరనే సాకుతో రెండువేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు ప్రభుత్వం పూనుకుకోవడం సరికాదన్నారు. అదే విధంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విచ్చలవిడిగా పాఠశాలలను నెలకొల్పుతూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని, విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఏ ఒక్క పాఠశాలల్లోనూ చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత అడ్మిషన్లు ఇవ్వడం లేదని, కనీసం విద్యాశాఖకు మంత్రిని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాల్లో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాదే చట్టం అమలు చేస్తామని ప్రకటించగా మరో పక్క యాజమాన్యాలు ముందస్తు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ఇంకా కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎఐఎస్‌ఎఫ్ నగర అధ్యక్షుడు కేషబోయిన రాము, జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్, జిల్లా నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రజలను ఉపాధి హామీ పథకంలో చేర్చండి

సిపిఐ పట్టణ సహాయకార్యదర్శి రాజ్‌కుమార్ డిమాండ్



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :**హుస్నాబాద్ పట్టణంలోని పేద ప్రజలను ఉపాధి హామీ పథకంలో చేర్చాలని సిపిఐ పట్టణ సహాయకార్యదర్శి జనగాం రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోనే అతి చిన్న మున్సిపాలిటీగా ఉన్న హుస్నాబాద్ పట్టణం గ్రామ పంచాయతీ నుండి నగర, మున్సిపాలిటీగా ఏర్పడిన 90 శాతం ప్రజలు నిత్యం కూలి పని, వ్యవసాయం చేసుకుని జీవించే వారే ఎక్కువగా ఉన్నారని, వారి బ్రతుకులను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభకర్ పట్టణ, పేద, వ్యవసాయం చేసుకుని జీవించే వారి కోసం పేదల కష్టలను అలోచించి పట్టణ ప్రజలకు ఉపాధి హామీ పథకంలో చేర్చాలని రాజ్‌కుమార్ కోరారు. హుస్నాబాద్ పట్టణం అభివృద్ధి చెందినప్పటికీని పట్టణంలోని ఎంతో మంది పేద ప్రజలు అనేక సమస్యలపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికీ చాల మంది పేదలు కనీసం ఇళ్లు లేని వారు ఉన్నారని వారి సమస్యల కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన అన్నారు. పేదల ఉన్నంత వరకు ఎర్ర జెండ ఉంటుందని అన్నారు.

**సిపిఐ పార్టీ కోసం నిరంతరం పోరాటం చేస్తా :రాజ్‌కుమార్**

గత రెండు రోజుల క్రితం పట్టణంలోని జరిగిన సిపిఐ మహాసభలో పెద్దలు జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మండల కార్యదర్శి గడిపె మల్లేశ్‌తో పాటు సిపిఐ నాయకులు నాపై విశ్వాసంతో నన్ను పట్టణ సహాయ కార్యదర్శిగా నియమించినందుకు వారికి రుణపడి ఉంటానని అలాగే పట్టణంలోని పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ రాబోవు స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు నా వంతు కృషి చెస్తాన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధన

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పోటీ పరీక్షలలో అర్హత సాధించిన ఉపాధ్యాయులు మంచి బోధన అందిస్తారన్న విషయం తల్లిదండ్రులు గ్రహించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు ఇస్తున్న ప్రోత్సాహాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని వసతులతో పాటు మధ్యాహ్న భోజనం సైతం అందిస్తుందని తెలిపారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి బ్యాగులు పంపిణీ చేశారు. ఎంఇఒ ఆనందం, హెడ్‌మాస్టర్ నారాయణ స్వామి, ఉపాధ్యాయురాలు సుధారాణి, స్థానిక నాయకులు స్వామి గౌడ్, మడుపు మోహన్, శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి స్వాధీనం

అదనపు కలెక్టర్‌కు సిపిఐ నేతలు వినతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలోని 574 సర్వే నెంబర్‌లో గల 13. 18 ఎకరాల ప్రభుత్వ భూమిని భు భారతి పోర్టల్‌లో ప్రొహిబిటెడ్ లిస్టులో చేర్చడంతో పాటు సర్వే నెంబర్‌కు హద్దులు నిర్ణయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఐ నాయకులు సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ కు ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలో 574 సర్వే నెంబర్‌లోని 13 భూమి ఉందని, ఇది కొన్ని సంవత్సరాలుగా జ్యోతిష్మతి కళాశాల యాజమాన్యం ఆక్రమించి భవనాలు నిర్మించిందని, దీనిపై ఇప్పటికే ఎవరు చర్యలు తీసుకోకపోవడంతో కళాశాల యాజమాన్యం ప్రభుత్వ భూమిలో యధేచ్ఛగా భవనాలు నిర్మించి తరగతులు నిర్వహిస్తుందన్నారు. కరీంనగర్ హైదరాబాద్ నేషనల్ హైవేకు సమీపంలో ఉన్న సుమారు రూ.150 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఈ సర్వే నెంబర్లు కొలతలు వేసి స్వాధీన పరచుకోవాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలతో ఆక్రమిస్తామని ఆయన హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, ఉపాధ్యక్షులు కలుకం సాగర్ తదితరులు ఉన్నారు.

# రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిందే

జగిత్యాలలో ఎంఎల్‌సి కవిత వ్యాఖ్య



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు, సర్కార్ అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులను వేధింపులకు గురిచేస్తోందని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లెలోని నవదుర్గా పీఠ క్షేత్రం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు రాగ బిఆర్‌ఎస్ శ్రేణులు, ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఎంఎల్‌సి కవితకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్థానిక మహిళలు మాజీ జడ్‌పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్‌తో కలిసి కవిత కుంకుమ పూజలో పాల్గొనగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మీడియాతో కవిత మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ఎంపి దివికొండ దామోదర్ రావు ఎంపి లాడ్స్ నుంచి రూ.90లక్షలు ఆలయ అభివృది కోసం ఇవ్వగా అలాగే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ మరో 10 లక్షల రూపాయలతో కోటీ నిధులొచ్చినామని తెలిపారు. వానాకాలం పంట సీజన్ మొదలైన రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చిందని చెబుతూ అదికూడా 60 శాతం మంది రైతులకే ఇచ్చి మిగిలిన 40 మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తార, రైతులందరికి ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందురైతులకు ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరిని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత

జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డీవో మధుసూధన్, కోరుట్ల ఆర్డీవో జివాకర్‌రెడ్డి , మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు , కలెక్టరేట్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఎఐఎ ఇన్సూరెన్స్ ద్వారా రూ.38 లక్షల క్లెయిమ్ అందజేత



**ప్రజాపక్షం/కరీంనగర్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా సోమవారం రూ.38,19,129 ల చెక్కును అందజేశారు. వివరాల్లోకి వెళితే ఈ యేడాది మార్చిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన న్యాత అనిల్ కుమార్ ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. అయితే ముందుగా తీసుకున్న టాటా ఎఐఎ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. గత సెప్టెంబర్ 10, 2024న టాటా ఎఐఎ అర్ధవార్షిక ప్రీమియంగా రూ.58,711,00 చెల్లించి టాటాగ్యారంటీ రిటర్న్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఆయన నామినీగా ఉన్న న్యాత రాజేశ్వరి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం 38 లక్షల ఇన్సూరెన్స్ డబ్బులను నామినీకి అందజేశారు. బ్రాంచ్ ఎంప్లాయిస్ చంద్రశేఖర్, ఆదర్శ్, వీరాస్వామి, లీడర్స్ బాపురెడ్డి, రాజేందర్, వెంకటేస్, ఏజెంట్ పొన్నం రాకేష్, శేఖర్‌లు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు

పిసిసి ప్రధాన కార్యదర్శి కాశిపాక రాజేష్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మొదటిసారి కరీంనగర్‌కు విచ్చేసిన కాశిపాక రాజేష్‌కు నగరంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షుడు మడుపు మోహన్ ఆధ్వర్యంలో నగరంలోని అలుగునూర్ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కాశిపాక రాజేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మూల వెంకట రవీందర్ రెడ్డి, మహమ్మద్ ఖాజా ఖాన్, బోనాల మురళి, గడ్డం శ్రీరాములు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మొహమ్మద్ తాజుద్దీన్, కిమ్ ఫహద్, కొంపెల్లి కీర్తి కుమార్, బీర్ల అంజయ్య, గాలిపెల్లి రవీంద్ర, తప్పట్ల అంజయ్య తదితరులు కాశిపాక రాజేష్‌ను పూలమాలతో సత్కరించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి కోతిరాంపూర్, కమాన్ మీదుగా ఇందిరాచౌక్ వద్దకు చేరుకోగా యూత్ కాంగ్రెస్ నాయకులు కిమ్ ఫహద్ ఆధ్వర్యంలో క్రేన్‌తో భారీ గజమాల వేసి టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. డిసిసి కార్యాలయం చేరుకున్న అనంతరం సమావేశంలో నూతన పిసిసి ప్రధాన కార్యదర్శి కాశిపాక రాజేష్ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌యుఐ విధ్యార్థి నాయకునిగా రాజకీయ ఆరంగేట్రం చేసి మండల స్థాయి నాయకునిగా జిల్లా రాష్ట్రస్థాయి నాయకునిగా పార్టీ కోసం కష్టపడ్డ ఒక సాధారణ కార్యకర్త అయిన తనను పార్టీ అదిష్టానం గుర్తించి పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎఐసిసి అగ్రనేత కొప్పుల రాజు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయ రంగంలో రాణించాలని యువతకు కాంగ్రెస్ పార్టీ సరైన వేదిక అని, వాటి కోసం కష్టపడ్డ కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుందని, అందుకు తానే నిదర్శనమన్నారు. త్వరలోనే జిల్లాలో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను కలిసి జిల్లాలోని పార్టీ కార్యకర్తల సమస్యలను పార్టీ అధిష్టానానికి తెలియజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు శ్రావణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్య, అహమ్మద్ అలీ, బాలబద్రి శంకర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కాశిపాక రమేష్, యనమల మంజుల, ఖాజా ఖాన్, బేతి సుధాకర్ రెడ్డి, హస్తపురం రమేష్, గడ్డం శ్రీనివాస్, కాంప్లె కీర్తి కుమార్, పెద్దిగారి తిరుపతి, తోట అంజయ్య, తీట్ల ఈశ్వరి, మూల జైపాల్, చింతల కిషన్, జొన్నల రమేష్, గోపాల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:** జిల్లా ఎస్‌పిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పటేల్ కాంతిలాల్ సుభాష్ను సిర్పూర్ ఎంఎల్‌ఏ హరీష్ బాబు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను ఎస్‌పి దృష్టికి తీసుకెళ్లారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆయన కోరారు. ఎస్‌పిని కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, నాయకులు ప్రసాద్ గౌడ్, మాటూరి జయరాజ్, మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు

## పిసిసి ప్రధాన కార్యదర్శిగా గిరిజా షెట్కార్ నియమకం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** పిసిసి రాష్ట్ర కార్యవర్గంలో గిరిజా షెట్కార్‌ను ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారీ చేసిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌కు బయలుదేరి ఆమె నివాసంలో గిరిజా షెట్కార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి తమ అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ అభ్యున్నతి కొరకు కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ హైదరాబాద్ వెళ్ళిన వారిలో నాయకులు జయప్రదీప్, హన్మండ్లు, సూరత్‌రెడ్డి, గౌస్ రామలింగంతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జిపి భవన నిర్మాణం పూర్తి చేయాలని వినతి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మండలకేంద్రంలోని బంజపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలంటూ స్థానిక తహసీల్దార్ బిక్షపతికి సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఎంపీడీఓతో కలిసి తహసీల్దార్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ భవనం లేకపోవడంతో ప్రజాపాలన కుంటుపడిందని, వెంటనే పక్కా భవనం నిర్మించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు అనీస్‌పటేల్, రాముురాథోడ్, గాండ్ల రమేష్, జమీల్, పసుల రాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**ప్రజాపక్షం / వాంకిడి :** ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ వెల్లడించారు. సుమారు రూ. 15 వేల విలువైన 5 కేజీల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ ప్రశాంత్ వివరాలు వెల్లడించారు. వాంకిడి మండలంలోని బంబార గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు వస్తున్న ఎంహెచ్ 34 ఎహెచ్ 0391 నంబర్ గల బైక్‌ను గుర్తించారు. బైక్‌పై అనుమానాస్పదంగా వస్తున్న మహారాష్ట్రలోని రాజుర తాలూకా, సుకడ్‌పల్లికి చెందిన మాడావి మోతీరామ్‌ను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, అతని వద్ద నకిలీ పత్తి విత్తనాలు లభ్యమయ్యాయని వెల్లడించారు. పట్టుబడిన విత్తనాలను మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో పంచనామా నిర్వహించి, స్వాధీనం చేసుకున్నామని, నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎఎస్ఐ పోశెట్టి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



**ప్రజాపక్షం/మాక్లూర్:** మండలంలోని కొత్తపల్లి గ్రామశివారులో ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో జన్నెపల్లి గ్రామానికి చెందిన నూతుల అబిషేక్ (26) యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం దేవినేని రాజేష్ పొలం పనులు ముగించుకుని ట్రాక్టర్‌పై లేబర్సను తీసుకెళుతుండగా ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఒకేసారి బలంగా గుద్దుకోవటంతో తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించటంతో సోమవారం మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## టిప్పర్ ఢీకొని యానిమేటర్ మృతి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన తరుణ్ అనే యువకుడు సంగారెడ్డి జిల్లా ఆమీన్పూర్ మండలం బీరంగూడ ప్రాంతంలో నివసిస్తూ ఒక ప్రైవేటు కంపెనీలో యానిమేషన్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో బాగంగా మృతి చెందిన తరుణ్ అనే యువకుడు తన సొంత పనిమీద స్కూటి పై వెళుతుండగా బీరంగూడలో ఉన్నటువంటి భ్రమరాంబిక మల్లికార్జు దేవాలయం సమీపంలో టిప్పర్ డ్రైవర్ బాస్కర్ రెడ్డి నెంబర్ (టీ ఎస్ 15 యుసి 8819 అజాగ్రత్తగా నడిపి తరుణ్ అనే యువకుడి స్కూటీ గుద్దడం వలన తీవ్ర గాయాలు పాలు అయ్యాయి. సమీపంలోని ప్రాంతవాసులు తరుణ్ బంధువులకు సమాచారం ఇవ్వడంతో తీవ్ర గాయాల పాలైన తరుణ ని బంధువులు సమీపంలోని ఒక ఆసుపత్రికి తీసుకొని పోయారు. ఆసుపత్రి సిబ్బంది తరుణ్ ని పరీక్షించగా అప్పటికే తరుణ్ అనే యువకుడు మరణించాడని ఆసుపత్రి సిబ్బంది బంధువులకు తెలిపారు.ఈ ప్రమాదానికి కారకులు అయినటువంటి వ్యక్తి టిప్పర్ డ్రైవర్ బాస్కర్ రెడ్డి, మీద కేసు నమోదు చేసి శిక్ష వేయాలని పోలీసులను మృతి చెందిన తరుణ్ బంధువలు పోలీసులను కోరారు.

# అర్జీలకు సత్వరమే పరిష్కారం

ప్రజావాణికి 123 ఫిర్యాదులు
కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి





**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డీపీఓశ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్‌లకు అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ యోగా దినోత్సవం పోస్టర్లు ఆవిష్కరణ:** 1వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన గోడప్రతులు, కరపత్రాలను కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. 21 న ఉదయం 6.55 నుండి 8.30 వరకు జిల్లా కేందరలోని ఆర్మూర రోడ్డులోని శ్రీరామ గార్డెన్స్‌లో సామూహిక యోగ సాధన ప్రదర్శన ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువజన సంఘాలు, మహిళా మండళ్లు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, కీర్డాకారులు, అన్ని వర్గాల వారు సామూహిక యోగ సాధనలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఆయూష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ జె.గంగాదాస్, వైద్యులు తిరుపతి, వెంకటేష్, డీపీయం వందన, ఫార్మసిస్ట్ ఎన్. పురుషోత్తం, బిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో చర్యలు

కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/నస్పూర్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భూకబ్జాకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేయండి

డిఎస్‌పిని అదేశించిన రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** దళితుల భూ కబ్జా కు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేయాలని రాష్ట్ర ఎస్‌సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తూప్రాన్ డిఎస్పి ని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ కార్యాలయం లో చైర్మన్ బక్కి వెంకటయ్యను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించి న చైర్మన్ తూప్రాన్ డిఎస్‌పికి ఫోన్ చేసి చేగుంట మండలం పొలం పల్లి లో సర్వే నెంబర్ 218 లో అర ఎకరం భూమి అమ్మిన వారె తిరిగి భూ కబ్జాకు పాల్పడి అక్రమంగా సెల్ టవర్ ను ఏర్పాటు చెసిన వారి పై చర్యలు తీసుకొవాలని అదేశించారు. నింధితుల పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినందున నిందితుల పై చర్యలు తీసుకొవాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో దళిర నాయకులు సామాల అశోక్, కొండి స్వామి లు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టర్ పి.పావీణ్య




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా ఐసీసీ సమావేశ మందిరంలో జిల్లా యువజన ,క్రీడా శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ హైదరాబాద్ వారు హకీంపేట ఆర్ ఎస్ ఎస్ కరీంనగర్ ఆర్ఎస్ఎస్ ఆదిలాబాద్ లో ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు బాలబాలికల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. హకీంపేట, బాలురకు 20, బాలికలకు 20. కరీంనగర్, బాలురకు 20, బాలికలకు 20, అదిలాబాద్ బాలురకు 20, బాలికలకు 20 మొత్తం సీట్లు 120అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మండల స్థాయి ఎంపికలు 16 జున్ నుండి 19 జూన్ 2025 వరకుఎంపికల షెడ్యూల్ జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 25,26 తేదిలలో ఉదయం 9.00 గంటలకు డా. బిఆర్ అంబేద్కర్ స్టేడియం సంగారెడ్డి లో ప్రారంభమవుతాయని తెలిపారు.

అర్హతలు : 4వ తరగతి ప్రవేశానికి 01.09.2016 నుండి 31.08.2017 మద్య జన్మించిన విద్యార్థులు అర్హులు రాష్ట్ర స్థాయి ఎంపికలు జిల్లాలో ఎంపికలు జిల్లాలో ఎంపికైన 20 బాలురు ,20 బాలికలు హకీంపేటలోజరిగే రాష్ట్ర స్థాయి ఎంపికల్లో జులై 3 ,4,2025 పాల్గొంటారు. వెంట తీసుకురావలసిన పత్రాలు 1 పుట్టిన తేది ,చదువుతున్న పాఠశాల నుండి సర్టిఫికెట్ ,2,4వ తరగతి బోనఫైడ్ ,3 ఆదార్ కార్డు ,4 పాస్ పోర్ట్ సైజు 5 పోటోలు 5,3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ 6, కమ్యూనిటీ సర్టిఫికెట్ అవసరమని తెలిపారు.

**ఎంపిక విధానం:** వైద్య పరీక్షలు అనంతరం క్రింది శారీరక సామర్థ్య పరీక్షలలో విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఎత్తు బరువు 30మీ ఫ్లయింగ్ స్టార్ట్ పరుగులు స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ల పరుగు మెడిసిన బాల్‌తో వర్టికల్ జంప్ ఫ్లెక్స్ బిలిటీ టెస్ 6X10 మీటర్ల షటిల్ రన్, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ 07062025 నుండి ఆన్లైన్ నమోదు ప్రక్రియ పారంభమవుతుంది. విద్యార్థులు తమ మొబైల్ ద్వారా “ loss telangana .gov. in వెబ్ సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర సమాచారం కొరకు జిల్లా యువజన ,క్రీడా శాఖ కార్యాలయం సంగారెడ్డి పోన్ నె. 7981798957ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జిల్లా యువజన ,క్రీడా శాఖ అదికారి ఖాసీం బేగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐడిఎ బొల్లారం పోలీసు స్టేషన్ నూతన భవనానికి శంకుస్థాపన

ఎంపి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా ఐడిఏ బొల్లారం పోలీసు స్టేషన్ నూతన భవనానికి లోక్ సభ ఎంపి రఘునందన్‌రావు , స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్ 2 ఐజి వి.సత్యనారాయణ ,జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ హెటరో ల్యాబరేటర్ డైరెక్టర్ మోహన్ రెడ్డి యాజమాన్యం ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో లోకసభ ఎంపి రఘునందన్‌రావు ,స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎమ్మెల్సీ చేతులు మీదుగ ఐడిఏ బొల్లారం నూతన పోలీసు స్టేషన్ భవనానికి భూమి పూజ శంకుస్థాపన గావించారని పటాన్ చెరు డిఎస్పీ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ హెటిర ల్యాబరేగరీ సంస్థ సుమారు రూపాయలు 3.5 కోట్ల వ్యయంతో కార్పోరేట్ కార్యాలయాన్ని తలపించే విధంగా ఆధునాతన హంగులతో బొల్లారం పోలీసు స్టేషన్ నూతన భవనాన్ని నిర్మంచనున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ 2 ఐజి వి. సత్యనారాయణ ,జిల్లా ఎస్పీ పరితోష్, ఫంకజ్, హిటీరో ల్యాబరేటర్ డైరెక్టర్ మోహన్ రెడ్డి బొల్లారం, ఎస్‌హెచ్ఓ రవీందర్‌రెడ్డి సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్స్ హెటీరో ల్యాబరేటరి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు చెల్లించాలి


సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్



**ప్రజాపక్షం/కోటగిరి:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సిపిఐ నాయకులు అధికారినికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విట్టల్‌గౌడ్ మాట్లాడుతూ.. కోటగిరి గ్రామంలో గత ప్రభుత్వంలో సుమారు 170 మంది ఇండ్లను నిర్మించుకున్నారన్నారు. అప్పులు చేసి ఇండ్లను నిర్మించుకుంటే లబ్ధిదారులకు ఒకటి, రెండు, మూడు బిల్లులు ఇచ్చి మిగతా రెండు బిల్లులు ఇవ్వలేదన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పందించి ఇండ్లు నిర్మించుకున్న వారికి బిల్లులను ఇప్పించేలా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన ఇప్పటికీ లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వలేదని విమర్శించారు. లేని ఏడల సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ ముజీఫ్, మక్కయ్య, నజీర్, హమ్మద్, సాయిలు, తిరుపతి, గంగారాం, చిన్న సాయిలు, గఫూర్, సాయవ్వ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచవద్దని ఆయన స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రెవెన్యూ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రాథోడ్ డబ్లి తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరగా, పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామానికి చెందిన నందిపేట రాజయ్య తాను దివ్యాంగుడినని, తనకు మూడు చక్రాల బండి మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. అలాగే కాగజ్‌నగర్ పట్టణం లోని నజురుల్ నగర్ 2వ క్యాంపుకు చెందిన సుమ మల్లిక, వాంకిడి మండలం జైత్‌పూర్ కు చెందిన గోలే వెంకట్రావు తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దహేగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ తెగలకు చెందిన పర్ధాన్ కులస్థులైన రైతులు, తాము సాగు చేసిన భూమిని ఇతరులు ఆక్రమించినందున తమకు న్యాయం చేయాలని కోరారు. బెజ్జూరు మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన నిట్లూరి పార్వతి, తనకు తాటిపల్లి శివారులో దళిత బస్తీలో ఇచ్చిన భూమిని కొలతలు చేసి హద్దులు నిర్ణయించాలని కోరారు. గ్రామ పంచాయతీలలోని నర్సరీలు, అటవీశాఖ నర్సరీలలో లక్ష్య సాధనకు అనుగుణంగా మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అధికారులు సమన్వయంతో కృషిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## జడ్జీని కలిసిన నూతన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కలెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీవిఎన్. భరతలక్ష్మీ ని మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జీ ఛాంబర్‌లో ఆమెకు పూలమొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

ఎస్‌పి శ్రీనివాసరావు




**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలు పోతున్నాయని, మరికొంతమంది క్షతగాత్రులు అవుతున్నారని దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అల్లాదుర్గం 161 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని దీనిపై ప్రణాళికబద్ధంగా నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలు, దొంగతనాలు నియంత్రించాలని, పోలీసులకు సూచనలు చేశారు. గ్రామాల్లో ప్రత్యేక నిగా ఉంచాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు వారిపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తగిన న్యాయం చేయాలని తెలిపారు. ప్రమాదాలు జరిగే స్పాట్లను గుర్తించి ప్రమాదాలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువ జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు మూసివేసి భవనాల నిర్మాణం

చూసీచూడనట్లు అధికార యంత్రాంగం




**ప్రజాపక్షం/చెన్నూరు:** చెన్నూరు పట్టణానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు కల్వర్టును పూర్తిగా మట్టితో కప్పేసి, నాలా స్థలాన్ని ఆక్రమించడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి కల్వర్టును మాయం చేయడంతో పాటు నాలా స్థలాన్ని ఆక్రమించి ఓ భారీ ఇంటి నిర్మాణం చేపట్టినా, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో మరోపక్క నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం భారీగా కురిసిన వర్షాలతో కల్వర్టు మూసి ఉన్న కారణంగా, కల్వర్టుకు ఆనుకుని ఉన్న జాతీయ రహదారితో పాటు సమీప ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, అధికార పార్టీ నాయకుడు కల్వర్టుకు అడ్డుగా పోసిన మట్టిని తొలగించడంతో పాటు, నాలాను తిరిగి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రీల్

## ‘అఖండ-2’ తాజా షెడ్యూల్



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న అఖండ సీక్వెల్ 'అఖండ2' సినిమా రెగ్యులర్‌గా షూటింగ్ జరుపుకుంటోంది. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో కొత్త షెడ్యూల్ ప్రారంభమయింది. బాలకృష్ణ తో పాటు చిత్రంలోని తారాగణం అందరూ ఈ షెడ్యూల్ లో పాల్గొంటున్నారు. చిత్రంలోని కీలకమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తారు. ఇటీవలే జార్జియాలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేశారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్త హీరోయిన్‌గా నటిస్తోంది. దర్శకుడు రవి రాజా పినిశెట్టి తనయుడు ఆది పినిశెట్టి ఇందులో చాలా కీలమైన పాత్రలో కనిపిస్తారు. ఇటీవల విడుదల చేసిన టీజర్ కు భారీ రెస్పాన్స్ వచ్చిందని నిర్మాతల్లో ఒకరైన రామ్ ఆచంట తెలిపారు. ఉన్నతమైన సాంకేతిక విలువలతో ఈ సినిమాను నిర్మిస్తున్నామన్నారు. అన్ని పనులు పూర్తి చేసి దసరా కానుకగా సెప్టెంబర్ 25న అఖండ2ను ప్రేక్షకుల ముందుకు తీసుకురడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.



## ‘కుబేర’ ట్రైలర్ మైండ్ బ్లోయింగ్


### ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రాజమౌళి

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న నటించిన పాన్ఇండియా మూవీ 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాల దర్శకుడు రాజమౌళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కుబేర ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. శేఖర్ కమ్ముల చాలా దృఢ నిశ్చయం కలిగిన మనిషి. తను నమ్మిన సిద్ధాంతానికి ఏది అడ్డు వచ్చినా ఒక్క ఇంచ్ కూడా పక్కకు జరగరు. ఆ క్వాలిటీని నేను చాలా ఎడ్మైర్ చేస్తాను. శేఖర్ ఆయన నమ్మిన సిద్ధాంతాల మీద సినిమాలు తీస్తారు. ఆయన అలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. ఒక రిచ్ ప్రపంచంలో నాగర్జున, పూర్ ప్రపంచంలో ధనుష్.. సినిమా కథ గురించి ఏమి చెప్పకుండా ఈ రెండు క్యారెక్టర్స్ ని చూపించడం చాలా ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. శేఖర్ కమ్ముల తన సినిమాని ట్రైలర్‌లోనే చెప్పేస్తారు. కానీ కుబేర విషయానికి వస్తే నాకు ఒక సస్పెన్స్ సినిమా లాగా అనిపిస్తుంది. నాగార్జునని ధనుష్‌ని ఎలా కలిపిపాడు? వాళ్ళ మధ్య డ్రామా ఏంటి? అనేది చాలా క్యూరియాసిటిగా అనిపిస్తుందని రాజమౌళి అన్నారు. హీరో నాగార్జున మాట్లాడుతూ.. ఇది కేవలం శేఖర్ కమ్ముల ఫిలిం. మేమందరం ఇందులో పాత్రలు మాత్రమే. ఆయన కంఫర్ట్ జానే నుంచి బయటికి వచ్చి తీసిన సినిమా. మమ్మల్ని కూడా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకొచ్చాడు. మాయాబజార్ చూసినప్పుడు అది కె.వి రెడ్డి ఫిల్మ్ అంటాం. లాగే కుబేర కూడా శేఖర్ కమ్ముల ఫిలిం. శేఖర్ కమ్ముల కోసమే ఈ సినిమా చేయడం జరిగిందని చెప్పారు. హీరో ధనుష్ మాట్లాడుతూ ఇది నాకు 52వ తమిళ్ సినిమా, రెండవ తెలుగు సినిమా. శేఖర్ కమ్ముల నాకు 'సార్' సినిమాకి ముందే ఈ కథ చెప్పారు. నా రెండో సినిమా ఆయనతో చేయడం చాలా ఆనందం. కుబేరలో అద్భుతమైన క్యారెక్టర్ ఇచ్చినందుకు శేఖర్‌కు ధన్యవాదాలు. నాగార్జున దగ్గర నుంచి చాలా విషయాలు నేర్చుకున్నా అన్నారు.

దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ప్రతి సినిమా కూతురు లాంటిది కొడుకు లాంటిదని చెప్తుంటాను. కుబేర మాత్రం తల్లి ప్రేమ లాంటిది. బిచ్చగాడు అయినా కోటీశ్వరుడైన తల్లి ప్రేమ ఒక్కటే. అలాంటి ఐడియాల జీతో కథ రావడం అదృష్టంగా భావిస్తున్న. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సినిమా సరస్వతి దేవి తలెత్తుకుని చూస్తుంది. ఇది చాలా కొత్త సినిమా. ఇంతకుముందు మీరు ఎప్పుడు చూడని సినిమా. అంత ఫ్రెష్ గా ఉంటుంది. ఏ రాష్ట్రంలో ఆడియన్స్ అయినా ఇది మా సినిమా అనుకునేలా వచ్చింది. ట్రూ పాన్ ఇండియన్ మూవీ. ఇందులో నవ్వు ఎమోషన్ ఏడుపు థ్రిల్ ఆశ్చర్యం బాధ అన్ని కలగలిపి ఉంటాయి. కుబేర ఫెంటాస్టిక్ ఫిలిం అని చెప్పారు. సినిమాల్లో ఏదైనా చెయ్యగలమనే నమ్మకాన్ని కలిగించిన దర్శకుడు రాజమౌళి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ రష్మిక ఇతర నటీనటులు పాల్గొన్నారు. అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్ఎల్‌పి సంయుక్తంగా నిర్మించారు. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రానికి నిర్మాతలు. ఈ సినిమా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఆంధ్రా కింగ్ తాలూకా

### రామ్ ఉపేంద్ర పై కీలక సన్నివేశాల చిత్రీకరణ



రామ్ ఉపేంద్ర పై కీలక సన్నివేశాల చిత్రీకరణ రామ్ పోతినేని హీరోగా మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రం కోసం కీలక సన్నివేశాల చిత్రకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. పి.మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర ఇందులో కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం రామ్, ఉపేంద్రలపై సినిమాలోని అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నామని నిర్మాతల్లో ఒకరైన వై.రవి శంకర్ తెలిపారు. ఉపేంద్ర ఈ సినిమాలో సూపర్ స్టార్ సూర్య కుమార్ అనే పాత్రలో నటిస్తున్నారు. అల్యూమినియం ఫ్యాక్టరీలో పదిరోజుల పాటు షూటింగ్ జరుగుతుంది. సినిమాలో హైలెట్‌గా నిలిచే రామ్, ఉపేంద్ర మధ్య వచ్చే సన్నివేశాలను ఇక్కడ తీస్తున్నామని ఆయన చెప్పారు. టాకీ పార్ట్‌లో ఎంతో కీలకమైన సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరిస్తామని పేర్కొన్నారు. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బొర్సే కథానాయికగా నటిస్తోంది. ఇతర పాత్రల్లో రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వైటివి గణేష్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సిద్ధార్థ నూని, సంగీతం వివేక్ మెర్విన్, జాతీయ అవార్డు విజేత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

## శివుడి అనుగ్రహం ‘కన్నప్ప’ చిత్రంపై ఉండాలి

### ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో మోహన్‌లాల్



హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమా విడుదలకు ముస్తాబవుతోంది. మోహన్ బాబు, ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ నటించిన ఈ పాన్ ఇండియా మూవీ ట్రయిల్ కేరళలో రిలీజ్ చేశారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మించారు. ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ విడుదల అనంతరం నటుడు మోహన్ లాల్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం అంతా ప్యాన్ ఇండియన్ ట్రేండ నడుస్తోంది. భాషా హద్దుల్లేకుండా సినిమాల్ని తీస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి చిత్రంలో నేను కూడా భాగమైనందుకు ఆనందంగా ఉంది. అన్ని భాషల నటీనటులు, ఆర్టిస్టులు, టెక్నీషియన్లు కలిసి ఈ మూవీని చేశారు. ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన మెహన్ బాబు , విష్ణుకి థాంక్స్. శివుడుకి కన్నప్ప గొప్ప భక్తుడు. అలాంటి గొప్ప భక్తుడి కథను ఎంతో గొప్పగా నిర్మించారు. న్యూజిలాండ్‌లో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు.ఆ శివుడి అనుగ్రహం ఈ 'కన్నప్ప' చిత్రంపై ఉండాలని కోరుకుంటున్నాను. జూన్ 27న ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. ఈ మూవీ పెద్ద విజయం సాధించాలని ఆశిస్తున్నాను' అని అన్నారు. డా. మోహన్ బాబు మాట్లాడుతూ ''మోహన్‌లాల్ నాకు సోదరుడి వంటి వారు. ఇక్కడ మోహన్‌లాల్‌తో ప్రియదర్శిని తీసిన 'చిత్రం' మూవీని తెలుగులో నేను 'అల్లుడు గారు' అని రీమేక్ చేశాను. అలా జీరో నుంచి మళ్లీ స్టార్ హీరోగా నిలిచాను. అలా మా బంధం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు లాల్ ఏమాత్రం మారలేదు. శారీరకంగా, మానసికంగా అలానే ఉన్నారు. స్వచ్ఛమైన ఆలోచనలు, హృదయం ఉన్న వారే ఇలా ఉండగలుగుతారు. మోహన్‌లాల్ గారు గొప్ప నటులు. ఆయన ఎంత స్థాయిలో ఉన్నా కూడా వెంట ఒక మేకప్ మెన్ మాత్రమే వస్తారు. మా అందరి కంటే సెట్‌లోకి ముందు వస్తుండేవారు. ఈ మూవీ కోసం ఇంత వరకు మోహన్‌లాల్ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఆయన చూపించిన ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. లాల్ గారితో నటించే అవకాశం విష్ణుకి వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నా ఇన్నేళ్ల కెరీర్‌లో ఆయనతో కలిసి ఎప్పుడూ నటించలేకపోయాను. ఇప్పుడైనా నాకు ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్నాను. అని చెప్పారు. విష్ణు మంచు మాట్లాడుతూ ఈ మూవీ ఆ శివుడి ఆశీస్సులతోనే జరిగింది. మా చిత్రం జూన్ 27న రాబోతోంది. మోహన్‌లాల్ కు నేను పెద్ద అభిమానిని. ఆయన నాకు తండ్రి సమానులు. ఆయన మా కుటుంబ సభ్యులు. మోహన్‌లాల్ ప్రభావం అన్ని తరాలపై ఉంటుంది. ట్రైలర్ చూస్తే మోహన్‌లాల్ పాత్ర ఏంటో అర్థం అవుతోంది. ఆ సర్ ప్రైజ్ ఏంటో నేను ఇప్పుడే చెప్పలేను. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా పూర్వ జన్మ సుకృతం అని తెలిపారు. ఇతర పాత్రల్లో అర్పిత్ రంకా, ముఖేష్ రిషి, ఆశీర్వాద్, ఆంటోని పెరంబవూర్, నటించారు.


## గద్దర్ అవార్డ్‌తో గర్వంగా ఉంది

### బాల నటి బేబి హారిక



మెర్సీ కిల్లింగ్ సినిమాలో తొలిసారిగా నటించిన తనకు తెలంగాణ గద్దర్ ఫిలిం ఉత్తమ బాల నటి అవార్డు రావడం ఎంతో గర్వంగా ఉందని బాల నటి బేబి హారిక అన్నారు. ఎమోషనల్ కథనాలను సమాజంలో జరిగే కొన్ని సంఘటనలను తీసుకొని డైరెక్టర్ సూరపల్లి వెంకటరమణ మెర్సీ కిల్లింగ్ సినిమాను తీశారు, నన్ను నమ్మి ఈ సినిమాలో నాకు ప్రధాన పాత్ర ఇచ్చిన డైరెక్టర్ సూరపల్లి వెంకటరమణకు కృతజ్ఞతలు. నాకు నటనలో ఎన్నో మెలుకవలు నేర్పించడమే కాకుండా తనకు కావాల్సిన కంటెంట్‌ను నా దగ్గర నుండి రాబట్టుకున్నారు, ఈ గుర్తింపు రావడానికి నాకు దోహదపడ్డారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత బాల కామేశ్వరికి కృతజ్ఞతలు, నాకు అవార్డ్ ప్రదానం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని బేబి హారిక అన్నారు.

## డబ్బింగ్ చెప్తున్న నిధి అగర్వాల్



ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజాసాబ్ సినిమా ఒక పక్క ట్రైలర్ రిలీజ్ చేసి ప్రమోషన్ పనుల్లో బిజీగా ఉంటూనే, మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుపుకుంటోంది. హీరోయిన్ నిధి అగర్వాల్ తొలిసారిగా ఈ సినిమా కోసం తెలుగులో డబ్బింగ్ చెప్తోంది. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం రీ రికార్డింగ్ పనుల్లో తమన్ బిజీగా ఉన్నారు. డిసెంబర్ 5న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## సుహాస్ కొత్త సినిమా ప్రారంభం



త్రిశూల్ విజనరి స్టూడియోస్ బ్యానర్‌పై సుహాస్, శివానీ జంటగా నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. రామానాయుడు స్టూడియోలో సోమవారం జరిగిన ఈ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవంలో హీరో హీరోయిన్లపై కల్కి సినిమా దర్శకుడు నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టారు. నటుడు సత్యదేవ్ కెమెరా స్విచాన్ చేశారు. మూహూర్తపు సన్నివేశానికి వంశీ నందిపాటి దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు కథా రచయిత ప్రశాంత్ శణ్ముఖ్, నిర్మాత నరేందర్ రెడ్డి, దర్శకుడు గోపి.

## ఐఅండ్‌పిఆర్ స్పెషల్ కమిషనర్‌గా ప్రియాంక బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర సమాచార పౌర సంబంధాల ప్రత్యేక కమిషనర్‌గా సి.హెచ్.ప్రియాంక సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇది వరకు ప్రత్యేక కమిషనర్‌గా ఉన్న హరీష్‌ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర జెన్‌కో ఎం.డిగా బదిలీ చేసి, ఈ స్థానంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీగాఉన్న సి.హెచ్.ప్రియాంకను సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బదిలీ చేసిన విషయం తెలిసిందే. దీంతో సచివాలయంలో హరీష్ నుండి సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌తో పాటు తెలంగాణా ఫిలీం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎం.డిగా కూడా ప్రియాంక బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించిన ప్రియాంకను సమాచార శాఖ, ఫిలీం డెవలప్ మెంట్ కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అనంతరం సమాచార పౌరసంబంధాల శాఖ కార్యక్రమాలు, పనితీరు పట్ల అధికారులతో ప్రత్యేక కమిషనర్ ప్రియాంక సమీక్ష నిర్వహించారు. కాగా జెన్‌కో ఎం.డిగా వెళ్లిన హరీష్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

## టిజిటిడిసి ఎండిగా బాధ్యతలు స్వీకరించిన వల్లూరి క్రాంతి



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టిజిటిడిసి) మేనేజింగ్ డైరెక్టర్‌గా వల్లూరు క్రాంతి సోమవారం హిమాయత్‌నగర్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిజిటిడిసి అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఆ తరువాత టిజిటిడిసి కార్యాలయంలో ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. అలాగే సచివాలయంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎసిబికి చిక్కిన ఇద్దరు అవినీతి అధికారులు

ప్రజాపక్షం/సంగారెడ్డి/ములుగు : రాష్ట్రంలో సోమవారం ఎసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో మరో ఇద్దరు అవినీతి అధికారులు పట్టుబడ్డారు. ఇప్పటికే లంచం తీసుకుంటున్న ఎంతోమంది అధికారులు ఎసిబికి పట్టుబడ్డా కానీ కొందరి ప్రవర్తనలో మార్పు రావడం లేదు. వివరాల్లోకి వెళ్తే... ఇంటి నెంబర్, వాటర్ సర్వీసింగ్ షెడ్ ఏర్పాటు కోసం లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా గ్రామ పంచాయతీ సెక్రటరీ పట్లోళ్ల నాగలక్ష్మి, ములుగు జిల్లాలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఈఓ పాణిని, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్‌లను ఎసిబి అధికారులు పట్టుకున్నారు.



**సంగారెడ్డిలో...** ఇంటి నెంబర్, వాటర్ సర్వీసింగ్ షెడ్ ఏర్పాటు కోసం లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా గ్రామ పంచాయతీ సెక్రటరీని ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఎసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బుదేరా గ్రామ పంచయతీలో ఆ గ్రామానికి చెందిన వారు వాటర్ సర్వీసింగ్ షెడ్ నిర్మాణానిక పర్మిషన్ అదే విధంగా నూతన హౌస్ నంబర్ కేటాయింపు కోసం గ్రామ కార్యదర్శి పట్లోళ్ల నాగలక్ష్మి, రూ.8వేలు లంచాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో భాదితులు ఏసీబీ అధికారులను సంప్రదించారు. కాగా సోమవారం బుదేరాలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ. 8 వేల లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమెను అరెస్టు చేసిన ఎసిబి అధికారులు నాంపల్లిలో కోర్టులో ప్రవేశ పెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా లంచం కావాలని అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు గానీ 9440446106 వాట్సాప్ నెంబర్‌కు పిర్యాదు చేయాలని సూచించారు.


**ములుగులో..**



ములుగు జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో డిఈఓ పాణిని, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్‌లు ఏసిబికి రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. కన్నాయిగూడెం మండలం లక్ష్మీ పురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సిక్ లీవ్ పూర్తయి మరల తన పోస్టింగ్ కోసం డిఈఓ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అయితే ఆ ఉపాధ్యాయుడి ఫైల్‌ను ముందుకు కదపడానికి అధికారులు ఏకంగా రూ.20వేలు లంచం డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని బాధిత ఉపాధ్యాయులు ఏసిబికి ఫిర్యాదు చేయగా ఏసిబి అధికారులు ముందస్తుగా పథకం వేసి రెడ్ హ్యాండెడ్‌గా అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ములుగు డిఈఓ పాణిని రూ.20వేలు, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్ రూ.5వేలు తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

## తిరస్కరించండి

(మొదటి పేజీ తరువాయి)



నిబంధనలను ఉల్లంగిస్తున్నారని, ఇది ముమ్మాటికి పక్క రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్ల చేస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టుల విస్తరణకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్‌తో పాటు సాంకేతిక సలహా మండలి సూచబలకు విరుద్ధంగా అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండానే భారీ మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆయన ఆరోపించారు దీంతో గతంలోనే కేంద్రం పనులను నిలిపి వేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని 2026 జులై 2 వరకు పొదగించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఇదే అంశంపై తెలంగాణా రాష్ట్రంతో పాటు ఛత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాలు వ్యతిరేకత వ్యక్తం చేసినప్పటికీ పనులు కొనసాగడంపై ఆయన తీవ్ర ఆక్షేపణీయమన్నారు. పోలవరం ప్రాజెక్టును భారత ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ ప్రాధమికంగా ఆమోదించిన భాగాలకు మాత్రమే నిధులు రీఎంబర్స్మెంట్ కొనసాగుతుందన్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతూ భారీ మార్పుల చేపట్టిందని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

## ఇది యుద్ధ శకం కాదు

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు ఇద్దరూ ఉద్ఘాటించారు. చర్చల అనంతరం మోదీ–క్రిస్టోడౌలిడ్స్ ఇద్దరూ కలిసి పత్రికాగోష్ఠిలో మాట్లాడారు. ఇది యుద్ధ శకం కాదని తాము ఇద్దరం చర్చల్లో ఏకాభిప్రాయం వ్యక్తం చేశామని పత్రికాగోష్ఠిలో మోదీ చెప్పారు. ప్రపంచ పరిణామాలు, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక మైత్రీబంధం,సహకారం గురించి విస్తారమైన అంశాలపై తామిద్దరం చర్చలు జరిపామని క్రిస్టోడౌలిడ్స్ చెప్పారు. పశ్చిమ ఆసియా, యూరప్‌లలో ప్రస్తుతం జరుగుతున్న సంఘర్షణలపట్ల సైప్రస్ అధ్యక్షుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, చర్చలద్వారా పరిష్కారం సాధించాలన్నారు. చర్చలద్వారా మాత్రమే స్థిరత్వం సాధించాలన్నది మానవాళి ఇచ్చే పిలుపు అన్నారు. సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చిన సైప్రస్ అధ్యక్షుడికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. మే నెలలో ఆపరేషన్ సింధూర్ తర్వాత నరేంద్రమోదీ విదేశీ పర్యటన చేయడం ఇదే మొదటసారి. 'మన రెండు దేశాలమధ్యా చరిత్రాత్మకమైన మైత్రీ అనుబంధం ఉంది, ఇరుదేశాల బంధంలో పరస్పర విశ్వాసం ఉంది' అని మోదీతో పత్రికాగోష్ఠిలో క్రిస్టోడౌలిడ్స్ చెప్పారు. ఏప్రిల్ 22వ తేదీన దక్షిణ కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన కాల్పులదాడి హింసను గుర్తుచేసుకుంటూ భారతదేశానికి ఆయన పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో భారత్‌కు సైప్రస్ అండగా ఉంటుందని ఆయన చెప్పారు. అదేవిధంగా జూన్ 12వ తేదీన అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ప్రమాద విషాద ఘటనను కూడా ఆయన గుర్తుచేసుకుంటూ సైప్రస్ ప్రజలు కూడా భారత్‌తో సమానంగా తమ విషాదంలో పాలు పంచుకున్నారన్నారు.

### మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

ప్రధానమంత్రి మోదీకి సైప్రస్ అత్యున్నత పౌరపురస్కారం లభించింది. సైప్రస్ అధ్యక్షుడు క్రిస్టోడౌలిడ్స్ ఈ పురస్కారాన్ని మోదీకి ఇచ్చి సత్కరించారు. ' గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్–3' సైప్రస్‌లో అత్యున్నతమైన పౌర పురస్కారం. ఈ పురస్కారం అందుకోవడం తనకెంతో గర్వకారణమంటూ ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు దేశాల మైత్రీ బంధానికీ ఈ పురస్కారాన్ని అంకితమిస్తున్నట్లు మోదీ ప్రకటించారు. భారతదేశంలో ఉన్న 140 కోట్లమంది ప్రజలకు ఈ పురస్కారాన్ని అంకితమిస్తున్నానన్నారు. రెండు దేశాలమధ్యా క్రియాశీల భాగస్వామ్యం ఉన్నతశిఖరాలకు చేరే సమయం ఆసన్నమవుతుందని తాను ఎంతో విశ్వాసంతో ఉన్నానని ఆయన అన్నారు. ఈ విషయాలను విదేశాంగమంత్రి జైశంకర్ ఎక్స్ వేదికగా అప్‌లోడ్ చేశారు.

### కెనడాలో జి–7కు వెళ్ళిన మోదీ

సైప్రస్‌లో పర్యటన పూర్తిచేసుకున్న ప్రధానమంత్రి మోదీ సోమవారం సాయంత్రం జి–7 సదస్సులో పాల్గొనేందుకు కెనడా బయలుదేరి వెళ్ళారు. నాలుగురోజులపాటు ఆయన మూడు దేశాల పర్యటన చేస్తున్నారు. జి–7 సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన క్రొయేషియా దేశ పర్యటనకు వెళతారు. ఆయన రెండో విడత పర్యటనలో సోమవారం రాత్రి కాల్గరీకి చేరుకున్నారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన జి–7 సదస్సులో పాల్గొన్నారు. మోదీ దీంతో ఇప్పటివరకూ ఆరుసార్లు జి–7 సదస్సులో పాల్గొన్నట్లయింది.

## విరుచుకుపడిన ఇరాన్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ ఇరాన్‌పై భారీ దాడులు కొనసాగిస్తున్నామని పేర్కొంది. టెహ్రాన్‌లోని 10 కమాండ్ సెంటర్లపై దాడులు చేశామని, ఇరాన్ గగనతలాన్ని పూర్తిగా తమ అధీనంలోకి తెచ్చుకున్నామని తెలిపింది. ఇప్పటివరకూ ఇరాన్ చేసిన దాడుల్లో 24 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించారనీ, మరో 500 మంది గాయపడ్డారనీ చెప్పింది.

### ఇజ్రాయెల్ తెగిస్తే పాకిస్థాన్ అణుక్షిపణి దాడి

ఇజ్రాయెల్ గనుక తెగించి అణ్వాయుధాలు ప్రయోగిస్తే ఇరాన్ బదులుగా ప్రతీకారం తీర్చుకోవడానికి పాకిస్థాన్ అణ్వాయుధాన్ని ప్రయోగిస్తుంది! ఈ మేరకు పాకిస్థాన్ ప్రభుత్వం నుండి తమకు హామీ లభించిందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) జనరల్–జాతీయ భద్రతా మండలి సభ్యుడు మొహ్సెన్ రెజాయ్ ప్రకటించారు. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌కు సోమవారంనాడు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం చెప్పారు. ''ఒకవేళ ఇజ్రాయెల్ అణుక్షిపణులను ప్రయోగిస్తే, మేం అండగా ఉంటాం, మేం కూడా అప్పుడు ఇజ్రాయెల్‌పై అణుక్షిపణులను ప్రయోగిస్తాం'' అని పాకిస్థాన్ హామీ ఇచ్చిందని రెజాయ్ చెప్పారు. పాకిస్థాన్‌కు చెందిన షాహీన్–3 క్షిపణి 2,700 కి.మీ దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా దెబ్బతీయగలదని, ఇజ్రాయెల్‌లోని ఏ ప్రాంతంలోనైనా పాకిస్థాన్ తన క్షిపణి ద్వారా దాడులు చేయగలదని హామీ లభించింది. ఐతే దీనిపై పాకిస్థాన్ సైన్యం ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదు. షాహీన్–3 క్షిపణి ప్రస్తుతం పాకిస్థాన్ వ్యూహాత్మక కమాండ్‌కింద ఉంది. ఇరాన్‌కు పాకిస్థాన్ నైతికంగా కూడా భారీ ఎత్తున మద్దతు ఇస్తున్నది.

### ముస్లిం దేశాల సైన్యాలన్నీ ఏకం కావాలి

పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈనెల 14వ తేదీ శనివారంనాడు పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో మాట్లాడుతూ, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ముస్లిం దేశాల సైన్యాలన్నీ ఏకం కావాలని పిలుపు ఇచ్చారు. ఆ విధంగా మధ్యప్రాంతంలో బలాబలాలన్నీ తారుమారైపోతాయని అన్నారు. ఇజ్రాయెల్‌ను ఇదేవిధంగా ఉదాసీనంగా వదిలేస్తే రెచ్చిపోతుందని, ఇక తర్వాత వరుసగా యెమెన్‌ను దురాక్రమణ చేస్తుందనీ, ఆ తర్వాత పాలస్తినాను కూడా పూర్తిగా ఆక్రమిస్తుందని అందువల్ల ముస్లిం దేశాలు విఫలం కాకుండా ఐక్యంగా ఉండాలని కోరారు. ఇలాంటి దాడులు కొనసాగకుండా ఆడ్డుకోవాలని కోరారు. ఇజ్రాయెల్‌తో ముస్లిం దేశాలన్నీ దౌత్య సంబంధాలు తెంచుకోవాలని కూడా ఆయన కోరారు. ఇరాన్ ప్రయోజనాలు కాపాడేందుకు అంతర్జాతీయ వేదికపై ఇరాన్‌కు మద్దతుగా ముస్లిం దేశాలన్నీ నిలబడాలని కోరారు. ఇరాన్ సార్వభౌమాధికారానికి ముప్పు వాటిల్లిందంటే అది ప్రాంతీయ శాంతికి భంగం కలుగుతుందన్నారు. కాగా ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి కూడా ఇతర దేశాల నాయకులతో టెలిఫోన్ సంభాషణలు చేశారు. వారి సహాయాన్ని కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందనీ, దానికి వ్యతిరేకంగా ఇస్లామిక్ దేశాలన్నీ ఉమ్మడిగా చర్యలు తీసుకోవాలని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో–ఆపరేషన్ సెక్రటరీ జనరల్ హుస్సేన్ బ్రాహిమ్ తహాతో ఫోన్ సంభాషణ సందర్భంగా కోరారు.

### పాకిస్థాన్‌లో ఇరాన్ సంఘీభావ ప్రదర్శన

ఇజ్రాయెల్‌దాడులను ప్రతిఘటిస్తున్న ఇరాన్‌కు మద్దతుగా పాకిస్థాన్ లాహోర్ నగరంలో సోమవారంనాడు ప్రజలు సంఘీభావంగా ప్రదర్శన జరిపారు. వందల మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇజ్రాయెల్, అమెరికాలకు మరణశిక్ష విధించాలని వారు నినాదాలు చేశారు. ఇజ్రాయెల్ దురాక్రమణ చేస్తుంటే ప్రపంచం మౌనంగా చూస్తూ కూర్చోవడాన్ని వారు ఖండించారు. ఇరాన్‌కు పాకిస్థాన్ పూర్తి మద్దతు తెలియజేయడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. లాహోర్‌లోని ఇస్లామిక్ రివల్యూషన్‌అండ్ రెసిస్టెంట్ ఫ్రంట్ మద్దతుదారులు పాల్గొన్న ఈ ప్రదర్శనకు ఎవేక్నింగ్ మూమెంట్ ఆఫ్ ఉమాహ్ ముస్తాఫా నాయకత్వం వహించింది. ఇస్లామిక్ రిపబ్లిక్ దురాక్రమణకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ చర్యలను ఖండిస్తూ ర్యాలీలో నినాదాలు చేశారు. పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ నుండి అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం వరకూ ఈ ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనలో ఇజ్రాయెల్‌దాడుల్లో మరణించిన ఇరాన్ సైనిక జనరల్స్ ఫోటోలను ప్రదర్శించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com